తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 298, పేజీలు : 10+4 వెల : 6.50










గోవాలో ఆదివారం జరిగిన ఇఫి వేడుకల్లో పాల్గొన్న టాలీవుడ్ నటుడు అడవి శేషు తదితరులు

# సర్కారు వ్యయంలో 50శాతం కోత!

>> రూపాయల మేర బడ్జెట్ అంచనాలకు గాను తెలంగాణకు కేవలం 10 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేంద్ర గ్రాంట్ల రూపంలో వస్తాయని అంచనా వేస్తున్నారు. దీనికి తగినట్లుగా రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణకు అదనంగా 0.5 శాతం ఎఫ్ఆర్‌బిఎం పరిమితిని అనుమతించ లేదు. దీంతో ప్రస్తుత అంచనా బడ్జెట్‌లో పేర్కొన్న మార్కెట్ రుణాల్లో ఎఫ్ఆర్‌బిఎం పరిధి మించుతున్న కారణంగా 15 వేల కోట్ల రూపాయలకు కేంద్రం అనుమతి నిరాకరించింది. బడ్జెట్‌లో 54 వేల కోట్ల రూపాయల చొప్పున మార్కెట్‌లో రుణాలు తీసుకోవాలని నిర్ణయించినా, కేంద్రం దాన్ని 39వేలకోట్ల రూపాయలకు కోత పెట్టింది. అంతేకాకుండా కేంద్రం ఈ ప్రయోజనాన్ని విద్యుత్ రంగ సంస్కరణలతో ముడిపెట్టిందని, దీని ఫలితంగా మరో 6 వేల కోట్ల రూపాయల మేర రాష్ట్రం నష్టపోవాల్సి వచ్చింది. ఇవే కాకుండా బడ్జెట్‌కు మించి రుణాలు తీసుకోవడంపై ఇంకో 20 వేల కోట్ల రూపాయల మేర రాష్ట్ర ఖజానా కోల్పోయింది. వీటన్నింటి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వానికి దాదాపు 40వేల కోట్ల రూపాయలకుపైగా లోటుఏర్పడింది.దీన్నిదృష్టిలో ఉంచుకుని ఆదాయం, వ్యయాల మధ్య అంతరాన్ని పూరించడానికి ప్రభుత్వం తన సొంత పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలు, భూముల అమ్మకాలపై ఆధారపడి ఉంది. అయితే 25 వేల కోట్ల రూపాయల మేర లక్ష్యానికి గాను కేవలం 9వేలకోట్ల రూపాయల విలువైన భూములను మాత్రమే విక్రయించగలిగింది. ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన 4 నెలల్లో భూముల విక్రయాలను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ప్రస్తుత రబీసీజనులో రైతుబంధుకోసం 7,500కోట్లరూపాయలు, రాష్ట్రంలోని118 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గంలో 500 మంది లబ్దిదారులకు దళిత బంధ్‌కు 5,900 కోట్ల రూపాయలు అత్యవసరం కానుంది. అయితే ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో దళిత బంధు రెండు, మూడవ దశలకు సంబంధించి అమలు చేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, దీంతో పాటు ఖర్చులను తగ్గించుకునేందుకు ఆసరా పింఛన్లను కూడా ఇటీవల 5 లక్షలకు మేర తగ్గించడం జరిగింది. తాజాగా ప్రభుత్వ శాఖల్లో ఖర్చులను కూడా నియంత్రించి బడ్జెట్‌లో ఏర్పడే లోటును తగ్గించే ప్రయత్నాలు ఆరంభించింది.

# రాహుల్ బుల్లెట్ సవారీ

## ఇండోర్ పార్టీశ్రేణుల్లో ఉత్సాహం

**ఇండోర్, నవంబరు 27:** కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రలో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తనదైనశైలిలో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. మొన్నటికి మొన్న రోడ్డుపై పుషప్‌లు చేసిన రాహుల్ నిన్న హర్యానా క్రీడాకారుడు కాంగ్రెస్‌నేతతో కలిసి మీసం మెలేసారు. ఇపుడు ఉత్సాహంగా బుల్లెట్‌బైక్ ఎక్కి రయ్‌రయ్ అంటూ దూసుకుపోయారు. యాత్ర ప్రారంభం అయినప్పటినుంచీ రాహుల్‌ఫోటోలు సోషల్‌మీడియాలోహల్‌చల్ చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ జోడోయాత్రలో ఆదివారం రాహుల్ మో ప్రాంతంలో రాయల్‌ఎన్‌ఫీల్డ్ బైక్‌ను నడుపుతూ కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌నింపారు. రాహుల్‌బైక్ నడుపుతుండగా పార్టీశ్రేణులు సెక్యూరిటీ సిబ్బంది అక్కడ పెద్ద ఎత్తున గుమికూడారు. వారిని సెక్యూరిటీ పక్కకు జరుపుతూ కనిపించారు. రాహుల్ ఎంతో ఉత్సాహంగా కాంగ్రెస్ యాత్రను కొనసాగిస్తున్నారు. ఆయనతోపాటు సామాన్యులేకాకుండా సెలబ్రిటీలుకూడా జతవుతున్నారు. రాహుల్ గాంధీ తనతో నడుస్తున్నవారిని ఉత్సాహపరుస్తున్నారు. గత సెప్టెంబరు ఏడున కన్యాకుమారిలో జోడోయాత్రనుప్రారంభించిన రాహుల్ ఏడురాష్ట్రాల్లోని 34 జిల్లాల్లో విజయవంతంగా పూర్తిచేసారు. రాహుల్ యాత్ర మధ్యప్రదేశ్‌లో కొనసాగుతోంది. 12 రాష్ట్రాలమీదుగా సాగుతూ కాశ్మీర్‌లో ముగుస్తుంది. ఈ యాత్ర సందర్భంగా మోడీసర్కార్‌పైనా, మోడీపాలన వైఫల్యాలను, విధానాలను రాహుల్ తూర్పారబడుతున్నారు. స్థానిక ప్రజాసమస్యలను తెలుసుకుంటున్నారు.

# ప్రతిష్టను పెంచుతున్న జి20 సదస్సు

>> పర్యావరణ సమస్యలపైన అయినాసుస్థిర అభివృద్ధి అంశంపై అయినా ప్రపంచదేశాలతో కలిసి భారత్ సమిష్టికృషిచేస్తుందన్నారు. ఈ సమస్యలన్నింటికీ భారత్ వద్ద పరిష్కారాలున్నాయని మోడీ పేర్కొన్నారు. తెలంగాణలోని సిరిసిల్లా జిల్లానుంచి యెల్ది హరిప్రసాద్ అనే చేనేతన్న తన స్వహస్తాలతో తయారుచేసిన జి20 లోగోను తనకు అందచేసారని ఎంతో అపురూపమైన ఈ లోగో తయారుచేసిన హరిప్రసాద్ అభినందనీయుడని పేర్కొన్నారు. జి20 సదస్సు భారత్‌లోనిర్వహణ ఎంత ప్రతిష్టాత్మకమో తెలంగాణలోని ఒక జిల్లాలోని నేతన్నకు కూడా అవగాహన పెరిగిందని నిజంగా ఎంతో అభినందనీయమని, శుభసూచకమని ప్రధాని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా ప్రజలు ఇదే సెంటిమెంట్‌ను వ్యక్తంచేస్తున్నారనిమోడీ అన్నారు. జి20 దేశాల్లో అర్జంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేసియా, ఇటలీ, జపాన్, కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యూనియన్‌దేశాలున్నాయి. అలాగే మన్‌కీబాత్‌లోప్రధాని భారతీయ సంగీతానికి ఉన్న శక్తిని వెల్లడించారు. గ్రీక్ సంగీతకారుడు కాన్‌స్టాంటినోస్ కల్లైట్జిస్ మహాత్మాగాంధీకి ఎంతోప్రీతిపాత్రమైన వైష్ణవజనతోను ఆలపించారని గుర్తుచేసారు. భారతీయ సంగీత ప్రాభవందశదిశలా వ్యాపించిందన్నారు. భారత సంగీతపరికరాలను ఎన్నో దేశాలకు నేడు ఎగుమతి అవుతున్నాయని భారతీయ సంగీత సాంప్రదాయాలు ఎక్కడో ఉన్న గుయానాలో కూడా ప్రకాశిస్తున్నాయని అన్నారు. శతాబ్దాలక్రితమే భారతీయులు అక్కడ స్థిరపడ్డారని మోడీ వివరించారు. అలాగే ప్రైవేటు రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి పంపించడంద్వారా అంతరిక్ష రంగంలోభారత్ చరిత్ర సృష్టించిందని మోడీ చెపుతూ సరికొత్తశకం పూర్తి విశ్వాసంతో ప్రారంభం అయిందని అన్నారు.

# సిరిసిల్ల నేతన్నకు మోడీ ప్రశంస

>> జి 20 లోగోతో పాటు సదస్సుకు మన దేశం అతిధ్యం ఇవ్వడం గర్వించదగ్గ విషయమంటూ ఒక లేఖను ప్రదానికి పంపించారు. వచ్చే ఏడాది జి 20 సదస్సుకు బారత్ అతిథ్యమివ్వడం బారతీయులందరికి గర్వకారణమని లేఖలో పెర్కోన్నారు. తెలంగాణలోని సిరిసిల్లకు చెందిన నేత కళాకారుడు పంపిన జి 20 లోగోను పోటీ ద్వారా ఎంపిక చేశారు. హరిప్రసాద్ పంపిన లోగో అద్భుతమైన బహుమతిని అందుకోగానే ఆశ్చర్యపోయినట్లు మోడీ తెలిపారు. తెలంగాణలోని ఒక జిల్లాలో ఉన్న ఒక నేతన్న కూడ జి 20 లాంటి శిఖరాగ్ర సదస్సుతో ఎంతగా అనుసందానమయ్యాడో చూసి తాను సంతోషించినట్లు మన్ కీ బాత్‌లో ప్రకటించారు. ఇలాంటి పెద్ద సమ్మిట్‌ని దేశం నిర్వహించడం వల్ల హృదయం ఉప్పొంగిపోయిందని హరిప్రసాద్ లాంటి చాల మంది తనకు లేఖలు పంపినట్లు ప్రదాని తెలిపారు. నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ మగ్గంపై అనేక అద్భుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతున్నాడు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి మోడీ హరిప్రసాద్ పంపిన జి 20లోగో అంశం ప్రస్తావించడంతో జాతీయ స్థాయిలో ఆయన ప్రతిభ మారుమోగుతోంది. జి 20 లోగో మూడు రోజుల పాటు శ్రమించి మగ్గంపై నేసినట్లు హరిప్రసాద్ తెలిపారు. ఇప్పటికే దబ్బనంలో దూరే చీర, సూదిలో దూరే చీరలను తయారు చేసి ప్రశంసలు అందుకున్నాడు. ప్రదాని హరిప్రసాద్ పేరు ప్రస్తావించడంతో బిజెపి నాయకులు ఆయనను సన్మానించడంతో పాటు అనేక మంది అభినందనలు తెలుపుతున్నారు. హరిప్రసాద్‌ను సన్మానించిన బండి సంజయ్: జి 20 లోగోను నేసి ప్రధానమంత్రి మోడీతో ఆలోచనత్మాకంగా పంచుకున్నందుకు నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్‌ను బిజెపి రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ ఘనంగా సన్మానించారు. నేత కళాకారుని నైపుణ్యాన్ని చూసి గర్వపడుతున్నట్లు సంజయ్ పెర్కోన్నారు.

# సామాజిక బాధ్యతగా అవయవదానం

>> ఉన్నవారికి అమర్చడం జరిగిందన్నారు. అవయవ దానం కార్యాక్రమం క్రమంగా పెరుగుతూ వస్తోందని, 2015 నుంచి ఇప్పటి వరకు 1080 డొనేషన్లు జరిగాయన్నారు. ఆర్గాన్ డొనేషన్ రేటు దేశంలో ప్రతి 10లక్షల మందికి 0.6 శాతం ఉంటే తెలంగాణలో 5.08శాతం ఉందన్నారు. ఈయేడు ఇప్పటికే 179 ఆర్గాన్ డొనేషన్‌లతో తెలంగాణ దేశంలోనే ఉన్నత స్థానంలో ఉండగా గుజరాత్ 126, కర్నాటక 114, మహారాష్ట్ర 80 డొనేషన్‌లతో వెనుకబడిందని తెలిపారు. ఇదిలా ఉండగా కార్పొరేట్ ఆస్పత్రులలోనే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రులలో ఖరీదైన ట్రాన్స్‌ప్లాంటేషన్‌లు జరుగుతున్నాయని, నిమ్స్‌లో 351, ఉస్మానియాలో 71, గాంధీలో 11 మొత్తం 433 ట్రాన్స్‌ప్లాంటేషన్‌లు జరిగాయని, ఇందులో అత్యధికంగా 395 కిడ్నీల మార్పిడి జరిగినట్లు వివరించారు. రూ. 10 లక్షల విలవచేసే అవయవ మార్పిడి సర్జరీలు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తోందన్నారు. దీంతోపాటు సర్జరీ చేసుకున్నవారికి జీవిత కాలంపాటు రూ. 10వేలు విలువచేసే ఇమ్యునోసప్రేషన్ మందులను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. నిర్దేశిత సమయంలో ఆర్గాన్ తిరిగి అమర్చకపోతే లక్ష్యం నెరవేరదు కాబట్టి అవసరం అయితే హెలికాప్టర్ సేవలను వినియోగించే అవకాశం ఉందన్నారు. గాంధీ ఆస్పత్రిలో రూ. 35 కోట్లతో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజురోజుకు కిడ్నీ అవయవ మార్పిడి అవసరం పెరుతోందని, సకాలంలో అంద కపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి హరిష్‌రావు తెలిపారు. ఒక కిడ్నీ అవసరమైన రోగి దాదాపు 5 సంవత్సరాల పాటు వేచిచూసే పరిస్థితి నెలకొందని వివరించారు. దాతల కంటే కిడ్నీ అవసరమైన వారి సంఖ్య దాదాపు నాలుగైదు రేట్లు అధికంగా ఉందన్నారు. అవయవ దానం చేసిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హరిష్‌రావు తెలిపారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రాజారావు ఇతర వైద్యులు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:27/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 786582
2nd Prize Rs.7000/- 37517
3rd Prize Rs.3500/-
05362 09234 14804 37232 49910
61314 83827 93634 95779 98922
4th Prize Rs.200/-
2517 2951 3291 4643 4660 5739 6974
9342 9779 9893
5th Prize Rs.100/-
1096 1289 1699 1762 3103 4762 5270
7738 8298 9713
6th Prize Rs.50/-
0011 0806 2152 3625 5594 7293 8700
0023 0817 2156 3693 5744 7308 8724
0074 0914 2452 3787 5847 7395 9024
0276 1071 2611 3877 5875 7524 9232
0278 1139 2724 3918 6167 7550 9534
0328 1196 2745 4183 6245 7652 9671
0423 1247 2753 4350 6385 7832 9894
0483 1368 2760 4661 6674 8159 9923
0543 1427 3110 4721 6730 8344 9932
0587 1431 3252 4755 6757 8351 9953
0666 1462 3347 5037 6889 8414
0673 1984 3398 5178 7139 8433
0695 2010 3401 5240 7153 8558
0768 2013 3414 5292 7203 8597
0772 2027 3499 5543 7261 8623

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 623965
2nd Prize Rs.7000/- 79073
3rd Prize Rs.3500/-
07251 45582 60451 61521 71760
74356 87988 88780 99734 99973
4th Prize Rs.200/-
0537 4338 4660 5270 5312 6116 7334
8597 8956 9855
5th Prize Rs.100/-
0673 2374 2587 3003 3024 8976 9169
9908 9923 9960
6th Prize Rs.50/-
0024 1122 2952 4136 5705 6706 8698
0107 1434 3207 4319 5961 6902 8701
0169 1462 3316 4423 5962 7209 8842
0245 1608 3354 4448 6072 7279 9043
0290 2076 3363 4496 6086 7579 9046
0302 2137 3375 4933 6114 7649 9119
0306 2150 3394 4978 6134 7739 9468
0385 2217 3568 5148 6239 7862 9532
0388 2275 3643 5164 6268 7889 9605
0522 2302 3659 5210 6350 7915 9976
0620 2427 3779 5281 6497 8068
0670 2504 3963 5341 6601 8319
0719 2591 3976 5454 6615 8387
0890 2708 4036 5647 6623 8452
1046 2800 4042 5677 6637 8497

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:27/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 329418
2nd Prize Rs.7000/- 55080
3rd Prize Rs.3500/-
00506 12403 23558 43622 48203
49664 59087 75181 94584 99167
4th Prize Rs.200/-
0025 5866 6059 7699 7860 9030 9156
9210 9375 9391
5th Prize Rs.100/-
1401 2052 2098 2270 2809 2899 4201
6043 6510 8557
6th Prize Rs.50/-
0013 1661 3665 5363 6495 7763 8930
0055 1717 4042 5393 6521 7917 8937
0444 1750 4150 5419 6553 7948 9022
0457 1786 4236 5461 6778 7970 9305
0600 1800 4253 5507 6970 8050 9333
0791 1826 4445 5566 6995 8118 9337
0958 2422 4530 5803 7041 8291 9446
1021 2424 4688 5818 7187 8375 9549
1066 2621 4770 5865 7188 8397 9692
1092 2697 4974 5943 7296 8493 9817
1109 2936 5064 6045 7401 8723
1383 2974 5095 6133 7471 8732
1449 3151 5136 6213 7493 8736
1567 3383 5207 6395 7539 8778
1579 3594 5255 6478 7730 8916

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 467327
2nd Prize Rs.7000/- 41455
3rd Prize Rs.3500/-
06676 09473 14836 32192 35393
52301 52958 55698 95712 99638
4th Prize Rs.200/-
1020 1095 1522 4676 5605 6605 7254
7564 7701 8038
5th Prize Rs.100/-
0673 1291 1628 3092 4369 4649 5148
6649 7778 9196
6th Prize Rs.50/-
0119 1114 2163 4524 5856 6916 9060
0130 1168 2490 4685 5952 7133 9078
0227 1203 2572 4863 5968 7511 9103
0369 1283 2797 5014 6022 7618 9139
0403 1345 3051 5123 6057 7628 9267
0448 1389 3177 5163 6153 7652 9624
0514 1582 3455 5203 6234 7691 9760
0518 1706 3671 5220 6264 8193 9806
0550 1762 3792 5299 6428 8418 9810
0631 1779 3863 5312 6509 8485 9873
0762 1790 3982 5358 6599 8578
0786 1979 4007 5462 6637 8786
0879 2024 4080 5580 6727 8856
0965 2129 4226 5671 6795 9046
1003 2141 4351 5845 6842 9055

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:27/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 136793
2nd Prize Rs.7000/- 65524
3rd Prize Rs.3500/-
11869 23666 30537 30906 44242
55346 63623 75799 94490 94825
4th Prize Rs.200/-
1483 1676 2409 2569 3901 5254 5612
5729 6670 9695
5th Prize Rs.100/-
0129 0895 1301 2103 2620 4160 4698
5159 5316 7145
6th Prize Rs.50/-
0131 1484 2701 4568 6283 7887 9166
0160 1567 2810 4673 6568 7896 9328
0272 1593 2816 4890 6586 8037 9335
0567 1708 2853 5069 7080 8270 9379
0645 1811 2983 5173 7330 8555 9458
0704 1834 3136 5253 7385 8586 9516
0812 1868 3187 5281 7452 8672 9580
0860 1917 3322 5376 7478 8689 9696
0952 2214 3517 5574 7528 8735 9788
0975 2255 3522 5670 7585 8762 9934
1029 2299 3594 5704 7586 8862
1133 2325 3668 5850 7621 8867
1158 2473 3714 6013 7667 9041
1182 2539 3984 6071 7807 9062
1355 2628 4166 6129 7855 9063

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 962834
2nd Prize Rs.7000/- 63559
3rd Prize Rs.3500/-
01400 07575 14555 17571 41951
52811 60020 63099 75460 81451
4th Prize Rs.200/-
0137 1244 1763 1819 2496 3939 4429
6128 8324 8836
5th Prize Rs.100/-
0357 0601 3275 4419 6178 7226 8459
8770 8800 9807
6th Prize Rs.50/-
0267 1652 3196 5094 6502 8348 9206
0475 1656 3290 5102 6635 8432 9225
0834 1737 3426 5141 6925 8443 9368
0842 1748 3493 5296 7006 8455 9465
0874 1889 3567 5383 7190 8579 9488
1029 2142 3936 5597 7321 8628 9506
1069 2153 4205 5864 7460 8650 9721
1102 2273 4242 5936 7558 8709 9891
1112 2399 4261 5998 7766 8764 9990
1115 2481 4299 6016 8049 9038 9991
1248 2523 4310 6022 8051 9040
1405 2601 4705 6200 8112 9046
1409 2634 4790 6269 8173 9121
1489 2855 4857 6297 8183 9151
1650 2984 4890 6340 8262 9169

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:27/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 527256
2nd Prize Rs.7000/- 77389
3rd Prize Rs.3500/-
06884 23881 33914 40404 47475
60780 63207 81107 87812 95293
4th Prize Rs.200/-
0988 3063 4385 4637 5243 6132 6211
7582 8364 9829
5th Prize Rs.100/-
0124 0519 3355 3624 6026 6282 6979
7005 8834 9035
6th Prize Rs.50/-
0052 2184 3424 4977 6571 7568 9103
0112 2257 3457 5107 6576 7627 9315
0122 2323 3507 5164 6594 7764 9340
0206 2329 3540 5407 6785 7940 9352
0265 2367 3893 5884 6797 8163 9533
0394 2438 4038 6047 6837 8192 9603
0459 2451 4060 6092 6926 8441 9629
0502 2581 4202 6108 6983 8526 9633
0612 2810 4292 6126 7168 8667 9704
0865 2853 4338 6275 7199 8682 9911
1337 3040 4371 6325 7207 8746
1398 3077 4513 6349 7333 8763
1446 3223 4725 6495 7344 8918
1521 3298 4813 6507 7471 8949
2170 3311 4893 6560 7509 8969

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 492505
2nd Prize Rs.7000/- 60889
3rd Prize Rs.3500/-
04134 12512 15977 21100 29038
46243 67453 70276 74408 88740
4th Prize Rs.200/-
2913 3039 3844 5390 5657 7477 8423
9331 9588 9689
5th Prize Rs.100/-
0923 1446 2535 4068 4600 5052 6132
6698 7279 7480
6th Prize Rs.50/-
0218 1565 2608 3952 5798 7439 9119
0262 1738 2635 3965 5987 7846 9259
0473 1808 2755 4395 6048 7881 9261
0645 1816 2845 4406 6184 7913 9318
0803 1909 2917 4517 6428 8040 9381
0915 1918 3008 4537 6706 8178 9498
0938 1932 3010 4683 6801 8275 9515
1089 2016 3240 5016 7011 8378 9802
1107 2057 3293 5057 7027 8524 9853
1115 2060 3318 5507 7142 8532 9946
1124 2063 3728 5527 7152 8662
1283 2121 3744 5597 7165 8683
1317 2139 3752 5629 7203 8801
1514 2405 3843 5634 7222 8921
1550 2527 3881 5789 7306 9032

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:27/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 926244
2nd Prize Rs.7000/- 73123
3rd Prize Rs.3500/-
30556 30619 31971 33006 60886
68799 71328 76733 83585 87743
4th Prize Rs.200/-
0254 3428 4299 4712 5034 5377 8120
8684 9249 9296
5th Prize Rs.100/-
1028 1091 1942 3236 4718 5278 6781
7113 7843 8398
6th Prize Rs.50/-
0020 1007 2970 4324 6228 7390 9154
0108 1178 3208 4391 6237 7668 9319
0207 1243 3343 4501 6266 7738 9435
0432 1458 3432 4607 6358 7824 9448
0487 1478 3463 4682 6457 7964 9492
0546 1705 3526 4767 6470 7968 9497
0601 1750 3546 4880 6559 8006 9618
0602 1778 3553 4920 6774 8269 9752
0666 1866 3727 5131 6805 8488 9912
0784 1873 3739 5236 6844 8645 9928
0798 2218 3814 5830 6987 8691
0846 2598 3873 5895 7019 8746
0874 2636 3911 5970 7055 8916
0888 2676 3925 6011 7186 9134
0939 2776 4099 6142 7242 9135

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 237903
2nd Prize Rs.7000/- 53131
3rd Prize Rs.3500/-
21798 30866 46309 53120 56276
67948 83221 90556 93305 97681
4th Prize Rs.200/-
1000 1469 1574 1605 3950 5928 6393
6469 7088 9383
5th Prize Rs.100/-
0567 0784 1240 2367 3442 3524 4664
4704 5411 8713
6th Prize Rs.50/-
0002 1471 2417 3843 5308 6899 9145
0096 1512 2490 4047 5391 7006 9159
0140 1578 2599 4048 5392 7081 9311
0203 1650 2621 4083 5401 7108 9312
0253 1655 2885 4187 5722 7181 9545
0292 1667 3036 4243 5775 7470 9602
0424 1677 3111 4355 5851 7481 9745
0743 1737 3277 4616 6171 7575 9809
1011 1926 3353 4640 6292 7968 9842
1053 1950 3368 4672 6422 8003 9980
1171 1985 3416 4793 6453 8067
1262 2015 3563 4831 6596 8082
1364 2046 3686 4898 6622 8680
1405 2157 3747 5008 6623 8966
1408 2286 3811 5282 6683 8973

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:27/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 351294
2nd Prize Rs.7000/- 84840
3rd Prize Rs.3500/-
16808 27342 38104 49608 51554
62411 73217 73740 84432 95425
4th Prize Rs.200/-
0765 0922 1162 1343 4984 5420 5586
7375 7810 8991
5th Prize Rs.100/-
1022 1655 2155 2263 3207 3656 5670
7345 7450 9707
6th Prize Rs.50/-
0115 1645 3085 4764 6059 7730 9080
0221 1935 3344 4838 6087 7930 9197
0240 1967 3369 4916 6498 7945 9246
0303 1995 3382 4919 6741 8093 9395
0334 2020 3646 5122 6789 8195 9430
0374 2153 3651 5188 7182 8251 9439
0379 2212 3728 5374 7217 8408 9606
0447 2216 3915 5398 7251 8579 9616
0501 2319 3930 5418 7297 8594 9943
0660 2336 3983 5578 7308 8752 9998
0815 2465 4141 5734 7446 8766
0837 2593 4156 5755 7462 8791
0906 2604 4192 5794 7477 8840
1372 2692 4486 5997 7505 8911
1399 2700 4549 6021 7625 8968

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 948139
2nd Prize Rs.7000/- 94149
3rd Prize Rs.3500/-
15681 26372 37633 48745 59360
59800 61987 72206 83636 94831
4th Prize Rs.200/-
0986 1022 2810 3035 3917 4860 6054
6344 9376 9508
5th Prize Rs.100/-
1027 1046 1451 1464 1616 8546 9024
9083 9579 9937
6th Prize Rs.50/-
0144 2225 4780 5595 6691 7914 9009
0165 2453 4796 5856 6696 7954 9046
0191 2670 4848 5877 6781 8032 9199
0224 2802 4890 5904 6784 8060 9409
0321 2856 4925 5967 6879 8086 9486
0371 3085 4945 5992 6913 8232 9497
0682 3160 4959 6119 7158 8240 9537
0864 3189 4962 6152 7285 8461 9778
1285 3203 5085 6163 7298 8510 9792
1472 3233 5149 6172 7394 8544 9794
1568 3293 5232 6194 7664 8589
1755 3600 5243 6198 7755 8716
1901 3835 5331 6418 7784 8754
1950 4182 5499 6587 7790 8859
2065 4385 5558 6636 7794 8967




ఆదివారం సిరిసిల్లలో హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

# 'శంషాబాద్'కు మెట్రో

>> ఈ మార్గంలో డబుల్ లైన్ వుండడంతో పాటు విద్యుత్ వ్యవస్థ అందుబాటులో వుండడం ఇందుకు కారణంగా చెప్పాలి. అయితే ఎంఎంటిఎస్ రైలును శంషాబాద్ వరకు విస్తరించి, నేరుగా విమానాశ్రయం వరకు దీనిని పొడిగించాల ని 2008లో అప్పటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి యుపిఎ సర్కారును ఒప్పించినా హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణించడంతో ఈ ప్రతిపా దన అటకెక్కింది. శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ రైలు నడపాలంటే ముందుగా విద్యుత్ వ్యవస్థ వుండాలి. ఇదే సమయంలో డబుల్ లైన్ అందుబాటు లో వుండాలి. కానీ శంషాబాద్ మార్గంలో అప్పట్లో ఇవేవి లేక పోవడంతో ఎంఎంటిఎస్ రైలు సాధ్యం కాలేదు. అయితే ఏడాది క్రితం ఈ మార్గంలో మహబూబ్‌నగర్ వరకు డబ్లింగ్ పూర్తయినా విమానాశ్రయానికి ఎంఎంటిఎస్‌ను పొడిగించే విషయంలో రైల్వే శాఖ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇదే సమయంలో శంషాబాద్ రైల్వే స్టేషన్ వరకు ఎంఎంటిఎస్ పొడిగిస్తామని రైల్వే శాఖ చెప్పినా ఇది విమానాశ్రయ ప్రయాణీకులకు పెద్దగా ఉపయోగం వుండబోదు. దీని తరువాత తెలంగాణ రాష్ట్రం ఏర్పా టయ్యాక సిఎం కెసిఆర్ కూడా శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ రైలును పొడిగించే విషయంలో కేంద్రాన్ని కోరినా ఇది కార్యరూపం దాల్చలేదు. దీంతో రాష్ట్ర సర్కారు ప్రతిష్టాత్మకంగా చేబట్టిన మెట్రో రైలును శంషాబాద్ వరకు పొడిగించాలని ఐదేళ్ల క్రితమే నిర్ణయించింది. అయితే శంషాబాద్ విమానాశ్రయానికి మెట్రో రైల్ ప్రాజెక్టు ఏ మార్గంలో నిర్మించాలనే దానిపై చాలా కాలం వరకు స్పష్టత కొరవడడంతో ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లలేదు. మొదట్లో పాతబస్తీలో చేబట్టే మార్గం గుం డా తీసుకువెళ్లాలని అనుకున్నా అనేక అవాంతరాలు వుండడంతో దీనికి సంబంధించిన పనులు ఆగిపోయాయి. దీని తరువాత బెంగళూరు జాతీయ రహదారి మీదుగా ఆరాంఘర్ నుంచి బహదూర్‌పురా, మదినా గుండా ఇమ్లీబన్ వరకు కొనసాగించి, అక్కడి ప్రధాన మార్గంలో కలపాలని మరో ప్రతిపాదన వచ్చినా అది కూడా కార్యరూ పం దాల్చలేదు. దీంతో పాటు ఆరాంఘర్ నుంచి శివరాంపల్లి, అత్తాపూర్ మీదుగా రాయదుర్గం వరకు దీనిని నిర్మించాలని అనుకున్నా ఇది కూడా అమలు కాలేదు. దీని తరువాత చివరకు రెండేళ్ల క్రితం గచ్చిబౌలి అవుటర్ రింగు రోడ్డు నుంచి శంషాబాద్ వరకు నేరుగా ఈ ప్రాజెక్టుకు చేబట్టాలని సర్కారు అనుకుని దీనిని చివరకు ఖరారు చేసింది. ఈ ప్రాజెక్టు గచ్చిబౌలికి సమీపంలోని మైండ్ స్పేస్ నుంచి మొదలవుతుంది. ప్రస్తుతం అక్కడి వరకు మెట్రో ప్రాజెక్టు వుండడం గమనార్హం. ఇక్కడ నుంచి కొత్త గా చేబట్టే మెట్రో ప్రాజెక్టు గచ్చిబౌలి అవుటర్ రింగు రోడ్డు మీదుగా శంషాబాద్ విమానాశ్రయం వరకు కొనసాగుతుంది. ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబడుతుండడం విశేషం. ఇందుకోసం 6250 కోట్ల రూపాయలను వెచ్చించనున్నారు. ఏడాదిన్నర వ్యవధిలో ఈ ప్రాజెక్టు పూర్తయ్యే వీలుందని అధికారులంటున్నారు. ఈ ప్రాజెక్టుకు డిసెంబర్ తొమ్మిదవ తేదీన సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేయనున్నారు. ఇదిలావుండగా శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటుకు సర్కారు సిద్ధమవుతుండడంతో విమానాశ్రయంతో పాటు పరిసర ప్రాంతాలలో వా హనాల రద్దీ చాలా వరకు తగ్గిపోయే అవకాశాలున్నాయి. ప్రస్తుతం విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణీకుల్లో 90 శాతం మంది క్యాబ్‌లను ఆశ్రయిస్తున్నా రు. ఒకరకంగా ఇది ప్రయాణీకుల జేబులను గుల్ల చేస్తుండగా మరో రకంగా విమానాశ్రయంతో పాటు పరిసర ప్రాంతాలలో కాలుష్యాన్ని తీవ్రంగా వెదజల్లుతున్నాయి. మెట్రో రైల్ ప్రాజెక్టు పూర్తయితే శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చే ప్రయాణీకుల్లో 80 శాతం మంది క్యాబ్‌లతో పాటు సొంత వాహనాలను వీడే వీలుంది. కేవలం పాతబస్తీతో పాటు దిల్‌సుక్‌నగర్, విజయవాడ మార్గంలో వుండే కాలనీల వారు మాత్రమే క్యాబ్‌లు లేదా సొంత వాహనాలను ఆశ్రయించే వీలుంది. ఒకవేళ ఈ మార్గం లో కూడా భవిష్యత్తులో సర్కారు మెట్రో రైల్ ప్రాజెక్టు నిర్మిస్తే ఇక్కడా వాహనాల గోల తగ్గే వీలుంది. కాగా శంషాబాద్ విమానాశ్రయానికి ముందుగా రైలు సేవలను అందించే అవకాశాన్ని రైల్వే శాఖ కోల్పోయిందని నిపుణులు అంటున్నారు. శంషాబాద్ మార్గంలో డబ్లింగ్ లైన్‌ను పూర్తి చేశాక శంషాబాద్ వరకు ఎంఎంటిఎస్ ఏర్పాటుకు సిద్ధమయిన రైల్వే శాఖ అక్కడి నుంచి కేవలం తొమ్మిది కిలోమీటర్ల మార్గంలో కొంతమేర నిధు లు వ్యయం చేసి కొత్త మార్గం ఏర్పాటు చేసివుంటే విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణీకులకు మేలు జరిగేది. ఆదాయం ఎక్కువగా వుండే మార్గాలలో రైళ్లను ఏర్పాటు చేయడంలో ముందుండే రైల్వే శాఖ శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు విషయంలో సరైన విధంగా వ్యవహరించలేదని వారంటున్నారు.

# రాష్ట్రంలో తాజాకేసులు 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్27:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో4 కేసులు నమోదైనట్లు వైద్యఆరోగ్యశాఖతెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,074 పాజిటీవ్ కేసులునమోదయ్యాయి. గడిచిన 24గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదుకాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య4111 వరకు చేరింది. ఒక్కరోజులో 3650 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,97,757మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,898మంది కోలుకోగా (99.50శాతం) ఆదివారం 12 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 65కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో3 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

**28-11-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
పంచమి సా.05-51; ఉత్తరాషాఢ ఉ.03-07
వర్జ్యం రా.09-07 ల 10-25
రా.కా.ఉ.7-30 – 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12; మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఊహించని వార్తలు వింటారు.
**వృషభం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.
**మిథునం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. ప్రయాణ సూచన.
**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. రోజంతా ఉత్సాహంగా గడుస్తుంది.
**సింహం:** కుటుంబంలో మనస్పర్థలు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.
**కన్య:** వృధా ఖర్చులు నియంత్రించడంలో విఫలం. కోర్టు వ్యవహారాలు వాయిదా.
**తుల:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మిత్రులను కలుసుకుంటారు.
**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.
**ధనుస్సు:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.
**మకరం:** విలువైన వస్త్రాభరణాలు కొనుగోలు. ప్రముఖులతో పరిచయం.
**కుంభం:** బాల్య మిత్రుల సహాయ సహకారాలు అందుతాయి. వాహన యోగం.
**మీనం:** స్త్రీలకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్.. ఆరుకు చేరిన మావోయిస్టు మృతులు

**బీజాపూర్, నవంబరు 27:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య ఆరుకు చేరుకున్నది. బస్తర్ ప్రాంతంలోని పోమా..హల్లూరు అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. దాదాపు 50మంది నక్సలైట్లు ఆ ప్రాంతంలో సమావేశమైనట్లు పోలీసులకు సమాచారం అందడంతో సిఆర్‌పిఎఫ్, జిల్లా రిజర్వ్ బలగాలు, సెంట్రల్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా కూంబింగ్ నిర్వహిస్తుండగా ఈ ఎదురుకాల్పుల ఘటన జరిగింది. మృతి చెందిన నక్సలైట్లలో మావోయిస్ట్ డివిజన్ కమిటీ సభ్యుడు మోహన్‌కడ్తి(40), మట్వారా ఎల్‌ఓఎస్ సభ్యుడు రమేశ్(32), మహిళా నాయకురాలు సుమిత్ర(28), మరో మహిళా మావోయిస్ట్, ఇంకో ఇద్దరు నక్సలైట్లు ఈ ఘటనలో మృతి చెందారు. మరికొందరు గాయపడగా..వారిని మిగతా నక్సలైట్లు తమ భుజాలపై మోసుకెళ్లినట్లు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో మృతదేహాలతోపాటు రెండు రైఫిళ్లు, పేలుడు సామగ్రి, కిట్ బ్యాగులు, విప్లవ సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## రిపబ్లిక్‌డే ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌అల్‌ఫతా

**న్యూఢిల్లీ, నవంబరు 27 :** జనవరి 26న ఢిల్లీలో జరగనున్న భారత గణతంత్ర వేడుకలకు ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ అల్‌ఫతా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విదేశీ వ్యవహారాలమంత్రి జైశంకర్ గత నెల 16న కైరోలో పర్యటించినపుడు అబ్దెల్ ఫతా ఎల్‌సిసి ని భారత్ రావాల్సిందిగా అధికారికంగా ఆహ్వానించినట్లు విదేశాంగశాఖ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నది. రిపబ్లిక్ డే ఉత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ ప్రధాని మోడీ పంపిన ఆహ్వానాన్ని ఫతాకు జైశంకర్ అందించారు. గణతంత్ర వేడుకలకు ఈజిప్ట్ అధ్యక్షుడిని ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఇదే తొలిసారి. కరోనా కారణంగా 2021, 2022 గణతంత్ర వేడుకలకు విదేశీ ప్రముఖులను ముఖ్య అతిథులుగా భారత్ ఆహ్వానించలేదు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

28-11-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 298, పేజీలు : 10+4 వెల : 6.50


జైలులో ఆప్ మంత్రి సత్యేంద్ర జైన్‌కు పదిమంది సేవలు 5లో

టిఆర్‌ఎస్ వైఫల్యాలపై పోరాటం: బండి సంజయ్ 7లో

## భారత్ ప్రతిష్టను పెంచుతున్న జి20 సదస్సు



### ప్రపంచ శాంతికి భారత్ కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 27:** భారత్‌లో జి20 సదస్సు నిర్వహణ అవకాశం రావడం ప్రపంచదేశాల్లో భారత ప్రతిష్ట మరింత ఇనుమడింపచేస్తుందని, ప్రపంచదేశాల మంచికోసం భారత్‌లో జరిగే జి20 సదస్సు కీలకం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధానిమోడీ పేర్కొన్నారు. నెలవారీ మన్‌కీబాత్ కార్యక్రమంలో ఆదివారం ప్రధాని మోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత అధ్యక్షదేశం ఇండోనేసియానుంచి భారత్‌కు అధ్యక్షస్థానం వచ్చేనెల ఒకటవ తేదీనుంచే వస్తోందని జి20 సదస్సు ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న విభిన్న సవాళ్లకు పరిష్కారాలు ఈ సదస్సులోనే అన్వేషించేందుకు భారత్ అవిరళ కృషిచేస్తుందని,పరిష్కారాలుసైతం కనుగొనగలమన్న విశ్వాసం ఆయన వ్యక్తంచేసారు. జి20 దేశాలకు అధ్యక్షస్థానంలోభారత్ డిసెంబరు ఒకటవ తేదీనుంచి పనిచేస్తుందని, ఇదొక గొప్ప అవకాశమని ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రపంచ శాంతి, అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడేందుకు భారత్‌కృషిచేస్తుందన్నారు. అది శాంతి అయినా సమైక్యత అయినా ≫2

## సిరిసిల్ల నేతన్నకు మోడీ ప్రశంస




జి 20 లోగోతో వెల్డి హరిప్రసాద్

### మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన

### జి 20 లోగోను తయారు చేసి ప్రధానికి పంపిన హరిప్రసాద్

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 27, ప్రభాతవార్త:** దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ నోట సిరిసిల్లకు చెందిన యువ నేత కళాకారుని ప్రతిభ గురించి ప్రస్తావించడం ఆందరికి ఆసక్తిని రేపింది. నేత కళాకారుడు నేసి పంపిన జి 20 లోగో గురించి మాట్లాడడంతో జాతీయ స్థాయిలో ప్రాదాన్యత సంతరించుకుంది. ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణానికి చెందిన యువ నేత కళాకారుడు వెల్డి ప్రసాద్‌గురించి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. ≫2

## కొత్త డిజిపిగా రవిగుప్తా?

### పరిశీలనలో అంజనీకుమార్, గోవింద్‌సింగ్ 6లో

## పక్క రాష్ట్రాల నుంచి తెలంగాణకు

# 30 లక్షల మంది వలస

### స్వరాష్ట్రంలో పెరిగిన రాబడులు, ఆర్థిక వనరులు

### సమిష్టి కృషితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలి

### స్వయం పాలనలో సాధించిన అభివృద్ధి

### సృజనాత్మకంగా ఆలోచిస్తేనే గుణాత్మక ప్రగతి

### మున్సిపల్ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కెసిఆర్ సమీక్ష



ఆదివారం ప్రగతిభవన్‌లో మున్సిపల్ శాఖపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు కెటిఆర్, ప్రశాంత్‌రెడ్డి

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్27:** ప్రభుత్వ యంత్రాంగం సమిష్టి తత్వంతో సమన్వయంతో పనిచేయడం ద్వారా సాధించే ఫలితాలు సామాజికాభివృద్ధి వేగవంతం చేస్తాయని, తద్వారా మాత్రమే సమాజంలోని వ్యక్తులుగా సాధించిన ఫలితాల్లో భాగ స్వామ్యం అందుకోగలమని సిఎం అన్నారు. తెలంగాణ ఉద్యమం ఫలితంగా అమలులోకి వచ్చిన స్వయం పాలనలోని ప్రగతి సమిష్టి కృషికి నిదర్శనమని సిఎం తెలిపారు. స్వరాష్ట్రంలో వొక్కొక్క రంగాన్ని తీర్చిదిద్దుకుంటూ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఫలితాలు రాబట్టడంలో ప్రభుత్వ ఉద్యోగుల సమిష్టి కృషికి నిదర్శనమని సిఎం తెలిపారు. స్వరాష్ట్రంలోని వొక్కొక్క రంగాన్ని తీర్చిదిద్దుకుంటూ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ఫలితాలు రాబట్టడంలో ప్రభుత్వ ఉద్యోగుల సమిష్టి కృషి ఇమిడి ఉన్నదన్నారు. సాధించినదానికి సంతృప్తిని చెంది ఆగిపోకుండా ఇంకా గొప్పగా ఆలోచించాలని సిఎం అన్నారు. ఏరోజుకారోజు సృజనాత్మకంగాఆలోచించిననాడే గుణాత్మక ప్రగతిని మరింతగా ప్రజలకు చేరవేయ గలుగుతామని ప్రభుత్వాధికా రులకు సిఎం ≫7

6లో నల్లగొండ జిల్లాకు నేడు సిఎం కెసిఆర్

## సామాజిక బాధ్యతగా అవయవదానం

### ఒక్కరి సహాయంతో 8 మదికి ప్రాణదానం: మంత్రి హారీష్‌రావు

**సికింద్రాబాద్, నవంవర్ 27 ప్రభాతవార్త:** అయినవారిని కోల్పోయామనే బాధలో ఉండికూడా మరోకరికి ప్రాణం పోయాలనే ఆలోచించడం, అమలుచేయడం ఎంతో గొప్పవిషయమని ఆరోగ్యశాఖ మంత్రి హరిష్‌రావు తెలిపారు. బాధలో ఉండికూడా సామాజిక బాధ్యతను నిర్వర్తించడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు.గాంధీ మెడికల్ కాలేజీలో రియల్ హీరోస్‌గా మారిన 162 కుటుంబాలను నేషనల్ ఆర్గన్ డొనేషన్ డే సందర్భంగా ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోనర్ తీసుకున్న నిర్ణయంవల్ల ఎంతోమందికి పునర్‌జన్మను పొందారని అన్నారు. అవయవ దానం చేయాలనుకన్నవారు జీవన్‌దాన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లవల్ల, ధూమపానం, మద్యపానం లాంటివాటి వల్ల రోగాలు చుట్టుముట్టి చిన్నవయస్సులోనే దీర్ఘకాలిక రోగాలు ముదిరి అవయాలపై చెడు ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.బీపీ,షుగర్ సమస్యలను నిర్లక్ష్యం చేయడంవల్ల దీర్ఘకాలంలో కిడ్నీలు, కాలేయం, కంటి సమస్యలు ఎదురై ఆర్గాన్ ఫెయిల్ అవుతున్నాయని చెప్పారు. దీంతో అవయవాల మార్పిడి జరాపాల్సిన పరిస్థితి ఎర్పడుతోందని అన్నారు. వైద్యరంగం ఎంతో అభివృద్ధి చెందినప్పటికి కిడ్నీ, కాలేయం, గుండే తదితర అవయవాలను కృత్రిమంగా తయారు చేయలేమని, ఆంతటి సాంకేతికత ఇంకా అభివృద్ధి చెందలేదన్నారు. మరణించిన తరువాత ఎంతో విలువైన అవయవాలను మట్టిలో కలిపే కంటే దానం చేయడం ఎంతో అవసరమని అన్నారు. బ్రెయిన్‌డెడ్ అయినవారిలో గుండే, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండే కవాటాలు, రక్తనాళాలను సేకరించి అవసరమైన రోగులకు దానం చేయవచ్చని, ఒకవ్యక్తి నుంచి సేకరించిన ఆర్గాన్స్‌తో 8 మందికి తిరిగి ప్రాణం పోయవచ్చన్నారు. తెలంగాణలో తొలిసారిగా తెలంగాణ ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించిందని, కేంద్ర ప్రభుత్వం సహా ఏపీ, కేరళ, గుజరాత్, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాలు మన విధానాన్ని అనుసరిస్తున్నాయన్నారు. తెలంగాణలో మొత్తం 36 ప్రభుత్వ ఆస్పత్రులు జీవన్‌దాన్‌లో రిజిస్టర్‌కాగా నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులలో ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. 2013లో జీవన్‌దాన్ కార్యాక్రమం ప్రారంభం కాగా ఇప్పటి వరకు 1142 బ్రెయిన్‌డెత్ డొనేషన్స్ జరిగినట్లు వివరించారు. 4316ఆర్గాన్స్ సేకరించి అవసరం ≫2



ఆదివారం కోరుట్ల సమీపంలో బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## బండి సంజయ్ అరెస్ట్

### నిర్మల్ వెళ్తున్న బండి సంజయ్ అడ్డగింత

### కోరుట్ల సమీపంలో వెంకటాపూర్ వద్ద అదుపులోకి..

### కరీంనగర్ తరలించిన పోలీసులు

### సభకు వెళ్లి తీరుతా: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** ప్రజా సంగ్రామ యాత్రకై బాసర వెళుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌ను జగిత్యాల జిల్లా కోరుట్ల సమీపంలోని వెంకటాపూర్ వద్ద పోలీసులు ఆదివారం రాత్రిఅరెస్ట్ చేశారు. పాదయాత్రకు అనుమతి లేదని అందుకోసమే అరెస్ట్ చేస్తున్నామని పోలీసులుతెలిపారు. దీంతో బండి సంజయ్‌కు పోలీసుల ≫7



2లో

రిపబ్లిక్‌డే ముఖ్య అతిథిగా ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్‌అల్‌ఫతా



2లో

ఇండోర్ సమీపంలో సాగుతున్న భారత్ జోడో యాత్రలో బుల్లెట్ నడిపిన రాహుల్

### రాహుల్ బుల్లెట్ సవారీ

## సర్కారు వ్యయంలో 50 శాతం కోత!

### సైజు తగ్గనున్న సవరణ బడ్జెట్

### ఎన్నికల ఏడాదిలో సంక్షేమానికి తప్పని సమస్యలు

### నిధుల సమస్యతో ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** రానున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే తరుణంలో నిధుల కొరత పెద్ద సమస్యగా పరిణమించనుందని తెలంగాణ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. ముఖ్యంగా సంక్షేమ పధకాలతో పాటుగా, కొత్త పధకాలను అమలు చేయడం ప్రభుత్వానికి కత్తిమీద సాము కానుంది. మరోపక్క నిధుల సమీకరణలో భారీ కొరత ఏర్పడిన నేపధ్యంలో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 4 నెలల్లో ప్రభుత్వ శాఖల వ్యయాన్ని నియంత్రించే ఆలోచన చేస్తోంది. ఇందులో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకూ అన్ని శాఖలు చేయనున్న వ్యయాన్ని 30 నుండి 50 శాతం వరకూ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఆర్థిక శాఖ నేడో రేపో ప్రభుత్వ శాఖలకు అంతర్గత ఆదేశాలను జారీ చేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా సమాచారం అందింది. ఈ పరిస్థితుల్లోనే ప్రస్తుత 2022-23 అంచనా బడ్జెట్‌ను సవరించిన అంచనా బడ్జెట్ పరిమాణాన్ని న20 శాతం తగ్గించే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. ఇదే విధంగా గతంలోనూ ఆర్థిక మందగమనం, కేంద్ర నిధులు, గ్రాంట్లలో తీవ్రమైన కోతలు పడిన పరిస్థితుల్లో 2019-20 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ పరిమాణాన్ని 19 శాతం మేర సవరించారు. ఈ ఏడాది కూడా ఇదే పరిస్థితి ఉత్పన్నం కానుందని అంచనా వేస్తున్నారు. కాగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఇష్టానుసారంగా రుణాలు చేయడాన్ని కట్టడి చేసే ఉద్దేశ్యంతో ఫిజికల్ రెస్పాన్స్‌బిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌బిఎం) మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్రం ఆంక్షలు విధించిన నేపధ్యంలో దాని ప్రభావంపై తెలంగాణపై తీవ్రంగా చూపుతోంది. ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితులు, మార్కెట్ రుణాలు, బడ్జేటేతర రుణాలపై ఆంక్షలు అమలవుతున్న నేపధ్యంలో తెంగాణ ప్రభుత్వ ఖజానాకు దాదాపు 40 వేల కోట్ల రూపాయలకు పైగా లోటును ఎదుర్కొంటోంది. ఇది ఇంకా పెరిగి 70వేలకోట్ల రూపాయలకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 40 వేల కోట్ల ≫2



## 'శంషాబాద్'కు మెట్రో

### రూ. 6250 కోట్లతో మెట్రో రెండో ఫేజ్

### 9న ముఖ్యమంత్రి కెసిఆర్ శంకుస్థాపన: మంత్రి కెటిఆర్

### 14 యేళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర

**హైదరాబాద్, నవంబర్ 27, ప్రభాతవార్త:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే లక్షలాది మంది ప్రయాణీకులకు మరింత సౌలభ్యంగా వుండేందుకు ఏర్పాటు చేయతలపెట్టిన మెట్రో రైలు ప్రాజెక్టుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. హైటెక్ సిటీలోని మైండ్ స్పేస్ నుంచి అవుటర్ రింగు రోడ్డు మీదుగా వి మానాశ్రయం వరకు 31 కిలోమీటర్ల దూరం మేరకు ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు వచ్చే డిసెంబర్ నెల తొమ్మిదవ తేదీన సిఎం కెసిఆర్ శంకుస్థాపన చేయనున్నారు. చేబడుతున్న ఈ ప్రాజెక్టు ఏడాదిన్నర వ్యవధిలో పూర్తికావచ్చని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే శంషాబాద్ విమానాశ్రయం నుంచి ప్ర యాణీకులు తక్కువ వ్యవధిలో, తక్కువ ఖర్చుతో నగరంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేవీలుంది. ఇదే సమయంలో ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే విమానాశ్రయానికి కాలుష్యం బెడద చాలావరకు తగ్గే వీలుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. భారత విమానయాన రంగంలో అనూహ్యంగా తెరపైకి వచ్చి స్వల్ప వ్యవధిలోనే ప్రపంచ స్థాయి విమానాశ్రయంగా పేరొందిన శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అం తర్జాతీయ విమానాశ్రయానికి 14 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఒక రైలు ప్రాజెక్టు మంజూరయ్యింది. ఒకప్పుడు బేగంపేట్ విమానాశ్రయం హైదరాబాద్ మధ్యలో వుండడంతో విమానాయాన ప్రయాణీకులకు రవాణా ఖర్చులు కలిసివచ్చేవి. అయితే బేగంపేట్ విమానాశ్రయం పెరిగిన విమానాయన ప్రయాణీకుల రద్దీనితట్టుకోలేక పోవడంతో 2008లో శంషాబాద్‌లో రాజీవ్ గాంధీ విమానాశ్రయాన్ని ఏర్పాటుచేశారు. ఈ విమానాశ్రయం బెంగళూరు జాతీయ రహదారిపై గల శంషాబాద్ గ్రామంలో ఏర్పాటు కాగా ప్రధాన రహదారికి, శంషాబాద్ రైల్వే స్టేషన్‌కు తొమ్మిది కిలోమీటర్ల దూరంలో వుండడంతో అక్కడి నుంచి విమా నాశ్రయానికి రాకపోకలకు ప్రయాణీకులు నేటికీ తీవ్ర ఇబ్బందులు తలెత్తుతు న్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సాధారణ ప్రయాణీకుల కోసం ఆర్టీసీ బస్సులు వున్నా మారిన పరిస్థితుల్లో ఇవి వారి అ వసరాలను తీర్చలేక పోతున్నాయి. ఈ నేపధ్యంలో విమానాయాన ప్రయాణీకులు క్యాబ్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో వారి జేబులు ఖాళీ అవుతున్నాయి. ఈ నేపధ్యంలోనే శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎంఎంటిఎస్ రైలు మార్గం లేదా మెట్రో రైల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని చాలా కాలం నుంచి విమానాయాన ప్రయా ణీకులు కోరుతున్నారు. ప్రస్తుతం జంట నగరాలలో ఫలక్‌నుమా వరకు ఎంఎంటిఎస్ రైలు నడుస్తోంది. ≫2



### ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్..

## ఆరుకు చేరిన మావోయిస్టు మృతులు 2లో

వార్త


నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

-సెనెకా

# చైనాకు హిందీ 'మక్కువ'!


ఇరుగు పొరుగుదేశాల సరిహద్దులను ఆక్రమించుకుని తమ జెండాలు పాతేయడం, అక్కడి ప్రాంతీయులకు చైనాభాషను అలవాటుచేసి తమ పౌరసత్వం ఇవ్వడంతోపాటు చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుని భారత్‌పై తనపట్టు ను కొనసాగించే దుర్బుద్ధి చైనాను ఇప్పటికీ వీడటంలేదు. అందుబాటులో ఉన్న అన్నివనరులను ఉపయోగించుకు నేందుకే శాయశక్తులా కృషిచేసే చైనా నిరంతరం ఏదోఒక కుయుక్తితోనే భారత్‌కు వ్యతిరేకంగా కొనసాగుతుంది. ఐక్యరాజ్యసమితిలో కూడా భారత్‌ప్రతిపాదించిన ఏ ఒక్క తీర్మానానికి సానుకూలంగా ముందుకురాలేదు. అలాగే చైనాలో అంతర్భాగం అంటూ అరుణాచల్‌ప్రదేశ్ మొత్తం తమదేనని చెపుతూవస్తున్న చైనా ఆగడాలకు అంతే లేకుండాపోతోంది. తూర్పులడక్ ప్రాంతంలో కొనసాగిన సైనిక ప్రతిష్టంభన మనందరికీ తెలిసిందే. ట్రైజంక్షన్‌లో 73 రోజులపాటు తిష్టవేసిన చైనా సైన్యాన్ని భారత్ తిప్పికొట్టింది. గాల్వాన్ లోయలో జరిగిన ప్రతిష్టంభనలో చైనా సైన్యం తుపాకులు కాకుండా ఇతర ఆయుధాలను వినియోగించి దాడులకు దిగినా భారత సైన్యం ప్రాణాలొడ్డి ప్రతిఘటించింది. గాల్వాన్‌లోయలో సైనిక ప్రతిష్టంభన కొనసాగినప్పటినుంచి చైనా ఒక్కసారిగా తనవైఖరిని మార్చుకుంది. భారత్ రెప్పపాటులో తమ వ్యూహాలను దెబ్బతీస్తూ తూర్పులడక్ ప్రాంతంలో మరింత దూకుడుగా చొచ్చుకుని రావడాన్ని జీర్ణించుకోలేకపోతోంది. అందుకోసం ఇపుడు మరో కొత్త ఎత్తుగడను తెరపైకి తీసుకురావడమే తరువాయి తక్షణమే అమలుకు కూడా నడుంబిగించింది. భారత్‌లో దేశవ్యాప్తంగా వాడుకలో ఉన్న హిందీభాష తెలిసిన, ఆభాషపై పట్టున్న నేపాల్, టిబెట్‌ప్రాంతాల్లోని యువతను ఇపుడు తమదేశ ఆర్మీలోకి చేర్చుకుంటున్నది. వారికి పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ క్షేత్రస్థాయిలో విధులపై శిక్షణనిచ్చి కేవలం సరిహద్దు గస్తీకే వీరిని వినియోగించాలనిచూస్తోంది. లడక్‌నుంచి అరుణాచల్ ప్రదేశ్‌వరకూ ఉన్న సరిహద్దు 3488 కిలోమీటర్ల వెంబడి చైనా తన కుట్రలను ముమ్మరం చేస్తోందనే చెప్పాలి. ఇందులో భాగంగా భారత్ సైన్యానికి ఊపిరాడకుండా చేయాలంటే స్థానిక భాషలపై పట్టున్న యువతను నియమించుకునేందుకు యోచిస్తోంది. అందులో భాగంగానే టిబెట్ స్వయం ప్రతిపత్తిప్రాంతం (టార్)నుంచి కొందరిని, భారత్‌కు పొరుగుననే ఉన్న నేపాల్‌యువతను కూడా భారీసంఖ్యలో నియామకాలు చేస్తోంది. ఓపక్క సరిహద్దుల్లో ప్రతిష్టంభన తొలగించేందుకు చర్చలద్వారా తాము సుముఖమేనంటూ 12వ విడత చర్చలు కొనసాగించిన చైనా మరోపక్క ఈ తెరవెనుక కుట్రలను రచిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. అంతేకాకుండా టిబెట్‌లోని ప్రతి కుటుంబం నుంచి ఒక యువకుడిని చైనా సైన్యంలోకి పంపించాలన్న నిర్బంధ ఆంక్షలు కూడా విధిస్తోంది. ఇప్పటికే భారత్‌వైపుఉన్న సరిహద్దుల్లో సైనిక స్థావరాలను నిర్మించింది. కొన్ని చోట్ల గ్రామాలనే ఏర్పాటుచేసి చైనా జెండాలను పాతింది. అంతేకాకుండా అక్కడి ప్రజలకు పౌరసత్వంకూడా ఇచ్చేప్రక్రియను షురూ చేసింది. ఇదంతా దేనికి? భారత్‌ను దిగ్బంధం చేయాలన్న కుతంత్రమే. ప్రపంచంలోనే అతిపెద్దప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారత్‌పై పట్టుసాధించడంద్వారా ఆనాడు బ్రిటిష్ వలసవాదుల పాలనతరహాలో తమ పాలన సాగించేందుకు కుత్సితతంత్రాన్ని ప్రయోగిస్తోందా అన్నఅనుమానాలు కలుగక మానదు. కేవలం సరిహద్దుల పరిరక్షణకే అయితే ఏదేశం తన సొంతవ్యూహాలు అమలు చేసినా ఎవ్వరికీఇబ్బందులు రావు. అయితే చైనా మన సరిహద్దుల్లో అనుసరిస్తున్న వైఖరివల్ల భారత్ ఇకపై మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. తూర్పులడక్ ప్రాంతంలోనే ప్యాంగ్యాంగ్ సరస్సు వెంబడి స్థావరాలు, ఆయుధడంప్‌లు, హెలిపాడ్‌లు, భూమి నుంచి గగనతలంలోకి ప్రయోగించి క్షిపణిబ్యాటరీ కేంద్రాలను లడక్‌సరిహద్దు వెంబడి ఏర్పాటు చేసేసింది. అంతే కాకుండా భారత సైన్యం కదలికలు అనుక్షణం తెలుసుకునేందుకు ఇపుడు హిందీ తెలిసిన సైనికులను నియమిస్తోంది. ఇప్పటికే టిబెట్ విద్యార్థుల్లో కొందరిని నియమించుకుంది. వాస్తవాధీనరేఖ పై మంచి అవగాహన ఉన్న యువతను తీసుకుంటూ వారిని సరిహద్దుగ్రామాల్లోనే నియమిస్తోంది. అంతేకాకుండా వారున్న చోటే విధులు నిర్వర్తించేవిధంగా ఏర్పాట్లుచేసింది. వీరంతా భారతసైన్యం కదలికలను ఎప్పటికప్పుడు పసిగట్టి క్షేత్రస్థాయిసమాచారాన్ని ఏరోజుకారోజు ఉన్నతాధికారులకు నివేదించాలి. తద్వారా చైనా తనసైనిక ప్రణాళికలను మార్చుకునేందుకు వీలుకలుగుతుంది. మీమాంగ్‌చేతన్‌గా పిలుస్తున్న ఈ మిలీషియా అమలుకు వస్తే మరింత దుష్పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుంది. ఇప్పటికే టిబెట్‌లోని యాతుంగ్ కౌంటీ చుంబిలోయలో ఇలాంటి మిలీషియానే ఏర్పాటు చేసిన చైనా రానున్న కాలంలో సిక్కింకు సమీపంలోనే ఉన్నయాతుంగ్, చీమా, రించెంగాంగ్, పిబి తాంగ్, ఫారి వంటి సరిహద్దు పోస్టుల్లో ఈ యువకులను నియమించి భారత్‌సైన్యం కదలికలను తెలుసుకుని ఆదిశగా పట్టుసాధించే లక్ష్యంతోఉంది. అందుకోసమే ఇపుడు టిబెట్, నేపాల్ ల్లోనిచురుకైన యువతను ఎంపికచేసుకుంటున్నది. టిబెట్ స్వయంప్రతిపత్తిప్రాంతం లడక్‌నుంచి నేపాల్ వరకూ విస్తరించింది. మధ్యలో భారత భూభాగాలుఅనేకం వస్తుంటాయి. వీటిలో పాగా వేసేందుకు చైనా ఈ కొత్తతం త్రాన్ని అమలుచేస్తోంది. ఇప్పటికే నేపాల్ భారత్‌సరి హద్దుల్లోని కాలాపానీ, లిపులేక్, లింపియాధురా ప్రాంతాలను తమవిగా నేపాల్‌తో వివాదాన్ని రెచ్చగొట్టి ఈ ప్రాంతాలను నేపాల్ విలీనం చేసుకోవడంద్వారా ఈ భూభాగంలోకి ప్రవేశించవచ్చన్న కుట్రలు కూడాచేసింది. వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టిన భారత్ ఇపుడు చైనా అనుసరిస్తున్న ఈ కొత్త కుట్రలపైనా నిఘానేత్రం విస్తరించకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదు.

ప్రతి ఒక్కరూ ఇది చెడు అని చెప్పగలరు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కాని నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.



జాన్‌గే

# పేదవాడికి సొంత ఇల్లు ఇక కలేనా?

**రాష్ట్ర ప్రజలు త్యాగాలు చేయడానికి, ఉద్యమాలు చేయడానికి పుట్టారనే భావజాలం నుండి ప్రభుత్వాలు బయటకు రావాలి. వారి సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేయాలి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించామని గర్వంగా చెబుతున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇల్లు కట్టించామని చెప్పగలరా సచివాలయం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు పార్టీ ఆఫీసులు యుద్ధ ప్రాతిపదికన నిర్మించిన ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో అదే వేగం ఎందుకు ప్రదర్శించలేకపోయింది. దేశంలో పేదరికంలో 13వస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలనా కార్యక్రమాలలో భాగమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి పేదలకి వ్యతిరేకంగా ఉందని భావించాలి.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ దేశంలోని పేదల సొంత ఇంటికల కలగానే మిగిలిపోవడం ఆశ్చర్యమేస్తుంది. ఈ 75 సంవత్సరాల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇళ్ల నిర్మాణం కోసం అనేక ప్రత్యేక పథకాలు ప్రకటించినప్పటికీ లక్ష్యాలను సాధించడంలో ప్రభుత్వాలు ముందడుగు వేయలేకపోయాయనే చెప్పాలి. ఇందిరాగాంధీ ఇందిరా ఆవాస్ యోజన, వాజపేయి వాల్మీకి ఆవాస్ యోజన, మోడీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన, రాష్ట్రస్థాయిలో రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖరరావులు డబుల్ బెడ్ ఇళ్ల పథకాలు తీసుకువచ్చినా పేదవాడి సొంతింటి కలను నెరవేర్చలేకపోయాయి. పథకాల అమలులో అవినీతి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లేకపోవడం అధికారుల నిర్లప్తత కలగలిపి ఆవాస్ యోజన పథకాలు లక్ష్యసాధనలో వెనుకబడిపోయినాయి. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఇందిరమ్మ పథకం ద్వారా ప్రభుత్వం కట్టిస్తున్న ఇందిరమ్మ ఇల్లు అగ్గిపెట్టెలు మాదిరిగా ఉన్నాయని ఎద్దేవా చేస్తూ తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన తరువాత పేద ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిన వారు రాష్ట్రం ఏర్పాటైన తరువాత అధికారంలోకి వచ్చారు. కానీ హామీ ఇచ్చిన మేరకు పేద ప్రజలకి ఇల్లు నిర్మించి ఇవ్వడంలోనూ, పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసే విషయంలోనూ విఫలమయ్యారనే చెప్పాలి. 2017లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 28 లక్షల మంది ఇల్లు లేని పేద ప్రజలు ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే ఈ 8సంవత్సరాల కాలంలో ప్రభుత్వం లెక్కల ప్రకారంగా నిర్మించిన ఇల్లు రెండు లక్షలు మాత్రమే కానీ వాస్తవంగా రాష్ట్రంమొత్తం లక్షఇళ్ల నిర్మాణం కూడా జరగలేదనేది వాస్తవం. ప్రభుత్వం నిర్మించిన ఇల్లు తక్కువే లబ్ధిదారులకు అందించిన ఇల్లు కూడా తక్కువనే చెప్పాలి. పట్టణాల్లో గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన ఇళ్ల కేటాయింపులలో కూడా అవకతవకలు నిర్మాణ నాణ్యతాలోపాలు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయకపోవడం వలన పథకం అసలులక్ష్యం దెబ్బతిన్నదనే చెప్పాలి. రాజకీయ నాయకుల జోక్యం వలన నిజమైన లబ్ధిదారులు ఇల్లు పొందలేకపోతున్నారు. మరికొన్ని ప్రదేశాల్లో ఇళ్ల నిర్మాణం పూర్తి అయినా లబ్ధిదారులకు అందచేయడంలో జాప్యం వలన లబ్ధిదారులు కొన్నిచోట్ల ఇళ్లను ఆక్రమించుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొమ్మిది బడ్జెట్‌లలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల నిధులను కేటాయించారు కానీ ఏ ఒక్క సంవత్సరంలోనూ నిధులను పూర్తిగా ఖర్చుచేయలేదు. ఇళ్లనిర్మాణ లక్ష్యాలను చేరుకోలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2021-22బడ్జెట్‌లో 11916 కోట్ల రూపాయలను 2022-23 బడ్జెట్‌లో వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కోసం 12వేల కోట్ల రూపాయలను కేటాయించారు. 2022-23 బడ్జెట్‌లో వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కోసం 12వేల కోట్ల రూపాయలను కేటాయించారు. 2022-23 బడ్జెట్‌లో ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇళ్లను రాష్ట్రం మొత్తం నాలుగులక్షల ఇళ్లనిర్మాణం చేపడతామని లక్ష్యంగా నిర్ణయించుకున్నప్పటికీ ఒక్క వ్యక్తిగత ఇల్లుని కూడా నిర్మించలేకపోయినారు. 2018ఎన్నికలలో సొంత భూమి ఉన్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీఇచ్చారు. కానీ ఆ హామీని కూడా తుంగలో తొక్కుతూ ఇప్పుడు కేవలం మూడులక్షల రూపాయలు మాత్రమే ఇస్తామని మాట తప్పారు.



2022 నాటికి దేశంలోని పేదలందరికీ ఇళ్లనిర్మించాలనే లక్ష్యంతో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పెద్దఎత్తున రాష్ట్రాలకు నిధులను ఇళ్లను కేటాయిస్తుంది. 2022-23 సంవత్సరానికి గాను ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణప్రాంతాలలో 80లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టాలని లక్ష్యంగా నిర్ణయించుకుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన ఇళ్లను నిధులను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకి మళ్లిస్తున్నారనేది వాస్తవం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద లబ్ధిపొందిన లబ్ధిదారుల జాబితాను అందించలేకపోవడం వలన 1120 కోట్ల రూపాయల నిధులనుకేంద్రప్రభుత్వం నిలుపు చేసింది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇళ్ల నిర్మాణ పథకాలను సమన్వయం చేసుకొని పేదలకి ఇల్లునిర్మించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంలో పేదలకు కష్టాలు తప్పడం లేదు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిధులన్నీ గడపగడపకే కేటాయిస్తూ తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని విమర్శించిన వారు ఇప్పుడు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లనుగజ్వేల్ సిద్దిపేట సిరిసిల్ల నియోజకవర్గాలతోపాటు మరికొంత మంది మంత్రుల నియోజకవర్గాలకే ఎక్కువ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి మిగతా నియోజక వర్గాలను నిర్లక్ష్యం చేయడాన్ని ఎలా సమర్థించుకుంటారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలో అనేక నియోజకవర్గాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మంజూరు చాలా తక్కువగా ఉండటమే కాదు కేటాయించిన ఇళ్లను కూడా పూర్తి చేయకపోగా పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు అందచేయడం లేదు. కానీ మిగతా నియోజక వర్గాలతో పోల్చితే గజ్వేల్ సిద్దిపేట సిరిసిల్ల నియోజకవర్గాలలో పెద్దఎత్తున డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం జరుగుతుందనేది వాస్తవం. తెలంగాణ సంక్షేమానికి స్వర్ణయుగమని ఇక్కడ అమలు చేస్తున్న పథకాలు ఎక్కడ అమలు కావడం లేదని తెలంగాణ ఆచరిస్తుంది దేశం అనుసరిస్తుందని భాకాలు ఊదుతున్న ప్రభుత్వం ప్రభుత్వపెద్దలు ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడంలో ఎందుకు విఫలమవుతున్నారో చెప్పగలరా? అన్నింటికంటే అత్యంత ఆవశ్యకమైన డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు లాంటి సంక్షేమ కార్యక్రమాన్ని ఎందుకు ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేయలేకపోతుందో ప్రజలకి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వం మూడు కోట్ల ఇళ్లను నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఇళ్లపథకం పేరుతో 31 లక్షల ఇళ్లను నిర్మించే కార్యక్రమం చేపట్టి మొదటి దశలో పది లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం దశలో ఉన్నాయి. కానీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పేదలు ఇళ్లపట్టాల కోసం, ఇళ్లకోసం కళ్లలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నా ప్రభుత్వం ఆ దిశగాఅడుగులు వేయడం లేదనే చెప్పాలి. నిర్మాణంలో వేగం మందగించడంతో పాటు పథకంలో మార్పులు చేర్పులు పేదల సొంత ఇంటి కలపై నీళ్లు చల్లుతున్నాయి. వందల ఎకరాలు ఉన్నపెద్ద రైతులకు లక్షల రూపాయల రైతుబంధు ద్వారా లబ్ధి పొందడానికి అర్హులే కానీ ఒకే ఇంటిలోని ఇద్దరు వృద్ధులలో మరొకరు పెన్షన్ పొందడానికి అనర్హులు కొద్దిగా ర్యాంకు ఎక్కువ వచ్చిన విద్యార్థులు పూర్తిగా ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి అనర్హులు. కొత్తగా వృద్ధాప్యపు పెన్షన్లు ఆహార భద్రత కార్డులు పేదలకు ఇవ్వడానికి సంవత్సరాలు ఎదురుచూడటమే సంక్షేమానికి స్వర్ణయుగం అవుతుందా? పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే పేదలు ఎవరికి మొరపెట్టుకోవాలి అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఈ రాష్ట్ర ప్రజలు త్యాగాలుచేయడానికి ఉద్యమాలు చేయడానికి పుట్టారనే భావజాలం నుండి ప్రభుత్వాలు బయటకు రావాలి. వారి సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేయాలి. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించామని గర్వంగా చెబుతున్న ప్రభుత్వం ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇల్లు కట్టించామని చెప్పగలరా సచివాలయం ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు పార్టీ ఆఫీసులు యుద్ధ ప్రాతిపదికన నిర్మించిన ప్రభుత్వం పేదల ఇళ్ల విషయంలో అదే వేగం ఎందుకు ప్రదర్శించలేకపోయింది. దేశంలో పేదరికంలో 13వస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం పేదరిక నిర్మూలనా కార్యక్రమాలలో భాగమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల విషయంలో అనుసరిస్తున్న వైఖరి పేదలకి వ్యతిరేకంగా ఉందని భావించాలి. ●

# విశాఖ ఉక్కును రక్షించుకోవడం అందరి బాధ్యత

సి.హెచ్. ప్రతాప్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం 600 రోజులకుపైగా నిర్విఘ్నంగా సాగుతోంది. విశాఖ ఉక్కు ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం కాకుండా ఉండేందుకు వివిఎస్‌పి ఉద్యోగులు, యూనియన్ నాయకులు గత ఏడాదిన్నరకుపైగా పోరాడుతున్నారు. మరోవైపు వీరికి లొంగకుండా కేంద్రం తన ప్రయత్నంతాను చేస్తున్నది. విశాఖ ఉక్కు ఉద్యమం 600రోజులకు చేరినప్పటికీ, కేంద్రప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునే సూచనలు మాత్రం కనిపించడంలేదు. విశాఖ ఉక్కు ప్లాంటును అమ్మేయాలన్న కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తున్నారు. ఇలా ఉండగా, ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇప్పటికే ఢిల్లీలో లావాదేవీల సలహా కమిటీ, న్యాయసలహా కమిటీని ఏర్పాటు చేశారు. కాగా ఇటీవలి ప్రధాని విశాఖ పర్యటనలో విశాఖఉక్కు ప్రైవేటీకరణ అంశంలోఎలాంటి ప్రకటన చేయకపోవడం వలన కేంద్రం తన ప్రైవేటీకరణ దిశగా వడివడిగా అడుగులు వేయనున్నట్లు విశ్లేషణలు వెలువడుతున్నాయి. దేశంలోని ప్రతిష్టాకరమైన తొమ్మిది నవరత్న ప్రభుత్వరంగ సంస్థలలో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రఖ్యాతి గాంచింది. స్థాపించిన మొదటి సంవత్సరం నుండి వేల కోట్లల్లో లాభాలు గడించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి కల్పించింది. దేశంలోనే అన్ని ఉక్కు కర్మాగారాల కంటే అత్యున్నతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి



పలుమార్లు భద్రతా అవార్డులు, ప్రొడక్టివ్ అవార్డులను అందుకున్న గొప్ప చరిత్ర కలిగిన సంస్థను నేడు నడపలేమనే సాకుతో అమ్మివేయాలని నిర్ణయించడం దురదృష్టకరంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు భావిస్తున్నారు. విశాఖ ఉక్కుప్లాంట్ నేడు నష్టాల్లో కొనసాగడానికి ప్రధాన కారణం సొంతంగా గనులను కేంద్ర ప్రభుత్వం కేటాయించకపోవడమే. గనుల కేటాయింపు కోసం గత కొన్నేళ్లుగా ఈప్రాంత ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాలు, ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నా, అనేకరూపాల్లో ఉద్యమిస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోంది. ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌లతో సహా దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్‌లకు సొంతంగా గనులను కేటాయించిన కేంద్రప్రభుత్వం ఇంతటి ప్రతిష్టాకరమైన ప్లాంట్‌కు కేటాయించకపోవడమే కాకుండా ఇప్పుడు ఏకంగా అమ్మాలని చూడడం ఉత్తరాంధ్రప్రజల ఆత్మాభిమానానికి చెంపపెట్టు వంటిది. ఆంధ్రుల హక్కైన విశాఖ ఉక్కురికార్డుల దుమ్ము దులిపింది. నష్టాలు వస్తున్నాయని ప్రైవేటీకరణకు పూనుకున్న కేంద్రానికి షాకిస్తూ గతంలో ఎన్నడూలేనంతగా అన్ని విభాగాల్లో టర్నోవర్ సాధించింది వైజాగ్ స్టీల్‌ప్లాంట్. ఏడాదికాలం నుంచి నిరంతరం పోరాటం చేస్తూనే ఉక్కుసంకల్పంతో ఉత్పత్తిపెంచారుకార్మికులు. ఉక్కు ఉత్పత్తి అమ్మకాలు, ఎగుమతులు ఇలా అన్ని విభాగాల్లో దుమ్మురేపింది విశాఖ స్టీల్‌ప్లాంట్. ముడి ఉక్కు, హాట్ మెటల్, అమ్మకం ఉక్కు ఇలా అన్నిరకాల స్టీల్ ఉత్పత్తి పెరిగింది. గత యేడాదితో పోలిస్తే కళ్లుచెదిరే అమ్మకాలు సాగించింది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఉక్కుపరిశ్రమ కోలుకొంటున్న సమయమిది. ఉక్కుకు మార్కెట్‌డిమాండ్ పెరుగుతున్న పరిస్థితుల్లో ఇటువంటి నిర్ణయాలు చేయడం ఏవిధంగాచూసినా సముచితంకాదు. ●

# ప్రజావాక్కు



## రాత్రి బస కేంద్రాలు ఏర్పాటు చేయాలి

రాత్రివేళలోనగరాలు, పట్టణాల్లోనిబస్టాండ్లు, దుకాణాల ముందు భాగాల్లో ఫుట్‌పాత్‌లపై ఎందరో నిరాశ్రయులు చలికి వణుకుతూపడుకొని కనిపిస్తున్నారు. వివధ పనుల నిమిత్తం నిత్యం అనేకమంది పల్లెలనుంచి నగరాలకు వస్తున్నారు. తమ పనులు ముగిసేసరికి స్వగ్రామాలకు వెళ్లే బస్సులు వెళ్లిపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఎంతో మంది రాత్రివేళ్లలో పడుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. పనుల నిమిత్తం నగరాలకు వచ్చేవారే కాక అనాథలు, అభాగ్యులు రాత్రివేళ్లలో నిద్రకు పడరాని పాట్లు పడుతున్నారు. కడుపునిండా తిండిలేకపోవడం, దోమల బెడద, పెరిగిన చలి తీవ్రత, కప్పుకోవడానికి దుప్పట్లు లేకపోవడంతో పాట్లుపడుతున్నారు. స్వచ్ఛందసంస్థలు, దాతలు అందించే భోజనంతో కడుపు నింపుకుంటున్నారు. వీరి కోసం ప్రభుత్వం రాత్రి బస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతి కూడా కల్పించాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వలసలు ఆందోళనకరం!

మత్స్యకారుల వలసలనరికడతామని ముఖ్యమంత్రి పశ్చిమ గోదావరిజిల్లా పర్యటనలోచెప్పారు. ఒక్క మత్స్యకారులే కాదు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఉపాధి కరవై వ్యవసాయం, గిట్టుబాటు కాక ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం తరలిపోతున్న వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. పాఠశాలల నుంచి ఇంజినీరింగ్ కళాశాలల వరకు సీట్లు భర్తీ కావడం లేదు. ఉన్న పరిశ్రమలు పలు కారణాలతో మూతపడుతున్నాయి. రాజధాని వివాదం కూడా రాష్ట్రంలో ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. ఈ పరిణామాలపై పాలకులు లోతైన పరిశీలన చేయాలి. వలసల నివారణకు ఆచరణ సాధ్యమైన గట్టి చర్యలు చేపట్టాలి. పాలకులు ఎటువంటి భేషజాలానికి పోకుండా లోపభూయిష్ట తిరోగమన విధానాలను వీడాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ర్యాగింగ్‌ను అరికట్టాలి

విద్యాలయాల్లో వికృత ప్రవర్తనకు పరాకాష్ఠ ర్యాగింగ్ నిరోధానికి చట్టాలు చేసినా సంఘటనలు పునరావృతమవుతూనే ఉన్నాయంటే అది ఆయా సంస్థల యాజమాన్యాల నిర్లక్ష్యమే కారణం. ఎన్నో ఆశలతో కాలేజీలలో చేరుతున్న పేద, మధ్య తరగతి విద్యార్థులుకొందరు ధనికపై తరగతి రాజకీయ పలుకుబడి ఉన్న విద్యార్థుల చేతుల్లో ర్యాగింగ్ పేరు వికృత చేష్టలకు బలవుతున్నారు. ముఖ్యంగా వృత్తి విద్యా కళాశాలలో ఎక్కువగా జరుగుతుంది. అలాంటి సందర్భాలలో బాధ్యులైన విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్‌న్ కూడా శిక్షించాలి.

-డాక్టర్ తండు మురళీమోహన్, హైదరాబాద్

## ప్రజలకు కునువిప్పు కావాలి!

జాకీ బ్రాండ్‌తో మార్కెట్‌లో మంచి పేరున్న ప్రసిద్ధ రెడీమెడ్ దుస్తుల తయారీసంస్థ పేజ్ ఇండస్ట్రీస్‌కు వారి వ్యాపార విస్తరణలో భాగంగా వెనుకబడిన అనంతపురం జిల్లాలో గత ప్రభుత్వం భూములు కేటాయించి అనుమతులు మంజూరు చేయగా ఇప్పుడు ఆసంస్థ పక్కన తెలంగాణ రాష్ట్రానికి తరలిపోయింది. ఆ సంస్థ లూటీ సంస్థ అంటూ ఇక్కడి అధికార పార్టీ నేతలు అసత్య ఆరోపణలు చేయడంతగదు. ప్రసిద్ధ కార్ల తయారీ కంపెనీ కియాపైకూడా ఇలాంటిఅసత్య ఆరోపణలుచేసిన ఘనాపాటీలు ఈ వైకాపా నేతలు. ఇప్పుడు ఆ సంస్థ అనంతపురం కర్మాగారం నుంచిప్రపంచ దేశాలన్నింటికి వాహనాలు ఎగుమతి చేయడం చూస్తున్నాం. అక్కడ పాలకపక్ష నేతలు జులుంతో ఆ పరిశ్రమకు అనుబంధంగా రావాల్సిన అనేక అనుబంధ పరిశ్రమలు రాకుండాపోయాయి. ప్రజలు తమ ఓటు హక్కు వినియోగంలోప్రలోభాలకు లోబడకుండా అభివృద్ధికాముకులకు పట్టం కడితే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సమాన అవకాశం కల్పించాలి

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన దళితబంధు పథకంలో లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికే అందేలా చూడాలి. వారి ఎంపికలో ఎమ్మెల్యేల సిఫారసు అక్కర్లేదన్న హైకోర్టు సూచన సరైనదే. అయినప్పటికీ నియోజకవర్గం, జిల్లాస్థాయిలో దళిత బంధు కమిటీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమాలోచనలు జరుపుతోంది. అయితే ఇక్కడ మాత్రం కచ్చితంగా ఎమ్మెల్యేల అధికార చెలాయింపు ఉంటుంది. ఎందుకంటే కమిటీలను నియమించడంలో ఎమ్మెల్యేల పాత్ర ఎంతో కొంత ఉంటుంది. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే ఆన్‌లైన్ విధానంలోనే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలి. పార్టీలకు అతీతంగా ఎంపిక ప్రక్రియ జరగాలి. అప్పుడే అసలైన వారికి పథకం లబ్ధి చేకూరుతుంది.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని తెలిసినా కొంత మంది తల్లిదండ్రులుఆడపిల్లలకు చదువు ఎందుకని చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారు. ఇలా బాల్యవివాహాలు చేయడం వల్ల వారు వివిధరకాల శారీరక మానసిక అనారోగ్యాలకు గురవుతున్నారు. బాల్యవివాహాల వల్లకలిగే కష్టనష్టాల గురించి వివిధ ప్రసారమాధ్యమాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరంజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక అసమానతలను తొలగించేదెలా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరుగుదల కాని, నికర జాతీయోత్పత్తి పెరుగుదల కానీ, జాతీయ ఆదాయము పెరుగుదల కానీ ఆర్థిక అభివృద్ధికి కొలమానమా? కానేకాదు. ఆర్థిక వృద్ధికి కొలమానం మాత్రమే. దేశ ఆదాయం పెరుగుతుంది. కానీ ప్రజల అందరి ఆదాయాలు పెరగడం లేదు. ఆర్థిక అభివృద్ధిలో ప్రజలు పొందే ఆదాయాలు, ప్రజలు చేసే వినియోగం వారి విద్యా, వైద్య సౌకర్యాలు వారి ఉపాధి అవకాశాలు కనీస అవసరాలు లభ్యత ఇలా ఎన్నో ఉంటాయి. జిడిపి పెరుగుదలలో ఇలా ఆర్థిక అభివృద్ధి కాకుండా ఆర్థిక వృద్ధి మాత్రమే ఉంటుంది. అంటే దేశంలో వస్తుసేవల ఉత్పత్తి మాత్రమే పెరుగుదల ఉంటుంది. ఈ వస్తుసేవలు ఎంత పెరిగాయి అనేది ముఖ్యమా ప్రజలకు అది అందుతున్నాయి అనేది ముఖ్యమా? పెరిగిన వృద్ధికి ప్రక్రియలో జిడిపి అందరికీ చెందితే ప్రజలందరూ పొందగలిగితే అప్పుడు జిడిపి వల్ల ప్రజలు శ్రేయస్సు పెరుగుతుంది. అమెరికా జిడిపిపరంగా ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నప్పటికీ మానవ వనరుల అభివృద్ధిలో మాత్రం 17వస్థానంలో ఉంది ఎందుకు? ఆ దేశ జిడిపి అందరికీ అందలేదు. మరోవిధంగా చెప్పాలంటే సమ్మిళిత వృద్ధి (ఇంక్లూజివ్‌గ్రోత్) జరగాలి. పెరిగిన ఆదాయాలు ప్రజలందరూ పొందితే ప్రజల భాగస్వామ్యంతో ఉత్పత్తులు జరిగితే ఉపాధి ఉంటుంది. ఉద్యోగాలు వస్తాయి. ఆదాయాలు పెరుగుతాయి పేదరికం పోతుంది ఆదాయ అసమానతలు ఉండవు. ఉన్నత ఆదాయ వర్గాల ఆదాయాలు పెరిగే కొలదీ అల్పాదాయ వర్గాల ఆదాయాలు కూడా పెరిగే విధంగా సంపద ట్రిక్‌ఇల్డౌన్ అంటే పై నుంచి కిందికి ఆదాయాలు మళ్లించగలిగితే భూమిపై ఉన్న నీళ్ల భూమిలోకి పోయినట్లుగా సంపాదన క్రమంగా పేదల దగ్గరికి మరల్చగలిగితే పేదరికం ఉండదు. ఆదాయ అసమానతలు ఉండవు. సంపద ధనికుల దగ్గర మాత్రమే కుప్పలు తెప్పలుగా మిగిలిపోదు. సహజ వనరులపై పెట్టుబడులతో పెరిగిన సంపాదన స్థానిక ప్రజలుకూడా పాలుపంచుకోగలిగితే ఆ పెరిగిన సంపద అందరికీ అందుతుంది. అలా కాకుండా ప్రభుత్వ విధానాలు ధనికులకు, కార్పొరేషన్లకు పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఉంటే పేదలు నిరుపేదలుగాను మిలియనీర్స్ బిలియనీర్స్‌గా మారుతారు. దేశంలో జిడిపి పెరుగుతున్నప్పటికీ అది అందరికీ అందక సామాజిక న్యాయంతో వృద్ధి జరగకుండా ఆర్థిక వృద్ధి మాత్రం జరుగుతున్నది. పెరుగుతున్న జిడిపిలో తమ వాటా ఎంత అనేది సగటు మనిషి సందేహం. 1980-1990 మధ్య కాలంలో పెరుగుతున్న జిడిపి రేట్లో ప్రతి ఒక్క పాయింట్ పెరిగిన శాతానికి రెండు లక్షల ఉద్యోగాలు సంఘటిత రంగంలోనే పెరిగాయని ఆనాడు భారత రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తెలియచేసింది. సంఘటితరంగంలో అనగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో జరిగిన ఉద్యోగ కల్పన రిజర్వుబ్యాంకు అంచనా వేసింది. 1980లో 14 శాతం జిడిపి పెరిగితే తద్వారా 28 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. తర్వాత 1990-2000 మధ్యకాలంలో ఉద్యోగాలు పెరుగుదల రేటు జిడిపి పెరుగుదల రేటుకు సగానికి పడిపోయింది. 2000-2010 మధ్యకాలంలో ఒక శాతంజిడిపి పెరుగుదల రేటుకు 52వేల కొత్తఉద్యోగాలు మాత్రమే వచ్చినాయి. ఇలా వరుసగా సగంసగం ఉద్యోగాలు జిడిపి పెరుగుదల రేటుకు తగ్గిపోయినాయి. కాబట్టి జిడిపి పెరుగుదల రేటు ఉద్యోగ కల్పనకుగాని ప్రజాశ్రేయస్సుగాని సూచిక మాత్రం కాదు. ఆ తర్వాత ఈ అంచనాలు రిజర్వుబ్యాంకు వేయడం ఎందుకోమానేసింది. మనదేశంలో 1970 ఆఖరి వరకు కూడా జిడిపి వృద్ధిరేటు 3.6 శాతం జనాభా పెరుగుదల రేటు 2.2 శాతం తలసరి ఆదాయ పెరుగుదలకేవలం 1.4 శాతం మాత్రమేనని దీనివలన ఆర్థిక అభివృద్ధి జరగలేదని ఒక వాదన ఉంది. 1980నుంచి జిడిపి వృద్ధి 5.6శాతం పెరుగుదల జరిగినప్పటికీ 1990 ప్రారంభం నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉందని, సరళీకృత ఆర్థిక విధానాలైనా ప్రైవేటైజేషన్ గ్లోబలైజేషన్, లిబరైజేషన్ వైపుగా మన పాలకులు ఆర్థిక విధానాలను చేపట్టి తద్వారా 1992-93 నుంచి 2000-2001 మధ్యలో జిడిపి వృద్ధిని 6.20 శాతానికి, ఆ తర్వాత 2001-2002 నుంచి 2012-13 మధ్యకాలంలో 7.4శాతానికి పెంచుకోగలిగాం. 2013-14 నుంచి 2019 నుంచి 2020 మధ్యకాలంలో 6.7 శాతంగా జిడిపి వృద్ధిరేటు నమోదు అయింది. అయితే పేదరికం, నిరుద్యోగం ఎన్నడూ లేనంత విధంగా పెరిగిపోయాయి. ప్రపంచ బ్యాంకు ఇటీవల రూపొందించిన పేదరికం, సంపద పంపిణీ 2022 నివేదికలో మనదేశంలో 2.15డాలర్లలో లేదా 177 రూపాయలు రోజుకి ఖర్చుపెట్టలేని వారు 9.3శాతానికి పెరిగారు. ఆర్థిక శాస్త్రవేత్తల ప్రకారం మనదేశ తలసరి ఆదాయం 13వేల డాలర్లు లేదా 10లక్షల 40వేల రూపాయలుంటే తప్ప అభివృద్ధి చెందిన దేశంగా మారలేదు. అయితే నేడు మనదేశ తలసరి ఆదాయం కేవలం ఒకలక్ష యాభైవేల రూపాయలు మాత్రమేఉన్నది. అయితే జాతీయ ఆదాయాన్ని జనాభాతో భాగింపచేసి ఇంత తలసరి ఆదాయం మనప్రజలకు ఉన్నదంటే దేశ సంపదను ఆ మేరకు ఎవరు పంపిణీ చేశారు? ఆదాయాలు పెరిగితే పేదరికం, నిరుద్యోగం సహజంగా పోతుందని అందరి అభిప్రాయం. అయితే ప్రపంచ బ్యాంకు ప్రకారం 2020లో మనదేశంలో 9.3శాతం మంది రోజుకు 177 రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలుగుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఆదాయ అసమానతలు దేశంలో పెరిగిపోవడం. 1960-70 మధ్యకాలంలో అల్పాదాయ వర్గాలుగా ఉన్న 50 శాతం జనాభాకు 12.29 శాతం సంపద ఉండగా అది 2011-2020 నాటికి 6.12 శాతానికి తగ్గిపోయింది. 1991లో మనదేశంలో ఉన్న బిలియనీర్ల సంఖ్య కేవలం తొమ్మిది. నేడు 1600 మందికి పెరిగారు. పెరిగిన సంపద ఎవరికిపోయింది. 1990లో మనదేశ జిడిపిలో ఒకే ఒకశాతం కలిగి ఉన్న బిలియనర్ల సంపద నేడు 25 శాతానికి పెరిగింది. మన పాలకులు మాత్రం మనదేశ ఆర్థికవ్యవస్థఅమెరికా చైనా తర్వాత మనదే పెద్దదైనా పొడవైన ఆర్థిక వ్యవస్థని గొప్పలు చెప్పుతున్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ జిడిపిలో 85 శాతం కలిగిన అగ్రరాజ్యాల కూటమి జి20. దీనికి భారత్ అధ్యక్ష స్థానంలోఉంది. భారత్ ప్రజాస్వామ్యానికి ప్రపంచంలో ఆదర్శప్రాయంగా ఉంది. భారత సంతతికి చెందిన రిషిసునాక్ బ్రిటన్‌ప్రధాని అయ్యారు. ప్రపంచమే వసుదైక కుటుంబంగా మారింది. ఇంటా, బయటా అంతమనదే పైచేయి. అయితే మనదేశంలో మాత్రం పేదరికం, నిరుద్యోగంతో ఉన్న ప్రజలను పట్టించుకోకపోవడం శోచనీయం. అంతా తమతమ రాజకీయ స్వార్థ పరిపాలన విధానాలు. వీటికి పెద్దదిక్కు కార్పొరేటర్స్ వారికి మన రాజకీయ నాయకులు దేశాభివృద్ధికి పెట్టుబడులుఅప్పగించడం, వారు మనదేశ జిడిపిని పెంచడం అది ఏమాత్రం ప్రజలకు అందుబాటులో లేకపోవడం, పేదరికం నిరుద్యోగం ప్రబలిపోవడం, ఆదాయ అసమానతలు పెరగడం చివరికి ప్రభుత్వాలు ఇచ్చేఉచితలతోనే పేదలు జీవించడం శోచనీయం. ●




## సింగపూర్ చేరిన లాలూ ప్రసాద్

**సింగపూర్,నవంబరు 27 :** కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం బీహార్ మాజీ సిఎం లాలూప్రసాద్‌యాదవ్ ఆదివారం సింగపూర్ చేరుకున్నారు. డిసెంబర్ 5న లాలూకు కిడ్నీ మార్పిడి జరగనున్నది. లాలూ కుమార్తె రోహిణీ ఆచార్య ఆయనకు కిడ్నీ దానం చేయనున్నారు. లాలూ సింగపూర్ చేరుకోగానే రోహిణి భావోద్వేగానికి గురై ఓ ట్వీట్ చేశారు. 'తండ్రి నీడన ఉన్న ప్రతిక్షణం సంతోషం సమీపంలోనే ఉంటుంది. ప్రతి సమస్యతో పోరాడటం ఆయన నాకు నేర్పించారు. సమాజంలోని పేద,అణగారిన,దోపిడీకి గురవుతున్నవారికి సహాయ మందించాలని' అంటూ ట్వీట్ చేశారు. లాలూ సింగపూర్ చేరుకున్న వీడియోను ఈ ట్వీట్‌కు జత చేశారు. వీల్‌చైర్‌లో కూర్చున్న లాలూకు రోహిణీ పాదాభివందనం చేస్తున్న దృశ్యం ఆ వీడియోలో ఉంది. ఇప్పటికే తన తండ్రికి కిడ్నీ దానం చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ రోహిణి పలు ట్వీట్లు చేశారు. తాను ఓ చిన్న కండరం ముక్కను మాత్రమే తన తండ్రికి ఇస్తున్నానని, ఆయన కోసం తాను ఏమైనా చేస్తానని, తన నాన్న పూర్తి ఆరోగ్యంతో రావాలని ప్రార్థించాలని ఆమె ట్విట్టర్ ద్వారా లాలూ అభిమానులను కోరారు.



## జమాతే ఇస్లామీకి చెందిన రూ.90 కోట్ల ఆస్తుల జప్తు

**శ్రీనగర్, నవంబరు 27:** నిషేధిత జమాతే ఇస్లామీకి చెందిన రూ.90 కోట్ల విలువైన 11 ఆస్తులను జమ్మూకాశ్మీర్‌లోని స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎస్ఐఎ) స్వాధీనం చేసుకుంది. జమ్మూకాశ్మీర్‌లో ఈ సంస్థకు చెందిన 200 ఆస్తుల్ని ఎస్ఐఎ గుర్తించింది. తాజాగా జప్తు చేసిన ఆస్తులన్నీ అనంత్‌నాగ్ జిల్లాలోనివే. ఆ రాష్ట్రంలో ఉగ్రవాదం, వేర్పాటు వాదాలను జమాతే ప్రోత్సహిస్తున్నదని ఎస్ఐఎ అభియోగాలు మోపింది. జప్తు చేసిన ఆస్తుల్లోకి ప్రవేశాన్ని నిషేధిస్తూ బ్యానర్లను ఏర్పాటు చేసింది. ఈ నెల ప్రారంభంలో షోపియాన్ జిల్లాలో జమాతేకు చెందిన తొమ్మిది ఆస్తుల్ని ఎస్ఐఎ సీజ్ చేసింది. వీటిలో రెండు పాఠశాలల భవనాలు కూడా ఉన్నాయి. యుఎపిఎ, ఉగ్రవాద వ్యతిరేక చట్టాల కింద ఈ ఆస్తుల జప్తుకు జిల్లా న్యాయమూర్తులు నోటిఫై చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో జమాతే ఇస్లామీ అతిపెద్ద రాజకీయ,మతపరమైన సంస్థ అన్నది గమనార్హం. 2019లో ఈ సంస్థపై నిషేధం విధించడానికి ముందు ఆ రాష్ట్రంలో భారీగా పాఠశాలల నెట్‌వర్క్‌ను ఆ సంస్థ నిర్వహించింది. ఓవైపు విద్యా సంస్థలు నిర్వహిస్తూనే ఆ ప్రాంతంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. కాశ్మీరీ ఉగ్రసంస్థ హిజ్బుల్ ముజాహిదీన్ భావజాల వ్యాప్తికి ఈ సంస్థ మూలస్తంభంగా ఉన్నట్లు అభియోగాలున్నాయి.



## ఎన్నికల విధుల్లో జవాన్ కాల్పులు
### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**అహ్మదాబాద్, నవంబరు 27:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల విధులకు నియమితులైన భారతీయ రిజర్వుబెటాలియన్ జవాన్ల ఇద్దరు సహచర జవాను కాల్పుల్లో మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్ ఐఆర్‌బికి చెందిన ఎస్ఐ నౌమహాన్‌సింగ్ సహచరులపై కాల్పులు జరపడంతో ఈ ఘోరం జరిగింది. గుజరాత్‌లోని పోర్బందర్‌లోని గోసా సైక్లోన్‌సెంటర్‌లో ఈ సంఘటన జరిగింది. మృతులు తోయిబా సింగ్, జితేంద్రసింగ్‌లుగా అధికారులు గుర్తించారు. వీరిని అసెంబ్లీ విధులకు నియమించారు. రాత్రి ఏడు గంటలకు ఈ కాల్పులఘటన జరిగింది. ఇద్దరు పారామిలిటరీసిబ్బంది పోర్బందర్ అసెంబ్లీ ఎన్నికల డ్యూటీకి నియమితులయ్యారని విధుల్లో ఉండగానే వారు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. తీవ్ర గాయాలపాలయిన మరో ఇద్దరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వారిని జామ్‌నగర్ మెడికల్‌కాలేజి ఆసుపత్రికి తరలించారు. అదనపు బలగాలను నియమించామని ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందని పోర్బందర్ జిల్లామేజిస్ట్రేట్ అశోక్‌శర్మ తెలిపారు. గాయాలపాలైన జవాను చోరాజిత్ కానిస్టేబుల్‌గా ఉన్నాడు. అలాగే రోహికనా నాలుగో రిజర్వుబెటాలియన్‌లోపనిచేస్తున్నాడు. తక్షణమే పోర్బందర్ ఆసుపత్రిలోప్రాథమిక చికిత్సచేయించి ఆతర్వాత జామ్‌నగర్‌కు మార్చినట్లు కలెక్టర్ వివరించారు.ఇద్దరిలో ఒకరిపరిస్థితి విషమంగా ఉంది. జవాన్లమధ్య ఘర్షణ ఈ కాల్పులకు దారితీసినట్లు చెపుతున్నా కారణం తెలియరాలేదు.

## హిందీ నిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ తమిళనాడులో రైతు ఆత్మాహుతి



**చెన్నై, నవంబరు 27:** తమిళనాడుపై హిందీని రుద్దితే దేశ రాజధానిలో బిజెపి నేతృత్వంలోని కేంద్రానికి వ్యతిరేకంగా పార్టీ నిరసన చేపడుతుందని తమిళనాడు అధికార పార్టీ డిఎంకె యువజనవిభాగం కార్యదర్శి సిఎం స్టాలిన్‌కుమారుడు ఉదయనిధి స్టాలిన్ హెచ్చరించారు. రాష్ట్రంలోని సేలం జిల్లాకు చెందిన 85 ఏళ్ల రైతు డిఎంకె కార్యకర్త హిందీ తప్పనిసరిని నిరసిస్తూ డిఎంకె కార్యాలయంవద్ద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డిఎంకె మాజీ వ్యవసాయ సంఘం ఆర్గనైజర్ తంగవేల్ శనివారం ఉదయం మెట్టూరుపక్కనే ఉన్న తలైయూర్‌లోని డిఎంకె కార్యాలయం ముందు హిందీని నిర్బంధంచేయడాన్ని నిరసన తెలిపారు. ఉదయం 11 గంటలప్రాంతంలో తన శరీరంపై పెట్రోలుపోసుకుని నిప్పంటించుకున్న తంగవేల్ అక్కడికక్కడే మృతిచెందారు. ఆత్మాహుతికి ముందు తంగవేల్ ఒక బ్యానర్ పట్టుకున్నారు. మోడీ ప్రభుత్వం, కేంద్రం ప్రభుత్వం, మాకు హిందీ వద్దు, మాతృభాష తమిళం, హిందీ విదూషకులభాష, హిందీభాషను నిర్బంధంచేయడం విద్యార్థుల జీవితాలను ప్రభావితంచేస్తుంది. హిందీని వదిలించుకోండి. హిందీని వదిలించుకోండి అని రాసిన బ్యానర్‌చేతబట్టి మరీ ఆయన చనిపోయినట్లు తేలింది. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని ఐఐటిల వంటి సాంకేతిక, సాంకేతికేతర ఉన్నత విద్యాసంస్థల్లో బోధనా మాధ్యమం హిందీ. దేశంలోని ఇతర ప్రాంతాల్లోకూడా ఉండాలని పార్లమెంటరీ ప్యానెల్ సిఫారసుచేయడంతో నిరసన చెలరేగింది.

# ముంబయివాసులను కలవరపెడుతున్న 'మీజిల్స్'
## 300కిపైగా కేసులు నమోదు: వ్యాక్సినేషన్ ముమ్మరం

**ముంబయి, నవంబరు 27:** ముంబయి మహానగరంలో తట్టువైరస్ తీవ్ర స్థాయికి చేరుతోంది. మరో 32 మంది చిన్నారులు ఈ వైరస్‌బారినపడ్డారు. బృహన్‌ముంబై మున్సిపల్‌కార్పొరేషన్ వైద్య అధికారులు మీజిల్స్ వైరస్ వ్యాప్తిని ధృవీకరించారు. మొత్తం 300కిపైగా కేసులుపెరిగినట్లు తేలింది. రెండునెలల్లోనే 200 వరకూ కేసులు నమోదయినట్లు వైద్య అధికారులు తెలిపారు. భారీ స్థాయిలో కేసులునమోదుకావడం ఆందోళన కలిగిస్తోంది. మీజిల్స్ బారినపడిన గోవండిలోని మురికివాడలో నివసిస్తున్న ఎనిమిదినెలల బాలుడు చనిపోయాడు. దీనితో మీజిల్స్‌తో నగరంలో మొత్తం 13 మందిచిన్నారులు చనిపోయినట్లు తేలింది. బీఎంసిపరిధిలోని ముంబై, మాలేగావ్,భివాండి, థాణె, నాసిక్, అకోలా, కళ్యాణ్ తదితర ప్రాంతాల్లో ఈమీజిల్స్ కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఆరోగ్యసిబ్బంది ఆ ప్రాంతాల్లో వ్యాక్సినేషన్ ముమ్మరంచేసారు. 1,34,833మంది తొమ్మిది నెలలనుంచి ఐదేళ్లమధ్య వయసున్న చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా ప్రత్యేకడోసులను పంపిణీచేస్తున్నారు.



మహారాష్ట్రలోనే కాదు ఇతర రాష్ట్రాల్లోనూ ఈకేసులు పెరుగుతున్నాయి. బీహార్, గుజరాత్, హర్యానా, జార్ఖండ్; కేరళ లోనూ మీజిల్స్ కేసులు నమోదవుతున్నాయి. అంటువ్యాధివంటి ఈ వైరస్‌సోకిన వ్యక్తికి శ్వాస తీసుకున్నా, దగ్గినా, తుమ్మినా బైటకు వచ్చే తుంపర్ల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. తర్వాత వైరస్ వాతావరణంలో రెండు గంటలపాటు యాక్టివ్‌గా ఉంటుంది. వయసుతో సంబంధం లేకుండా ఈ వ్యాధి ఎవరికైనా సోకుతుంది. సాధారణంగా చిన్నపిల్లలకు ఎక్కువ వస్తుంది. దగ్గుతోపాటు జ్వరం జలుబు కళ్ళు ఎర్రగా మారడంవంటి లక్షణాలుంటాయి. చర్మంపై కురుపులు వస్తాయి. తల భాగం నుంచి శరీరంలో ప్రతిభాగం లోనూ ఏర్పడతాయి. ఈ వ్యాధి నుంచి ఏడు, పది రోజుల్లో కోలుకుంటారు. పసి పిల్లల్లో కొంచెం తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశాలున్నాయి. టీకా ద్వారానే ఈ వ్యాధిని నియంత్రించాలి. చిన్నపిల్లలకు ఏడాదిలోపే ఇవ్వాలి. పూర్తి రక్షణకోసం రెండుడోసుల వ్యాక్సిన్ అవసరం అవుతుంది. రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవారికి ఈ వైరస్ వెంటనే సోకుతుంది.

# సిఎఎను బెంగాల్‌లో అమలు చేస్తాం

### ధైర్యముంటే అడ్డుకోవాలని మమతాబెనర్జీకి బిజెపి సవాల్

**కోల్‌కతా, నవంబరు 27:** బెంగాల్ రాజకీయాల్లో పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)పై మరోసారి సవాళ్లు, ప్రతిసవాళ్లు మొదలయ్యాయి. బెంగాల్‌లో సిఎఎను అమలు చేసి తీరుతామని, ధైర్యం ఉంటే దానిని అడ్డుకోవాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీకి ప్రతిపక్ష బిజెపి నేత సువేందు అధికారి సవాల్ విసిరారు. తమ రాష్ట్రంలో సిఎఎను అమలు కానివ్వమని ఇప్పటికే పలుమార్లు మమత హామీ ఇచ్చారు. బంగ్లాదేశ్ మూలాలున్న మతువా వర్గం ప్రజలు అధికంగా ఉన్న నార్త్ 24 పరగణాల జిల్లాలోని ఠాకూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో సువేందు ఈ వ్యాఖ్యలు చేశారు. బెంగాల్‌లో సిఎఎను అమలు చేయడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కేంద్రమంత్రి శాంతను ఠాకూర్ అన్నారు. మరోవైపు మతువా వర్గానికి పౌరసత్వం కల్పిస్తామని సువేందు హామీ ఇచ్చారు. బెంగాల్‌లోని నదియా,నార్త్,సౌత్ 24 పరగణాల జిల్లాల్లో మతువా వర్గానికి చెందిన 30 లక్షలమంది ఉన్నారు. వీరి ప్రభావం ఐదు లోక్‌సభ, 50 అసెంబ్లీ స్థానాలపై ఉంటుంది. బిజెపి నేతల వ్యాఖ్యలపై టిఎంసి సీనియర్ నేత, బెంగాల్ మంత్రి ఫిర్హాద్ హాకీం స్పందించారు. 2023లో పంచాయతీ ఎన్నికలు, 2024లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటుబ్యాంక్ రాజకీయాలపై కన్నేసిన బిజెపి నేతలు సిఎఎకార్డును అందుకు ప్రయోగిస్తున్నారని ఆయన విమర్శించారు. అయితే, తమ ప్రభుత్వం దానిని రాష్ట్రంలో అనుమతించదని హాకీం అన్నారు. ఆఫ్ఘానిస్థాన్,బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన హిందూ, సిక్కు, బౌద్ధ, పార్సీ, క్రిష్టియన్ మతాలకు చెందినవారికి భారత



పౌరసత్వం కల్పించేందుకు సిఎఎను కేంద్రం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. సిఎఎ 2019,డిసెంబర్ 11న పార్లమెంట్ ఆమోదించింది. ఆ తర్వాత రోజే దానిని నోటిఫై చేసింది. అయితే, సిఎఎ నిబంధనలను రూపొందించనందున ఇప్పటివరకు ఆ చట్టం కింద ఎవరికీ పౌరసత్వం కల్పించ లేదు. ఆ తర్వాత దేశంలో కరోనా కేసులు పెరగడం, సిఎఎకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు తలెత్తడంతో అమలు ప్రక్రియ ఆగిపోయింది. ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా సిఎఎను అమలు చేస్తామని మరోసారి హామీ ఇచ్చారు.

# మసీదును పోలిన బస్టాప్‌ను కూల్చేయాలని ఎంపి డిమాండ్

### డిజైన్ మార్చి పూర్తిచేసిన యంత్రాంగం

**మైసూరు, నవంబరు 27:** కర్ణాటకలోని రాచనగరి మైసూరులో మసీదును పోలిన బస్‌స్టాప్ వ్యవహారం మలుపుతిరిగింది. బిజెపి ఎంపి హెచ్చరికలతో మసీదును పోలిన బస్టాప్ ఇపుడు రూపం మార్చాల్సివచ్చింది. కేరళ కర్ణాటక సరిహద్దుల్లోని మైసూరు ఊటీ జాతీయ రహదారి 766పై బస్టాప్‌ను తొలుత మసీదు ఆకారంలో మూడు డోమ్‌లతో నిర్మించారు. మధ్యలోపెద్దది, ఇరు వైపులా డోమ్‌లు చిన్నవిగా ఉండి బంగారురంగువేసారు. ప్రస్తుతం మధ్యలోని పెద్ద డోమ్ మాత్రమే ఉంచి రెండువైపులా వాటిని తొలగించి ఎరుపురంగును వేయడం గమనార్హం. బస్టాప్ మసీదును పోలి ఉండటంపై బిజెపి ఎంపి ప్రతాప్‌సింహా ఇటీవల



తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇందుకు సంబంధించిన ఫోటోను సోషల్‌మీడియాలో చూసానని అన్నారు. బస్టాండ్‌ను వెంటనే కూల్చేయాలని లేదంటే తానే జెసిబి తెచ్చి కూల్చేస్తానని ఇంజనీర్లను హెచ్చరించారు. ఇదికేవలం సీదు మాత్రమేనని గుంబజ్‌వంటినిర్మాణాలు మైసూరులోని చాలాప్రాంతాల్లో ఉన్నాయని, మూడునాలుగురోజుల్లోనే కూల్చివేయాలని ఇంజనీర్లను హెచ్చరించినట్లు చెప్పారు. ఈట్వీట్‌పై విపక్షాలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తాయి. బిజెపి ఎమ్మెల్యే రామ్‌దాస్ తన సొంత డబ్బులతో దీనిని కట్టించారు. ఎంపి వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ మైసూరు ప్యాలెస్ స్ఫూర్తితో డిజైన్ రూపొందించినట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలనుద్దేశించి లేఖరాసిన ఎమ్మెల్యే అందుకు క్షమాపణలుచెప్పారు. కేవలం మైసూరు వారసత్వాన్ని దృష్టిలో పెట్టుకుని ఈనిర్మాణం చేసినట్లు చెప్పారు. భిన్నస్వరాలు రావడంతో డోమ్స్ తొలగిస్తున్నట్లు చెప్పారు. మసీదును పోలిన బస్టాండ్ కొత్తరూపు సంతరించుకుంది. బస్టాండ్ మార్పులకు సంబంధించిన ఫోటోలు ఎంపి సిన్హా తన ట్విట్టర్‌లో షేర్‌చేసారు. బిజెపి ఎమ్మెల్యే రామ్‌దాస్ స్థానిక యంత్రాంగానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సిన్హా ట్వీట్ పరిగణనలోనికి తీసుకున్న హైవే అథారిటీ బస్టాప్‌ను కూల్చేయాలని మైసూరు కార్పొరేషన్, కర్ణాటక గ్రామీ ణమౌలిక వసతుల అభివృద్ధి సంస్థలకు నోటీసులు జారీ చేసింది. అయితే ఈలోపే బస్టాండ్ ఆకృతిని మార్చివేయడంతో వివాదం సద్దుమణిగింది.

# వారసురాలితో ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్, వారంలో రెండోసారి దర్శనం

### క్షిపణి శాస్త్రసవేత్తలతో గ్రూప్ ఫొటో




**సియోల్, నవంబరు 27:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ తన వారసురాలిగా రెండో సంతానం, మొదటి కుమార్తెగా భావిస్తున్న జు అయేను పరిచయం చేస్తున్నట్లుగా అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వారం వ్యవధిలో తన కుమార్తెతో కిమ్‌జోంగ్ రెండుసార్లు దర్శనమీయడంతో ఊహాగానాలు బలపడుతున్నాయి. తన భార్యను మాత్రమే ఆయా ప్రత్యేక సందర్భాల్లో బయటకు తోడ్కొని వచ్చిన కిమ్‌జోంగ్ ఇటీవల కూతురిని వెంట తీసుకురావడం చర్చకు తావిచ్చింది. గతంలో ఎన్నడూ తన వారసుల గురించిన సమాచారాన్ని లీక్ చేయకుండా కిమ్ జాగ్రత్తపడ్డారు. వారసురాలిగా భావిస్తున్న జు అయేకు 9 లేదా 10 ఏళ్ల వయసుంటుందని అంచనా. తాజాగా క్షిపణి శాస్త్రవేత్తలతో సమావేశానికి జు అయేను కిమ్ వెంటతీసుకెళ్లిన ఫోటోలను ఉత్తరకొరియా అధికారిక మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ విడుదల చేసింది. దాంతో, కిమ్ తర్వాత ఉత్తరకొరియా అధికారిక పగ్గాలను చేపట్టేది జు అయే అన్న చర్చ జరుగుతోంది. తాజాగా విడుదల చేసింది గ్రూప్ ఫోటోగా కనిపిస్తోంది. ఈ ఫోటోలో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులతో కిమ్, తన కూతురితో కనిపిస్తున్నారు. ఉత్తరకొరియా ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న హస్వాంగ్ 17 బాలిస్టిక్ ఖండాంతర క్షిపణికి తుదిమెరుగులు దిద్దుతున్నట్లు తెలుస్తోంది. ఇది అమెరికా ప్రధాన భూభాగాన్ని తాకగలదని అంచనా వేస్తున్నారు. 2009లో వివాహమైన కిమ్‌కు మొత్తం ముగ్గురు సంతానమున్నట్లు దక్షిణ కొరియా మీడియా చెబుతోంది. మొదట 2010లో కుమారుడు, రెండో సంతానంగా 2013లో కుమార్తె(వారసురాలిగా భావిస్తున్న బాలిక),2017లో మరో కుమార్తె జన్మించినట్లు మీడియా కథనం.

# జైలు గదిలో ఆప్ మంత్రి సత్యేంద్రకు పదిమందితో సేవలు!

**న్యూఢిల్లీ, నవంబరు 27:** ఢిల్లీ మంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సత్యేంద్రజైన్ తీహార్ జైలులో వివిఐపి సౌకర్యాలు పొందుతున్న వీడియోలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. బిజెపి విడుదల చేసిన ఈ వీడియోలు ఆప్ పార్టీని ఇరకాటంలో పెట్టాయి. జైల్లో ఉన్న వ్యక్తికి ఇలాంటి సౌకర్యాలు లభించడంపై ఢిల్లీ కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు ఈ విషయంలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. జైలు గదిలో సత్యేంద్రజైన్‌కు అన్ని సేవలను అందించటానికి పది మంది వ్యక్తులను నియమించినట్లు తెలుస్తోంది. ఇందులో ఎనిమిది మంది జైన్ అవసరాలను చూసుకుంటున్నారు. ఆయన గదిని శుభ్రం చేయడం, మంచం వేయడం, బయట నుంచి ఆహారం, మినరల్ వాటర్, పండ్లు, బట్టలు అందించడం వంటి సేవలు చేస్తున్నారు. ఆయన పర్యవేక్షకులుగా మరో ఇద్దరు వ్యక్తులు పనిచేశారని తీహార్ జైలు వర్గాలు చెప్పినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రచురించింది. మరోవైపు జైలులో ప్రత్యేక ఆహారం కోరుతూ సత్యేంద్ర జైన్ వేసిన పిటిషన్ రోస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. తనకు జైన్ ఆహారం ఇవ్వలేదని, ఆలయ ప్రవేశం లేదని పేర్కొన్నారు. తాను ఆలయానికి వెళ్లకుండా సాధారణ ఆహారం తిననని చెప్పారు. కొన్ని రోజులుగా తనకు సరైన ఆహారం అందడం లేదని ఆప్ నేత చేసిన ఫిర్యాదుపై తీహార్ జైలు అధికారులను కోర్టు సమాధానం కోరింది. తనకుజైలులో పండ్లు, డ్రైఫ్రూట్స్ కావాలంటూ జైన్ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రత్యేక న్యాయమూర్తి వికాస్ ధుల్ తోసిపుచ్చారు.





# పొట్టకోస్తే 187 కరెన్సీ నాణేలు!

### కర్ణాటక వ్యక్తికి సర్జరీచేసి విస్తుపోయిన వైద్యులు

**బెంగళూరు,నవంబరు 27:** కర్ణాటకలోని ఒక వ్యక్తి కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరితే వైద్యుల పరీక్షల్లో ఆయన పొట్టలో కరెన్సీనాణేలను గుర్తించి విస్తుపోయారు. బాగల్‌కోట్ ప్రాంతంలోని హెచ్ఎస్‌కె ఆసుపత్రిలో 58 ఏళ్ల వ్యక్తి కడుపునొప్పితో చేరాడు. ఆతడికి వైద్యులు ఎండోస్కోపీ నిర్వహించారు. అప్పుడు స్కానింగ్ రిపోర్టులో షాకింగ్ అంశాల బయటపడ్డాయి. ఆవ్యక్తి కడపులో నాణేలు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సర్జరీచేసి ఆతని పొట్టనుంచి ఐదురూపాయల నాణేలు 56, రెండురూపాయల నాణెలు 51, ఒకరూపియా నాణేలు 80 లభించాయి. మొత్తం 187 నాణేలను వెలికితీసిన వైద్యులు విస్తుపోయారు. వైద్యులు డా.ఈశ్వర్ కలబురాగి, డా,ప్రకాష్ కట్టిమాని, ఆంక్యు పంక్చరిస్ట్ డాక్టర్ అర్చన, డాక్టర్ రూపా హులకుండే బృందం విజయంతంగా శస్త్రచికిత్సచేసారు. కడుపులో ఇన్ని నాణేలెందుకు బయటపడ్డాయలో తెలియలేదు. దేశ విదేశాల్లో కూడా వైద్యులకు ప్రశంసలు లభించాయి. అత్యంత అరుదుగా కడుపులో వెంట్రుకలు లభిస్తుంటాయి. కొందరైతే చిన్నచిన్న ఆట వస్తువులు కూడా మింగేస్తుంటారు. కడుపులో రాళ్లు, ఇతర బరువైన వస్తువులు ఉన్న సంఘటనలు కూడా వెలుగులోకివచ్చాయి. ఈసారి ఏకంగా 187 కరెన్సీ నాణేలు కడుపులోనుంచి బయటపడటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.



# విస్తరిస్తున్న మహమ్మారి కరోనా
## 64.61 కోట్లకుపెరిగిన కేసులు
## 66.36 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, నవంబరు 27:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తోంది. చిన్న దేశాలు మరీ భయపడిపోతున్నాయి. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 64.61కోట్లమందిః కరోనాసోకి 66.36 లక్షలమంది చనిపోయారు. మరో 36,410 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.60లక్షలమందిచనిపోయారు. 7616 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 11.90 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.63లక్షలమందిచనిపోయారు. మరో 8134 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.69లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.86 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు.మరో 9504 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.01 కోట్లకుపైగా నమోదుకాగా మరో 69.87లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.46 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనాకేసులు 1.27 కోట్లవరకూ ఉన్నాయి. 2,58,073 మరణాలు నమోదుకాగా రికవరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. 4,30,799 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.29 కోట్లమందికికరోనాసోకి వారిలో 22,157 మంది చనిపోయారు. రికవరీలు 1,27కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,99,180 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరి సతమతం అవుతున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 343, మృతులు 4
## దేశంలో మొత్తం బాధితులు 4,46,71,562

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 343 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,562కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,35,687 మంది కోలుకోగా 5263మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,30,612కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాలరేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,35,620కి చేరగా, 79,86,710మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,913కి చేరింది. అందులో 67,52,658 మంది కోలుకున్నారు.71,490మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,104కి చేరింది.అందులో 40,29,183మంది కోలుకున్నారు. 40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,062కి చేరింది. అందులో 35,55,720 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ఫుట్‌బాల్‌పై అభిమానంతో కేరళ నుంచి ఖతార్‌కు కారులో మహిళ ప్రయాణం




**తిరువనంతపురం, నవంబరు27:** భారత ప్రజలు క్రికెట్‌ను ఎంతగానో అభిమానిస్తారు. క్రికెటర్లను దేవుళ్లుగా ఆరాధిస్తారు. పశ్చిమ బెంగాల్, గోవా, కేరళలో మాత్రం మెజారిటీ ప్రజలు ఫుట్‌బాల్‌ను ఇష్టపడతారు. పలువురు సాకర్ మేటి క్రీడాకారులకు ఎంతో మంది వీరాభిమానులు ఉంటారు. అర్జెంటీనా సాకర్ దిగ్గజం లియోనల్ మెస్సీకి భారత్‌లో కూడా మంచి ఫాలోయింగ్ ఉంది. కేరళకు చెందిన అలాంటి ఓ మహిళా అభిమాని అతని కోసం పెద్ద సాహసమే చేసింది. అయిదుగురు పిల్లలకు తల్లి అయిన 33 యేళ్ల నాజి నౌషి అనే సదరు వీరాభిమాని ఫిఫా ప్రపంచకప్‌లో మెస్సీ ఆట చూసేందుకు కేరళ నుంచి ఖతార్ వెళ్లింది. ఇందులో విశేషం ఏముందని అనుకుంటున్నారా? ఆమె కారులో ఒంటరిగా ఖతార్‌కు చేరుకుంది. ఫిఫా ప్రపంచకప్, మెస్సీ ఫొటోలతో ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసిన ఓ ఎస్‌యువికారులో అక్టోబరు 15న మొదలైన ఆమె ప్రయాణం దేశ తీరాలు దాటి ఖతార్ చేరింది. అయితే అర్జెంటీనా జట్టు ఆడిన తొలి మ్యాచ్‌లోనే ఓడిపోవడంతో అందరు అభిమానుల మాదిరిగానే ఆమె కూడా షాక్‌కు గురైంది. కానీ, మెస్సీ సేన పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. తను చెప్పినట్లుగానే అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో అర్జెంటీనా 2-0 గోల్స్ తేడాతో మెక్సికోను ఓడించి ప్రపంచకప్ నాకౌట్ రేసులో నిలిచింది.

# నిజామాబాద్ పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలి

● రెండు నెలల్లో పర్యటించి పరిశీలిస్తా .. మౌలిక వసతులపై కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** ప్రగతి పథంలో దూసుకుపోతున్న నిజామాబాద్ నగరంలో అభివృద్ధి మరింత ద్విగుణీకృతమై కండ్లకు కట్టాలె అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. రెండున్నర నెలల్లో ప్రణాళికాబద్ధంగా పనులను పూర్తి చేయాలనీ, తాను పర్యటించి పనులను పరిశీలిస్తానని తెలిపారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం, ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని రంగాలను అభివృద్ధి పరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం అనే అంశాలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతి భవన్‌లో ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, మున్సిపల్ శాఖ, తదితర అన్ని శాఖలు సమన్వయంతో నిజామాబాద్ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా పనుల్లో నిమగ్నం కావాలని, స్థానిక ఎమ్మెల్యే గణేశ్ బిగాలను సిఎం ఆదేశించారు. నిజామాబాద్ అభివృద్ధికి నిధుల కొరత లేదని సిఎం స్పష్టం చేశారు. ఇప్పటికే విడుదలైన నిధులతో పాటు నిజామాబాద్ నగరాభివృద్ధికి అవసరమైన మరిన్ని నిధులను విడుదల చేయాలని ఫైనాన్స్ సెక్రటరీకి సమావేశం నుంచే సిఎం ఫోన్ చేసి ఆదేశించారు.

ఒకనాడు గందరగోళంగా ఉన్న ఖమ్మం నగరం ప్రభుత్వ కృషితో నేడు సుందర నగరంగా మారింది. ఖమ్మాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్టు నిజామాబాద్‌ను కూడా తీర్చిదిద్దాలె, మీరంతా కలిసి ఖమ్మం టూరు వెళ్లండి, అక్కడ జరిగిన అభివృద్ధిని పరిశీలించి రాండి' అని నిజామాబాద్ అధికారులను, ఎమ్మెల్యేలను సిఎం ఆదేశించారు. నిజామాబాద్ నగరంలో రోడ్ల నిడివి ఎంత వున్నదో అంచనా వేయాలన్నారు. గ్రావెల్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని చెప్పారు. స్మశాన వాటికలు, బరియల్ గ్రౌండ్లు ఎన్ని కావాల్సి ఉన్నది? సమీకృత మార్కెట్లు ఎన్ని కావాల్సి వున్నయి? కమ్యూనిటీ హాల్లు ఎన్ని కావాలి? డంప్ యార్డులు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు, అన్నీ అత్యంత వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు. నిజామాబాద్‌లో మొత్తం దోబీ గాట్లు, సెలూన్లను అంచనా వేసి మాడ్రన్ దోబీఘాట్లను మోడ్రన్ సెలూన్లను నిర్మించాలన్నారు. నిజామాబాద్ నగరంలో గార్డెన్ల పరిస్థితిని సిఎం అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ గార్డెన్లను తక్షణమే మెరుగుపరచాలన్నారు. తాను చిన్ననాడు నాటి తిలక్ గార్డెన్‌లో వెళ్లి కూర్చేనే వాడినని సిఎం గుర్తు చేసుకున్నారు. తిలక్ గార్డెన్‌ను పునరుద్ధరించాలన్నారు. నిజామాబాద్ రైల్వే స్టేషన్‌ను సుందరీకరించాలని సిఎం అధికారులను ఆదేశించారు. నిజామాబాద్‌లో మొత్తం ఉన్న ప్రభుత్వ భూములెన్ని వాటిల్లో ప్రజావసరాల కోసం వినియోగించుకోవడానికి ఎన్ని అనువుగా వున్నాయో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణం తర్వాత పలు శాఖలు వారి కార్యాలయాలను ఖాళీ చేసాయని, ఆయా శాఖల భవనాల పరిస్థితి ఏంది? వాటి స్థలాలను, కార్యాలయ భవనాలను ప్రజావసరాలకు ఏ విధంగా వినియోగించుకోవచ్చునో ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం అన్నారు. నిజామాబాద్ పట్టణాభివృద్ధి కోసం అనుసరించాల్సిన పద్ధతులను ఈ సందర్భంగా సిఎం అధికారులకు వివరించారు. పౌరులకు కల్పించాల్సిన సౌకర్యాలను రూపొందించుకుని వాటి కోసం చేపట్టాల్సిన నిర్మాణాత్మక పనుల ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. దీంతో పాటు నగరాన్ని సుందరీకరించే అంశాలేమిటో పరిశీలించి అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అలంకా రాలేమిటీ అనే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సి ఉం దని సిఎం తెలిపారు. 'నేను రెండు నెలల్లో నిజామాబాద్ వస్త. మీరు చేసిన పనులను పరిశీలిస్త. అందమైన నిజామాబాద్‌ను తీర్చిదిద్దాలె' అని సిఎం అన్నారు. నిజామాబాద్‌లో ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించిన వివరా లను మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సిఎంకు వివరించారు. నిజామాబాద్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్సీ కవిత సిఎంను అభ్యర్థించారు. నగరంలో బస్టాండ్ నిర్మాణానికి విశాలమైన స్థలం, పిల్లలు అడుకోవ డానికి క్రీడా ప్రాంగణ నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్సీ కవిత సిఎంకు వివరించారు. హజ్ భవన్ నిర్మాణం చేపట్టాలని సిఎంను కోరారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కెటిఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, వెంకట్రామి రెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గణేశ్, జీవన్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, మున్సి పల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ, నిజామాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోలీసు నియామకాల మూడో అంకం తేదీలు ఖరారు

రేపటి నుంచి అడ్మిట్‌కార్డులు జారీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు విభాగంలో ఎస్ఐ, కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి మూడో అంకం తేదీలు ఖరారయ్యాయి. ఈ మేరకు పోలీసు నియామక మండలి ఆదివారం ప్రకటన విడుదల చేసింది. ముందుగా ఈ నెల 29వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి డిసెంబరు మూడో తేదీ అర్థరాత్రి 12 గంటల వరకు ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల కోసం రెండో అంకంలో విజయం సాధించిన అభ్యర్థులు పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వెబ్‌సైట్ నుంచి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ ప్రకటనలో వివరించారు.

దీని తరువాత డిసెంబర్ ఎనిమిదో తేదీ నుంచి 25 రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్ల గొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో పీఎంటి, పీఈటీ పరీక్షలు పూర్తి చేస్తామని నియామక మండలి పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చని వెల్లడించింది. కాగా హాల్‌టికెట్ల అడ్మిట్‌కు సంబంధించి డౌన్‌లోడ్‌లో సమస్యలు ఎదురైతే పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు మెయిల్ ద్వారా సహాయం పొందవచ్చని లేదా 9393711110, 93910 05006 నంబర్లకు ఫోన్ చేసిన హాయం పొంద వచ్చని మండలి తెలిపింది.

కాగా మూడో అంకంలో భాగంగా అభ్యర్థులకు మొదట పురుషులు అయితే 1600 మీటర్ల పరుగు పందెం, మహిళలు అయి తే 800 మీటర్ల పరుగుపందెంలో నిర్ణీత సమయంలో ఉత్తీర్ణులు కావాల్సి వుంది. ఇందులో ఉత్తీర్ణులైన వారే తదుపరి జరిగే క్రీడాంశాల పోటీలకు అర్హత సాధిస్తారు. క్రీడాంశాల పోటీల్లో మొదట అభ్యర్థుల ఎత్తును కొలుస్తారు.

ఇందులో ఎవరైనా ఒక సెంటీమీటర్ ఎత్తు తక్కువగా వుంటే మరోసారి కొలిచే ఏర్పాటు వుంటుంది. అర్హత ప్రమాణాల ప్రకారం ఎత్తు కలిగిన అభ్యర్థులకు తదుపరి క్రీడాంశాల్లో భాగంగా లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహిస్తారు.

## వ్యక్తిగత కారణాలతోనే ఆర్టీసి డ్రైవర్ ఆత్మహత్య

**సంస్థ ఎండి సజ్జనార్**

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాజయ్య కేవలం వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకున్నారని ఆ సంస్థ ఎండి సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో రాజయ్య ఆత్మహత్యకు డ్యూటీ మార్పు కారణం కాదని, దీనిపై జరుగుతున్న ప్రచారం అవాస్తవమని తేల్చిచెప్పారు. ఆర్టీసీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఏకపక్షంగా ప్రచారం చేయడం సరికాదన్నారు. రాజయ్య స్వీయ అభ్యర్థన మేరకే మూడు నెలల క్రితం జేబీఎస్‌కు బదిలీ చేశామని తెలిపారు. జేబీఎస్‌లో డ్యూటీ మార్చాలని ఎప్పుడూ అధికారులను కోరలేదని తేల్చిచెప్పారు. రాజయ్య అంత్యక్రియల కోసం సంస్థ తరపున 20 వేల రూపాయలను గోదావరిఖని డిపో మేనేజరు స్వయంగా వెళ్లి అంద చేసినట్లు చెప్పారు. రాజయ్య ఆత్మహత్యకు డ్యూటీ మార్పు కారణమని అతని కుటుంబ సభ్యుల నుండి ఎలాంటి ప్రస్తావనా రాలేదని వివరించారు. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమానికి తమ సంస్థ నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను తెలియచేయాలని పోలీసు యంత్రాంగాన్ని సజ్జనార్ కోరారు.

## నేటి నుంచి టెన్త్ విద్యార్థులకు స్పెషల్ రివిజన్ తరగతులు

వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక ప్లాన్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10వ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంపుదల కోసం పాఠశాల విద్య శాఖ ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. అందులో భాగంగా నేటి(సోమవారం నవంబర్ 28) నుంచి టెన్త్ విద్యార్థులకు స్పెషల్ రివిజన్ క్లాసులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే పూర్తయిన సిలబస్ నుంచి వివిధ సబ్జెక్టులకు సంబంధించిన సిలబస్‌ను రివిజన్ చేయించడం కోసం ప్రత్యేకంగా ఈ స్పెషల్ రివిజన్ క్లాసులను నిర్వహించనున్నారు. విద్యార్థులకు సాధారణ క్లాసులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ఒక గంట సేపు.. అలాగే సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు మరొక గంట సేపు స్పెషల్ రివిజన్ క్లాసులను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలను పాఠశాల విద్య డైరక్టర్ జిల్లా విద్యాశాఖాధికారుల(డీఈవో)కు ఇవ్వగా.. డీఈవోలు జిల్లాలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోల ద్వారా ఆదేశాలిచ్చారు. స్పెషల్ రివిజన్ క్లాసులకు ఒక టీచర్ తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోనున్నారు. స్పెషల్ రివిజన్ క్లాసులను తీసుకోవడతోపాటు.. ఎస్ఎస్‌సీ విద్యార్థులకు డిసెంబర్ 31 నాటికే సిలబస్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. స్పెషల్ రివిజన్ క్లాసుల తరువాత జనవరి 1, 2023 నుంచి రైటింగ్ ప్రాక్టీస్ కోసం స్పెషల్ రివిజన్ టెస్టులను కూడా నిర్వహించనున్నారు. వివిధ సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు స్పెషల్ రివిజన్ టెస్టులకు సంబంధించిన ప్రాక్టీస్ టెస్ట్ పేపర్లను రూపొందించి.. పరీక్ష నిర్వహించి.. మూల్యాంకనం చేయాల్సి ఉంటుం ది. ఇలా మూల్యాంకనం చేసిన అనంతరం విద్యార్థులకు వారు.. ఏ సబ్జెక్టులో ఎంత మేరకు వెనుకబడి ఉన్నారో చెబుతూ వాటి నుంచి బయట పడటానికి మార్గాలను చూపాల్సి ఉంటుంది. స్పెషల్ రివిజన్ టెస్టులకు ప్రత్యేక నోట్‌బుక్‌ను ఏర్పాటు చేసుకునేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు సూచించాల్సి ఉంటుంది. 10వ తరగతిలో బాగా వెనుకబడిన విద్యార్థుల కోసం సపరేట్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి.. ఆయా విద్యార్థులపై సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక శ్రద్ధను పెట్టాలని నిర్ణ యించారు. ఈ మొత్తం స్పెషల్ రివిజన్ క్లాసులు, స్పెషల్ రివిజన్ టెస్టుల నిర్వహణను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్యవేక్షించాలని అధికారులు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏమైనా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరగడం కోసం పాఠశాల విద్య శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవడం శుభపరిణామం అని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

## కొత్త డిజిపిగా సీనియర్ ఐపిఎస్ అధికారి రవిగుప్తా?

పరిశీలనలో అంజనీకుమార్, గోవింద్‌సింగ్ పేర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** తెలంగాణ డిజిపి ఎం.మహేందర్‌రెడ్డి పదవీ కాలం పూర్తి కానుంది. డిసెంబర్ 31తో ఆయన రిటైర్ కాబోతున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్నది ఇప్పుడు చర్చనీ యాంశంగా మారింది. ప్రస్తుత హోం శాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న రవి గుప్తాతోపాటు మరో ఇద్దరు అధికారుల పేర్లు పరిశీనలలో ఉన్నట్లు తెలుస్తోంది.



ప్రస్తుతం ఏసీబీ డీజీగా పనిచేస్తున్న అంజనీకుమార్‌తో పాటు, త్వరలోనే రిటైర్ కాబోతున్న డీజీ స్థాయి అధికారి గోవింద్ సింగ్ పేరు కూడా డిజిపి రేసులో వినిపిస్తున్నాయి. ఇక గోవింద్‌సింగ్ స్థానంలో డీజీగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా ఉన్న సీవీ ఆనంద్ పదోన్నతి పొందనున్నట్లు సమాచారం.

కొత్త డిజిపి నియామకం కోసం కసరత్తు మొదలు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఐదుగురు అధికారుల ప్యానల్‌తో యూపీఎస్సీకి జాబితా పంపనున్నట్లు తెలుస్తోంది.

ఆ ఐదు పేర్లలో నుంచి ముగ్గురి పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి యుపిఎస్సీ సిఫారసు చేయనుంది. కాగా, రాష్ట్ర డిజిపి నియామకంపై ముఖ్యమంత్రిదే తుది నిర్ణయం కానుంది.

## ఢిల్లీ మున్సిపల్ బరిలో ఎంఐఎం పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** త్వరలో జరగనున్న ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ కూడా పోటీ చేస్తోంది. ఢిల్లీ మున్సిపల్ బరిలో 15 చోట్ల తమ అభ్యర్థులను బరిలో దించుతున్నట్లు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ప్రకటించారు. ఢిల్లీలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని వార్డులో తమ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వెల్లడించారు. ఓవైసి పలు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఎవరూ పట్టించుకోని, అభివృద్ధికి నోచుకోని వార్డుల్లో తమ అభ్యర్థులతో పోటీ చేయిస్తున్నామని తెలిపారు. గుజరాత్ వెళ్లండి, లేకపోతే ఢిల్లీలోని సీలంపూర్ వెళ్లండి... అక్కడ అభివృద్ధి కాదు కదా, కనీసం పాఠశాలలు కూడా నిర్మించలేదు. పారిశుద్ధం అంతకన్నా లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఓవైసి ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌పై విమర్శలు చేశారు. కేజ్రీవాల్ చోటా రీచార్జ్' లాంటివాడని ఎద్దేవా చేశారు. గతంలో ఇక్కడ జరిగిన తబ్లిగి జమాత్ కార్యక్రమాన్ని కేజ్రీవాల్ తప్పుబట్టాడని, తబ్లిగి జమాత్ వల్లే కోవిడ్ వ్యాపించిందని కేజ్రీవాల్ అపనింద మోపాడని ఆరోపించారు.

## రైతు పంట రుణాలను మాఫీ చేయాలి

జక్కలి ఐలయ్య యాదవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** రైతు పంట రుణాలను లక్ష రూపాయల వరకు మాఫీ చేస్తామని సిఎం కెసిఆర్ చెప్పి నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు చేయలేదని తెలుగు దేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ప్రభుత్వ హామీ మేరకు బ్యాంకుల్లో లక్ష రూపాయల వరకు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ నిధులు విడుదల చేసి మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల వరకు ఉన్న రైతు పంట రుణాలు మాఫీ చేస్తామని టిఆర్ఎస్ హామీ ఇచ్చింది. ఈ మేరకు రూ.36.68లక్షల మంది రైతులకు 19,198.38 కోట్ల రూపాయలు మాఫీ చేయాల్సి ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని గుర్తు చేశారు. ఇప్పటి వరకు రుణమాఫీ కోసం 1148.38 కోట్లు విడుదల చేసి ఐదు లక్షల 66వేల మంది రైతు రుణాల మాఫీ చేసి మిగతా వారిని విస్మరించారని ఆరోపించారు.

## నేడు నల్లగొండ జిల్లాకు సిఎం కెసిఆర్

యాదాద్రి విద్యుత్ కేంద్ర నిర్మాణ పనుల పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 27:** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణ పనులను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనకు జెన్‌కో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సిఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, సిఎస్ కూడా వచ్చే అవకాశం ఉండటంతో, ప్లాంటు ఆవరణలో రెండు హెలీప్యాడ్లు సిద్ధం చేస్తున్నారు. హెలీప్యాడ్ పనులను, ముఖ్యమంత్రి పరిశీలించనున్న ప్లాంటు పరిసరాలను మిర్యాలగూడ ఆర్డీవో చెన్నయ్య, డిఎస్పీ వెంకటేశ్వర్‌రావులు జెన్‌కో అధికారులతో కలిసి పరిశీలించారు. దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు వచ్చే ఏడాది సెప్టెంబర్ నుంచి రాష్ట్రానికి వెలుగులు పంచనుంది. దేశంలో ప్రభుత్వ రంగంలో నిర్మిస్తున్న అతి పెద్ద థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ఇది మొదటిది. ఒకే స్థలంలో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో దీన్ని నిర్మిస్తున్నారు. సోమవారం ముఖ్యమంత్రి పరిశీలించనున్న నేపథ్యంలో అధికారుల హడావుడి నెలకొంది. ఈ కేంద్రం నిర్మాణ పనుల టెండరును భెల్ సంస్థ దక్కించుకుంది. మొత్తం రూ.29,992 కోట్ల నిర్మాణ అంచనా వ్యయంతో చేపట్టిన ఈ కేంద్రంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యంతో మొత్తం 5 ప్లాంట్లు ఉన్నాయి. మొదటి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తిని 2023 సెప్టెంబర్ కల్లా ప్రారంభిస్తామని జెన్‌కో తాజాగా వెల్లడించింది. ఇదే ఏడాది డిసెంబరుకల్లా రెండో ప్లాంటు, 2024లో 3,4 ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించి రాష్ట్రానికి సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. కేంద్రం మొత్తం నిర్మాణంలో ఇప్పటికే 61.5 శాతం పనులు పూర్తయ్యాయి. ఒకటీ, రెండు ప్లాంట్లలో ఇంకా ఎక్కువ శాతం జరిగాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూడో థర్మల్ విద్యుత్ కేంద్రం ఇది. దీని నిర్మాణాన్ని సిఎం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇది పూర్తయితే రాష్ట్ర అవసరాలకు కరెంట్ కొరత ఉండదని ప్రభుత్వ అంచనా.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**హైదరాబాద్ (కుషాయిగూడ), నవంబరు 27, ప్రభాతవార్త:** రోడ్డుప్రమాదంలో యువకుడు మృతి చెందిన సం ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైజవాన్ కాలనీ మారుతి నగర్‌లో నివాసముండే దంతులూరి గోపాలకృష్ణరాజు రెండో కుమారుడు దంతులూరి అభి సాయి రామరాజు (22) ఈనెల 26న ఇంట్లో నుండి మోటారుబైక్‌పై బయటకు వెళ్లి ఇంటికి ఆలస్యంగా వస్తానని చెప్పాడు. అలా వెళ్లిన సాయిరామరాజు రోడ్డుప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఇసిఐఎల్ నుండి రాధిక వైపు సిద్దిపేటకు చెందిన తన స్నేహితుడు రమేష్‌తో కలిసి వస్తుండగా కమలానగర్ వద్ద వాహనం కిందపడడంతో రోడ్డు డివైడర్‌కు తగిలి తలకు తీవ్రగాయాలై మృతి చెందగా అతడి స్నేహితుడు రమేష్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చాక్లెట్ గొంతులో ఇరుక్కొని బాలుడు మృతి

**వరంగల్, నవంబరు 27, ప్రభాతవార్త:** చాక్లెట్ గొంతులో ఇరుక్కొని ఓ బాలుడు మృతి చెందిన సంఘటన వరంగల్ నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రాజస్థాన్‌కు చెందిన కంగర్‌సింగ్ బతుకుదెరువు కోసం వరంగల్ వచ్చి డాల్ఫిన్ గల్లీలో స్థిరపడ్డారు. ఎలక్ట్రికల్ దుకాణాన్ని నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు భార్య గీత, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. స్థానిక శారద పబ్లిక్ స్కూల్‌లో ముగ్గురు చిన్నారులు చదువుతున్నారు. ఇటీవల కంగర్‌సింగ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి తిరిగొచ్చారు. శనివారం పిల్లలు స్కూల్‌కు వెళ్లే క్రమంలో విదేశాల నుంచి వచ్చిన తండ్రి తీసుకొచ్చిన చాక్లెట్‌ను వారికి ఇచ్చారు. వీరిలో రెండో తరగతి చదువుతున్న కుమారుడు సందీప్ (8) స్కూల్‌కు వెళ్లి చాక్లెట్‌ను నోట్లో వేసుకున్నాడు. అది గొ ంతులో ఇరుక్కోవడంతో ఊపిరాడక కింద పడిపోయాడు. గమనించిన పాఠశాల సిబ్బంది తండ్రికి సమాచారం అందించి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. గొంతులో చాక్లెట్‌ను గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తుండగానే సందీప్ మృతి చెందాడు. బాలుడి మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## చరిత్ర కలిగిన కులం.. కురుమ కులం

● బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**వికారాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** చరిత్ర కలిగిన కులం కురుమ కులం అని, ఆ కులస్థులు అన్ని రంగాల్లో రాణించాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఆదివారం వికారాబాద్‌లో కురుమ కులస్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ముందుగా గొల్ల కురుమ కులస్థులు పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి సత్యభారతి ఫంక్షన్‌హాల్ వరకు పెద్దఎత్తున ర్యాలీ చేపట్టారు. సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఆర్.కృష్ణయ్యకు ఘనస్వాగతం పలికారు. సత్య భారతి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, కురు మలకు ధైర్యంతోపాటు నీతి నిజా యితీ కలిగి ఉంటారని పేర్కొన్నారు. కురుమ కులంలో ఎంతో మంచి దేవుళ్లు పుట్టారని, ఎంతోమంది దేవుళ్లు గొర్రెల కాపర్ల కుటుంబాల్లో పుట్టిన వారేనన్నారు.




కురుమ కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

వికారాబాద్ ప్రాం తాన్ని చూస్తే గౌరవంగా ఉంటుందని, ఇక్కడ ప్రతి ఉద్యమంలో ఈ ప్రాంతం పాత్ర ఉంటుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కురుమ కులాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు గ్రామస్థాయి నుంచి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలను కష్టపడి చదవించుకోవాలని, అధికారంతోపాటు పాలకులుగా ఎదుగాలన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ గౌరీశంకర్ మాట్లాడుతూ, కురుమ కులంలో పుట్టిన పిల్లల విషయంలో తల్లిదండ్రులు కులం సర్టిఫికేట్ విషయంలో జాగ్రత్త తీసుకోవాలన్నారు. యాదవ కులం అంటే బీసీ-డిలోకి వస్తుందని, కురుమ కులం అంటే బీసీ-బిలో చేరుతారని గుర్తుంచుకోవాలని అన్నారు. కురుమలకు కావాల్సింది ప్రస్తుతం రాయితీలు కాదని, రాజ్యాధికారం కావాలని ఆయన డిమాండ్ చేశారు. డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, 2015 నుండి మా నాన్న అయినా ఆర్. కృష్ణయ్య వెంట తిరుగు తున్నానని, గతంలో లేని ఆనందం ఇప్పుడు ప్రజల్లో ఉండే వస్తుంద న్నారు. ఆర్.కృష్ణయ్య పేదల కోసం పోరాటం చేస్తున్నారని, బీసీలకు రాజ్యాధికారం కావాలనే కోరుకు న్నారని అన్నారు. వ్యాపారవేత్త శంకర్ కురుమ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రాజకీయంగా మాత్రమే ఎదుగాలని కోరుకుంటున్నారని, ముందుగా వ్యాపారపరంగా ఎదిగితే రాజకీయం అదే మన వద్దకు వస్తుందని అభిప్రా యపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్తయ్య, కురుమ కుల సంఘం నాయకులు జర్క కృష్ణ, నీర్ల నర్సింహా, మాజీ ఎంపీపీ రాములు, కౌన్సిలర్ బొండల సువర్ణ అశోక్, బొండల శ్రీనివాస్, కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడు కృష్ణ. రాజమలయ్య, శివప్రసాద్, రాజేష్, నర్సిములు, గోపాల్, మల్లేశ్, ప్రభాకర్, సాయినాథ్, మంజుల, బీఆర్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్‌లో తాండూరుకు చెందిన వైద్య విద్యార్థి మృతి

మిస్సోరి సరస్సులో మునక



**తాండూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** యునైటేడ్ స్టేట్స్ మిస్సోరిలో తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన వైద్య విద్యార్థి మృతి చెందాడు. మిత్రుడితో కలిసి సరస్సులోకి వెళ్లిన ఇద్దరు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి కన్నుమూశారు. ప్రమాదంలో అక్కడి పోలీసులు తాండూరుకు చెందిన విద్యార్థి మృతదేహాన్ని గుర్తించగా మరో విద్యార్థి అచూకీ లభించలేదని తెలిసింది. ఇందుకు సంబంధించిన వివరాలు.. తాండూరు పట్టణంలోని అపెక్స్ హాస్పిటల్ యజమాని వెంకటేశం, జ్యోతిలకు విక్రమ్, శివదత్త(25) ఇద్దరు కుమారులు. విక్రమ్ ప్రవేట్ ఉద్యోగం చేస్తుండగా.. శివదత్త యూఎస్‌లోని మిస్సోరిలో ఉంటూ వైద్య విద్య (ఎంఎస్ డెంటల్) కోసం గత జనవరిలో మిస్సోరి స్టేట్‌కు వెళ్లాడు. మిస్సోరిలోని సెయింట్ లూయిస్ యూనివర్శిటిలో(ఎస్ఎల్‌యూ) డెంటల్ కోర్సు చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం శివదత్త అతని స్నేహితుడితో కలిసి మిస్సోరిలోని ఓజార్క్ సరస్సు(లేక్) వద్దకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు ఇద్దరు నీటిలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న అక్కడి పెట్రోలింగ్ పోలీసులు సరస్సులో నుండి శివదత్త మృతదేహాన్ని వెలికితీశారు. శివదత్త మృతి చెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. శివదత్త మృతదేహాన్ని త్వరగా అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రాలకు పూర్తి అధికారాలు ఇవ్వకుండా కేంద్రం పెత్తనం

● సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 27, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రా లకు కేంద్రం పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని, నేడు రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వకుండా కేంద్రం పెత్తనం సాగించాలని చూడడం వివాదాలకు దారితీస్తుందని సిపిఎం జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యుడు సీతారాం ఏచూరి అన్నారు. గచ్చిబౌలిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ది ఐడియా ఆఫ్ ఇండియా' పేరుతో టెక్కీలతో నిర్వహించిన సమావేశానికి సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం తాము అధికారంలో లేని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను లొంగ దీసుకునేందుకు సిబిఐ, ఐటి, ఇడి వంటి సంస్థలను ఉపయోగించుకోవడం దురదృష్టమన్నారు.

విపక్షాలు అధికారంలో ఉన్న పలు రాష్ట్రాల్లో గవర్నర్లు సైతం ప్రభుత్వ పాలనలో జోక్యం చేసుకొని స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మన దేశం ప్రజాస్వామ్య దేశమని, పౌరుల హక్కుల కోసం పటిష్ట చట్టాలను మన రాజ్యాంగం రూపొందించిందన్నారు. కానీ స్వార్థ ప్రయోజనాల కోసం కులం, మతం పేరుతో ప్రజలను విభజిస్తున్నారని అన్నారు. నేడు అధికారంలో ఉన్న బిజెపి పాలిత రాష్ట్రాల్లో లవ్ జీహాద్, గో రక్షణ అంటూ కొత్త చట్టాలను తీసుకువస్తున్నారన్నారు.

నేడు బిజెపి పాలిత రాష్ట్రాల్లో మతాంతర వివాహాలు అసాధ్యంగా మారాయన్నారు. కులం, మతంతో మను షులను విభజించకుండా సమానత్వంతో చూడాల్సిన అవసరం ఉందన్నారు. నేడు దేశంలో మెజారిటీ వర్గాలను జాతీయ వాదులుగా ప్రచారంచేసి మైనారి టీలను జాతీయవాదం పేరుతో టార్గెట్ చేస్తున్నారని అన్నారు. దీని ద్వారా మన దేశానికి శత్రువులను బయటి నుంచి కాకుండా దేశం లోపలనే తయారు చేసుకుంటున్నారని అన్నారు. స్వాతంత్ర్యం దేశ ప్రజలందరికి సమానత్వ హక్కులను ఇవ్వాలన్నారు. తన స్నేహితుల్లో చాలా వరకు ముస్లింలు ఉన్నారని, ఎంతోమంది ఆంగ్లో ఇండియన్‌లు ఉన్నారన్నారు. తాను హైదరాబాద్, ఢిల్లీలో చదువుకున్నానని, తన భార్య తల్లిదండ్రులు ఒకరు హిందూ, మరొకరు ముస్లిం అన్నారు. తనకు దేశంలోని అన్ని మతాలు, అన్ని వర్గాలతో అనుబంధం ఉందని, కానీ నా గుర్తింపు ఇండియన్ అని అన్నారు. మనం ఏ మతాన్ని ఆచరించినా, ఇతర మతాలను కించపర్చనప్పుడే డెమొక్రసీ సాధ్యం అన్నారు. నేటి టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం సాధ్యపడుతుందన్నారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఓ ఎన్నికల ప్రచారంలో పాల్గొని దేవ భూమిలో కమ్యూనిస్టులు ఏ విధంగా గెలుస్తున్నారని ఆశ్చర్య పోయాడన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి

నేడు అమృత్‌కాల్ అని అంటున్నారని, అమృతం సముద్ర మథనంతో ఉద్భవించిందని, అదే సమయంలో విషం సైతం ఉద్భవించిందన్నారు. మొదట అమృతాన్ని రాక్షసులు తీసుకుంటే దేవతలు ఎన్నో ప్రయాసలతో అమృతాన్ని చేజిక్కించుకున్నారన్నారు.

నేడు అదే విధంగా మోడీ, యోగీలు అమృతాన్ని నాటి రాక్షసుల మాదిరిగా చేజిక్కించుకున్నారని, వారి నుంచి అమృతాన్ని తిరిగి తీసుకోని, దేశ ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు.

# నిండా ముంచిన నకిలీలు

## పూత, కాపు లేని చేలు
## మిరప, పత్తి విత్తన దందా
## భారీగా నష్టపోయిన రైతాంగం

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ విత్తనాలు రైతులను నిలువునా ముంచాయి. నకిలీ, నాసి రకం విత్తనాల కారణంగా ప్రధానంగా పత్తి, మిరప, కూరగాయల పంటలు దెబ్బ తిన్నాయి. దీంతో వానాకాలం సాగుకు సంబంధించి దిగుబడులు తగ్గగా, మరికొన్ని చోట్ల పండక రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. మార్కెట్‌లో విక్రయించే మిర్చి, పత్తి తదితర విత్తనాలను దుకాణదారుల మాటలు నమ్మి పలువురు రైతులు విత్తనాలను కొనుగోలు చేశారు. తీరా అవి దిగుబడులు రాక పోవడంతో నకిలీ, నాసి రకానికి చెందినవిగా రైతులు ఆందోళన చెందుతున్నారు. దళారులు, కంపెనీల ప్రతినిధులు, విత్తన షాపులు ఈ మొత్తం వ్యవహారానికి మూల కారణమవుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పనికిరాని, తక్కువ నాణ్యత కలిగిన, నకిలీ విత్తనాలకు రంగులు అద్ది ఆకర్షణీయంగా ప్యాకింగ్ చేసి వాటితో మంచి లాభాలు వస్తాయని ఆశ చూపి రైతులకు విక్రయిస్తున్నారు. నాసి రకం విత్తనాలను సేకరించిన సీడ్ ఆర్గనైజర్లు, కొన్ని కంపెనీలు ప్రముఖ లోగోలను ప్యాకెట్లపై ముద్రించి వాటిని రైతులకు అమ్మినట్లు తెలిసింది. ఈ విధంగా రాష్ట్రంలోని వికారాబాద్‌జిల్లాలో పలువురు రైతులు నకిలీ పత్తి విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. విక్టర్ బిజి 2 పత్తి విత్తనాలు వాడమంటూ కొన్ని ఫర్టిలైజర్ షాపులు ప్రోత్స హించినట్లు చెబుతున్నారు. అయితే ఐదు నెలలుగా పత్తి పంట చేతికి రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చేలు ఏపుగా పెరిగినా పూత, కాత ఆశించిన స్థాయిలో రాలేదని రైతులు కన్నీటి పర్యాంత మవుతున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అదను చూపి అధిక దిగుబడుల ఆశ చూపి అక్ర మార్కులు నకిలీ విత్తనాలను విక్రయించడంతో రైతులు భారీగా నష్ట పోయారు. అలాగే నాణ్యత ప్రమాణాలు లేని పత్తి విత్తనాలను గుట్టు చప్పుడు కాకుండా విక్ర యించడంతో గద్వాల, మహబూబ్‌నగర్, నారాయ ణ్‌పేట్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, సిద్దిపేట్ తది తర జిల్లాల్లో పెద్ద ఎత్తున నకిలీ పత్తి విత్తనాలతో రైతు లు నష్టపోయారు. అదేవిధంగా నకిలీ మిరప విత్తనాలు రైతుల్ని దెబ్బతీశాయి. నకిలీ విత్తనాలతో ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లో మిరప దెబ్బతి న్నాయని చెబుతున్నారు. మిరప మొక్కలు ఏపుగా ఎదిగినా పూత లేకపోవడంతో రైతులు భారీగా నష్టపో యారు. వ్యాపారుల మాటలు నమ్మి మిర్చి విత్తనాలు కొనుగోలు చేస్తే తమను నిలువునా ముంచారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, నల్లగొండ వంటి జిల్లాలో నకిలీ మిర్చి విత్తనాలు నిండాముంచడంతో పలు వురు రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టు మిట్టాడు తున్నారు. ప్రతీ ఏటా నకిలీ విత్తనాలు జోరుగా చెలామణీ అవుతున్నాయని తెలిసినా ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడంతో తీవ్రంగా నష్ట పోయినట్లు పలువురు వాపోతున్నారు. లక్షల రూపాయల మేర పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్ట పోయామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నకిలీ విత్తనాలతో సాగుచేసిన రైతులు ఎకరానికి 60 వేల రూపాయల చొప్పున నష్టపోయారు. ఎన్నో ఆశలతో పంట సాగు చేసిన రైతులు చేసేదిలేక మిరప పంటను ఇప్పటికే తొలగించారు. విత్తన ఏజెంట్ల వద్ద, మరి కొందరు రైతులు నర్సరీల నుంచి మిరపనారు తెచ్చి నాటారు. నాట్లు వేసి నెలల తరబడి కావడంతో చేలు ఏపుగా పెరిగినా, ఇప్పటి వరకూ పూత లేకపోవడంతో మోసపోయామని వాపోతున్నారు. నల్లగొండజిల్లాలో పలు ప్రాంతాల్లో ఈ ఏడాది రైతులు సీఎస్ 333 మిర్చి రకాన్ని సాగు చేశారు. విత్తనాలు నాసి రకం కావడంతో పంట లోని ఆకులు ముడతబారి, కాయ ముడుచుకొని పోవడంతోపాటు, తోటలకు పూర్తి స్థాయిలో వైరస్ సోకింది. ఖమ్మంలో రైతులు ఒకకంపెనీ మిర్చివిత్తనాలను వైరాలోని డీలర్ వద్ద కొనుగోలుచేశారు. ఎకరానికి 50 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, చెప్పడంతో రైతులు వాటిని కొనుగోలు చేశారు.

ఎదుగుదల బాగానే ఉందని, పూత, కాయ దశకు వచ్చేటప్పటికి వైరస్ సోకి పంట పూర్తిగా ముడుచుకొని పోయి కాయలు గిడసబారి పోయాయని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు.

## హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో జియో ట్యాగ్ అటెండెన్స్
### మొబైల్ యాప్‌తో బోధన, బోధనేతర సిబ్బందికి హాజరు
### అన్ని ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ స్కూల్స్ అమలు
### ఉత్తర్వులిచ్చిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోని ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్ స్కూల్స్‌లో జీయో ట్యాగ్ అటెండెన్స్‌ను అమలు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య డైరక్టర్ ఈ నెల 25న జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోఇ వివో ప్రొఫెషనల్ సర్వీసెస్ ప్రైవేట్‌లిమిటెడ్ సంస్థకు జియో ట్యాగ్ అటెండెన్స్‌కు సంబంధించిన వర్క్ ఆర్డర్ ఇచ్చినట్టు ప్రొసిడింగ్స్‌లో డైరక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మొబైల్ యాప్ ద్వారా ఈ మూడు జిల్లాల్లోని బోధన, బోధనేతర సిబ్బంది హాజరును తీసుకోవాలని.. అందుకు జిల్లా విద్యాశాఖాధికారు(డీఈవో)లు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఎంఈవోలకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొసిడింగ్స్‌లో పేర్కొన్నారు. సిబ్బంది టైమ్ ఇన్, ఔట్ రెండు ఇందులో నమోదు చేయాలన్నారు. ఆఫ్‌లైన్‌తోపాటు.. ఆన్‌లైన్‌లోనూ అటెండెన్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఎవరైతే అడ్మిన్‌లుగా ఉంటారో వారు పూర్తి వివరాలను పరిశీలించడానికి అవకాశం ఉంటుంది.

## సరళతర పారిశ్రామిక విధానంతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ సంస్థలు
### ప్రభుత్వ ప్రోత్సాహకాలతో ముందుకొస్తున్న యువ పారిశ్రామిక వేత్తలు
### ఉత్తరాఖండ్ ఆర్‌టిఐ చీఫ్ కమిషనర్ అనిల్ చంద్ర పునీత్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** సరళతరమైన పారిశ్రామిక విధానాలతోపాటు మౌలిక సదుపాయాలను కల్పించడంతో హైదరాబాద్‌కు అనేక జాతీయ, అంతర్జాతీయ వ్యాపార, వాణిజ్య సంస్థలు అడుగుపెడుతున్నాయని ఉత్తరాఖండ్ సమాచార కమిషన్(ఆర్‌టీఐ) ప్రధాన కమిషనర్ అనిల్ చంద్ర పునీత్ అన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పాలసీలు, ప్రోత్సా హకాల ద్వారాఅనేక మంది యువ పారిశ్రామికవేత్తలు పరిశ్రమలను పెట్టడానికి ముందుకొస్తున్నారని అన్నారు. ఇది దేశ, రాష్ట్ర భవిష్యత్‌కు మంచి పరిణామం అన్నారు. హైదరాబాద్‌లో యువ పారిశ్రామికవేత్త ఏర్పాటు చేసిన శ్రీను టెక్నాలజీ మొదటి వార్షికోత్స వంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతోపాటు ఆంధ్రప్రదేశ్ మాజీ అదనపు ప్రధాన కార్యదర్శి ఏఆర్ సుకుమార్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం కోదండరామ్ పాల్గొన్నారు. శ్రీనుటెక్నాలజీ ఎండీ చిల్కా కావ్యశ్రీతోపాటు డాక్టర్ మోహన్‌కృష్ణ, సదాశివరెడ్డి, కెఇ హరిబాబు, జమాల్, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ చంద్ర పునీత్ మాట్లాడుతూ 2030లో భారత దేశం ప్రపంచంలోనే 3వ ఆర్థిక దేశంగా.. 2050లో రెండవ అతిపెద్ద ఆర్థిక దేశంగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పాలసీలు, ప్రోత్స హకాలతో ఎంతో మంది యువ పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ముందుకు వస్తున్నారని.. ఇది దేశ భవిష్యత్‌కు ఎంతో మంచి పరిణామం అన్నారు. గతంలో వైర్‌లెస్ పద్ధతిలోనే మాట్లాడుకునే వారమని.. కానీ ప్రస్తుతం సాంకేతిక రంగం కొత్త పుంతల తొక్కుతోందన్నారు. వినియోగదారులకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు, ఉత్తమ ఉత్పత్తులు, సేవలను అందించే ఏ సంస్థనైనా పదికాలాలపాటు నిలబడుతుందన్నారు. టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం కోదండరామ్ మాట్లాడుతూ రాబోయే రోజులు ఎలక్ట్రానిక్స్ డివైస్ ద్వారా వచ్చే సమాచారంపైన ఆధార పడి ఉంటుందని రకరకాల సమాచారమే మన జీవితాన్ని నియంత్రిస్తుందని, ఆ సమాచారం అంత కీలకంగా ఉండబోతుందని అన్నారు. డిజిటల్ ప్రపంచం తెలియకపోతే చిన్న చిన్న వస్తువులను అమ్ముకోవడం కాదన్నారు. ఉత్పత్తుల విక్రయాల నుంచి మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవడం సాధ్యం కాదని తెలిపారు.

## 30లక్షల మంది వలస

≫ పునరుద్ఘాటించారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనుల సమీక్ష, దానితో పాటు నిజామా బాద్ నగరంలో మౌలికవసతులను మరింత మెరుగు పరచడం, ప్రజలకు సౌకర్యవంతంగా అన్ని రంగాలను అభివృద్ధి పరిచి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడం అనే అంశాలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రగతి భవన్‌లో ఆదివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ...' నేడు రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు నిరంతర ప్రక్రియగా కొనసాగాల్సిన అవసరమున్నది. తెలంగాణలో పెరుగుతున్న ఆర్థిక వనరులు, సంపదకు అనుగుణంగా ప్రజావసరాలు పెరుగుతున్నాయి. అందుకు అనుగుణంగా ప్రజలకు అందాల్సిన నాణ్యమైన సౌకర్యాల కోసం అందరం కలిసి పని చేయాలి. ఉమ్మడి పాలనలో కనీస వసతులు లేని సందర్భాల్లోంచి నేడు అన్ని రంగాల్లో గుణాత్మకాభివృద్ధిని తెలంగాణ సాధించింది. వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, విద్య, వైద్యం తదితర మౌలిక రంగాల్లో నాణ్యమైన వసతులు ప్రజల అనుభవంలోకి వచ్చినయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గుణాత్మకంగా ప్రగతిని సాధించింది. తదనుగుణంగా ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగింది. తెలంగాణ సమాజంలో అన్ని వర్గాలు నేడు ఆర్థికంగా బలపడుతున్నాయి. తెలంగాణ సాధిస్తున్న అభివృద్ధి ద్వారానే... ఇవన్నీ సాధ్యమైతున్నయి, తద్వారా ప్రభుత్వాల నుంచి మరింత నాణ్యమైన సేవలను ప్రజలు ఆశిస్తున్నారు. వారికి మరింత నాణ్యమైన ఉత్తమమైన సేవలను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారుల మీదనే ఉన్నది' అని సిఎం కెసిఆర్ అన్నారు.

పౌర సౌకర్యాల పెంపు కోసం రోజు రోజుకూ డిమాండ్ పెరుగుతుందంటే, మన ప్రభుత్వం మీద ప్రజలకు పెరిగిన విశ్వాసమే అందుకు కారణమని సిఎం అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిరంతర శ్రమతో నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నదని ఉద్యోగులతో సిఎం అన్నారు.' వొకనాడు ప్రజాదరణకు నోచుకొని ప్రభుత్వ దవాఖానలు తదితర ప్రభుత్వ వ్యవస్థలు నేడు అత్యంత ప్రజాదరణతో రద్దీగా వుంటున్నాయి. వొకనాడు తెలంగాణ నుంచి బయటకు పోయిన వలసలు రివర్స్ యినయి. దాదాపు 30 లక్షల మంది పక్క రాష్ట్రాల నుంచి తెలంగాణకు వలసవచ్చి బతుకుతున్న పరిస్థితి వున్నది. స్వరాష్ట్రంలో రాబడులు పెరిగి ఆర్థిక వనరులు పెరిగినాయి. పరిపాలనా సంస్కరణలతో గడప గడపకూ పాలనను తీసుకుపోతున్నం. ప్రభుత్వం కృషితో అభివృద్ధిని సాధిస్తున్న తెలంగాణలో అన్ని శాఖల్లో పని పరిమాణం పెరిగింది. పెరిగిన అభివృద్ధిని ప్రజా ఆకాంక్షలను అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ యంత్రాంగం తమ కర్తవ్య నిర్వహణను తీర్చిదిద్దుకోవాలి. పెరిగిన అభివృద్ధికి సమాన స్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం పని చేయాల్సి వుంటుంది' అని సిఎం స్పష్టం చేశారు.

ప్రజల ప్రాథమిక అవసరాలను నిత్యావసరాలను ఎంత గొప్పగా తీర్చగలమనేదే ప్రభుత్వ ఉద్యోగికి ప్రధాన కర్తవ్యం కావాలని సిఎం కెసిఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన నాటికి ఉమ్మడి పాలనలో శిథిలమై వున్న అన్ని రంగాలను తీర్చిదిద్ది నేడు వాటిని వొక ట్రాక్ మీదకు తీసుకురాగలిగామన్న సిఎం... ప్రారంభ దశలో ఉన్న ఆందోళన ఇప్పుడు అక్కరలేదన్నారు. అన్ని రంగాలు వాటంతట అవి పనిచేసుకుంటూ పోయే స్థితికి తెచ్చుకున్నామన్నారు. గతంలో వానాకాలం రెండు, మూడు నెలలు మాత్రమే వుంటుండే, నేడు ఆ పరిస్థితి మారిపోయింది. నిత్యం వానలతో నిర్మాణాత్మక పనుల నిడివి కూడా తగ్గింది, వర్షాలు లేని ఆరేడు నెల్ల కాలంలోనే మనం అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు అనుగుణంగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన పరిస్థితిని ప్రభుత్వ యంత్రాంగం అర్థం చేసుకోవాల్సి ఉన్నది' అని తెలిపారు.' రోటీన్‌గా అందరూ పనిచేస్తరు కానీ మరింత గొప్పగా ఎట్లా పనిచేయాలనేదే ముఖ్యం. నిన్నటి కన్నా రేపు ఎంత మెరుగ్గా పని చేయగలమని ప్రతి రోజు ఆలోచించాలె. వొక పనిని ఎంత శాస్త్రీయంగా జీవించి, రసించి, లోచించి చేస్తున్న ం అనేదే ముఖ్యం. అప్పుడే ఉన్నతంగా ఎదుగగలం. మూస దోరణులను సాంప్రదాయ పద్ధతులలో కాకుండా వినూత్న పద్ధతుల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు మార్గాలు అన్వేషించాలి. అందుకు ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో కలిసి పని చేయాల్సి ఉంటుంది' అని సిఎం అధికారులకు వివరించారు.

**మున్సిపల్ శాఖ కృషిని వివరించిన కెటిఆర్**

రాష్ట్రంలో మున్సిపల్ శాఖ చేపట్టిన అభివృద్ధి పనులను ఆ శాఖ మంత్రి కెటిఆర్ సిఎంకు వివరించారు. దేశంలోనే ఆదర్శవంతవమైన పట్టణాలను తీర్చిదిద్దడంలో మున్సిపల్‌శాఖ కృషిని వివరించారు. ఈసమీక్షా సమావేశంలో మంత్రులు కెటిఆర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, వెంకట్రామిరెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బిగ్గాల గణేశ్, జీవన్‌రెడ్డి, రోహిత్‌రెడ్డి, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, డైరెక్టర్ సత్యనారాయణ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అవినీతి, వైఫల్యాలపై పోరాటం
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ

**హైదరాబాద్, నవంబరు 27 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర సోమవారం నుంచి ప్రారంభం కానుంది. నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గం భైంసా నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సారి మొత్తం 5 జిల్లాలు, 3 పార్లమెంటు నియయోజకవర్గాలు, 8 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా సాగే పాదయాత్ర కరీంనగర్‌లో ముగియనుంది. ఈనెల 28న బండి సంజయ్‌కుమార్ నిర్మల్ నియోజకవర్గంలోని ఆడెల్లి పోచమ్మ తల్లి ఆలయ్యాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భైంసా వెళతారు. భైంసా పట్టణంలోని వై జంక్షన్ పర్టి బైపాస్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభలో నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అనంతరం అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. తొలిరోజు 6.3 కిలోమీటర్లు నడిచి ముథోల్ నియోజకవర్గంలోని గుండగామ్ సమీపంలో బస చేయనున్నారు. మొదటి నాలుగు విడతలు విజయవంతంగా పూర్తిచేసుకున్న బండి సంజయ్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూ...



**ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం, సిట్ ఏర్పాటు మీ జాతీయ నాయత్వానికి నోటీసులు ద్వారా కెసిఆర్ మీ పార్టీని బాగా కలవరపెడుతున్నాడు? అందుకే మీ పార్టీ ఐటి దాడులు చేయిస్తుందా?**

సిఎం కెసిఆర్‌ని కలవరపెడుతున్నది తన కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఒకవైపు లిక్కర్ కేసు, మరోవైపు డ్రగ్స్ కేసు, అవినీతి కేసు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, వీటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి కెసిఆర్ కొత్త స్టంట్ చేస్తున్నాడు. కెసిఆర్ అందరి ఫోన్‌లు వింటున్నాడు. ఈ లెక్కన కెసిఆర్ కొడుకు, బిడ్డ ఫోన్‌లు కూడా విని ఉంటాడు. తన ఇంట్లో తనకు వ్యతిరేకంగా కుంపటి మొదలైందని గ్రహించి మొదట వారినే టార్గెట్ చేశాడన్నారు. కెసిఆర్‌ది ఎప్పుడు సెల్ప్ ఎజెండా, తన అజెండాలో తానుతప్ప తన కుటుంబ సభ్యులకు చోటు ఇవ్వడు. ఎక్కడ అవినీతి జరిగినా అక్కడికి ఐటి వస్తుంది.

**మునుగోడు ఓటమి తరువాత బిజెపి స్పీడు తగ్గినట్లు కనిపిస్తుంది? మునుగోడు సెమీ ఫైనల్స్‌లో మీ పార్టీ కోల్పోయిన ఫాం తిరిగి పొందేందుకు మళ్లీ పాదయాత్ర మొదలు పెట్టినట్లు ఉన్నారు?**

మీ ఆలోచన తప్పు. ఎందుకంటే మునుగోడు ఎన్నికలు తెలంగాణ సెమి ఫైన్స్. ఆ సెమి ఫైనల్స్‌లో ప్రజా మద్దతుతో తెలిచి ఫైనల్‌కు చేరుకున్నాం. రాబోయే సార్వత్రిక ఎన్నికలనే ఫైన్ మ్యాచ్‌లో టిఆర్ఎస్‌తో తలపడేదిబిజెపి మాత్రమేనని తేలిపోయింది. ఇక బిజెపి కార్యకర్తలు ఫాం కోల్పోవడమనేది ఉండదు. ఎప్పుడు ఫీల్డ్‌లో మేమంతా ఫుల్ ఫాంలో ఉండే వాళ్లమే. నిజం చెప్పాలంటే ఫాం కోల్పోయింది కెసిఆరే. ఎందుకంటే టిఆర్ఎస్ నాయకుల మీద నమ్మకం లేమునుగోడు ఎన్నికలలో పక్క పార్టీలతో కుమ్మక్కు అయ్యాడు. అయినా చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు అయింది. మా పాదయాత్ర తెలంగాణ ప్రజల సంగ్రామ యాత్ర. ప్రజల పక్షాన అహంకార టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే యాత్ర, సంగ్రామ యాత్ర ముఖ్య ఉద్దేశ్యం. సిఎం కెసిఆర్‌కి ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని గుర్తు చేయడం, డబుల్ ఇంజన్ సర్కారును తీసుకురావడం, అందుకోసం కుటుంబ పాలనకు చరమ గీతం పాడి పేదల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగుతుంది.

**బిఎల్ సంతోష్‌కి నోటీసులు ఇచ్చినందుకు మీరు తీవ్ర భావోద్వేగం గురి అయినట్లు ఉన్నారు? కెసిఆర్ చేతిలో ఓటమిని అంగీకరించారని అర్థం చేసుకోవచ్చా?**

భావోద్వేగం కాదు, కెసిఆర్ దిగజారుడు రాజకీయాలపై పట్టరాని ఆక్రోశం, మా పార్టీలో సీనియర్స్ ఎంతోమంది రాజకీయ నాయకులను చూశాం. ప్రత్యర్థిదాడులను చూశాం. కానీ కెసిఆర్ లాంటి దిగజారుడు రాజకీయ నాయకుడిని చూడలేదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దేశ ప్రజల ముందు అవహేళన చేస్తున్నాడు. ఇదితలుచుకుని తెలంగాణబిడ్డగా ఆవేశానికి లోన య్యాను. కెసిఆర్‌కి ప్రజాస్వామ్యబద్దంగా సమాధానం చెప్పాలని సిద్ధమయ్యాం.

**సిఎం కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చి జాతీయ స్థాయిలో బిజెపిపై పోరాటం చేస్తామంటున్నారు? జాతీయ రాజకీయాల్లో బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షం కాబోతుందంటున్నారు మీరేమంటారు?**

టిఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడో విఆర్ఎస్ ఇచ్చారు. వెంటిలేటర్‌పై కెసిఆర్ ప్రభుత్వం నడుస్తుంది. కార్ స్టీరింగ్ కోసం కెసిఆర్ అంత:పురంలో గూడుపుఠాని మొదలైంది. కార్లో ఉన్న నాయకులు ఎవరూ కంఫర్టుగా లేరు. అందుకే తన కుటుంబం నుంచి తనసిఎం కుర్చీ కాపాడుకోవడానికి బిఆర్ఎస్ అనే కొత్త కహాని స్టార్ట్ చేశారు. తెలంగాణలో గల్లీలో కష్టాలు పట్టించుకోనోడు ఢిల్లీలో వెళ్లిం సాధించేదేముంది? అట్లాండప్పుడు బిఆర్ఎస్‌తో మాకు ఎలా పోటీ అవుతుంది.

**మీ 5వ విడత పాదయాత్ర ద్వారా మీరు తెలంగాణ ప్రజలు ఏమి చెప్పాలని అనుకుంటున్నారు?**

తెలంగాణ ప్రజలు వారి సమస్యలను, ఇబ్బందులను ప్రభుత్వానికి చెప్పుకునే అవకాశం లేని గడీల పాలన తెలంగాణలో ఉంది. వారికి మద్దతుగా భరోసా కల్పించడమే మాపాదయాత్ర లక్ష్యం. కెసిఆర్ అసంబద్ధ, ఏకపక్ష నిర్ణయాలతో తెలంగాణప్రజల నష్టాలను వివరిస్తాం. ప్రజల పక్షాన టిఆర్ఎస్ అవినీతి, వైఫల్యాలపై పోరాటంచేస్తాం. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన విషయాల్లో టిఆర్ఎస్ అశ్రద్దని, ఉచిత విద్య, ఉచిత వైద్యం, అర్హులకు పక్కా ఇళ్లు మొదలైన మా విధానాలను ప్రజలకు వివరిస్తాం.

## కొవిడ్ ఆంక్షలపై చైనాలో నిరసనలు
### ఆందోళనకారులపైకి పెప్పర్ స్ప్రే, భాష్పవాయువు ప్రయోగం



**బీజింగ్, నవంబరు 27 :** చైనా అనుసరిస్తున్న జీరో కొవిడ్ విధానం పట్ల ఆ దేశంలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. షాంఘైలో శనివారం రాత్రి వందలమంది రహదారులపైకి వచ్చి నిరసన తెలిపారు. తమపైకి పోలీసులు పెప్పర్ స్ప్రే కొట్టారని నిరసనకారులు తెలిపారు. జిన్‌పింగ్ స్టెప్ డౌన్, సిపిసి స్టెప్‌డౌన్, అన్‌లాక్ షింజియాన్, అన్‌లాక్ చైనా అంటూ నిరసనకారులు నినాదాలిచ్చారు. షింజియాంగ్ రాష్ట్ర రాజధాని ఉరుమ్‌కీలోని ఓ భవనంలో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో చిక్కుకొని 10మంది మరణించడంతో నిరసనలు ఉధృతరూపం దాల్చాయి. పలు నగరాల్లో ఆందోళనలు జరుగుతుండగా అక్కడి కమ్యూనిస్ట్ ప్రభుత్వం పెద్ద ఎత్తున బలగాలను మోహరించి అడ్డుకుంటోంది. ఆందోళనకారులపైకి భాష్పవాయువు, పెప్పర్‌స్ప్రేలను ప్రయోగిస్తోంది. కఠిన లాక్‌డౌన్ నిబంధనల వల్లే షింజియాంగ్ అగ్ని ప్రమాదంలో పౌరులు మరణించారని ఆందోళనకారులు చెబుతున్నారు. ప్రమాదం జరిగినపుడు భవనం లోపల ఉన్నవారు బయటకు రాలేకపోయారని, దాంతో వారు శ్వాస పీల్చుకోలేక ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆందోళనకారులు తెలిపారు. ఆ ప్రమాదంలో మరణించినవారికి పలు నగరాల్లో నిరసనకారులు నివాళులర్పించారు. షింజియాంగ్‌లో దాదాపు మూడు నెలలుగా కఠిన లాక్‌డౌన్‌ను అమలు చేస్తున్నారు. కొవిడ్ నిబంధనల వల్లే అగ్ని ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు భవనంలోని వారికి వీలు కాలేదని భావిస్తున్నారు. మంటల్ని ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బందికి అడుగడుగునా ఆటంకాలు ఎదురయ్యాయని ఆందోళనకారులు తెలిపారు. కొవిడ్ ఆంక్షల్లో భాగంగా ఇళ్లకు పోలీసులు తాళాలు వేస్తున్నారని, దాంతో వారు ప్రమాదం నుంచి బయటపడే అవకాశం లేకుండా పోయిందని తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే, చైనా ప్రభుత్వం వాటిని వెంటనే సామాజిక మాధ్యమాల నుంచి తొలగిస్తోంది. చైనాలో ప్రస్తుతం రోజుకు 40 వేలకుపైగా కేసులు నమోదవుతున్నాయి. ప్రపంచంలో కరోనా కనుమరుగవుతుండగా చైనాలో తిరిగి కేసులు పెరుగుతుండటం గమనార్హం.

## కెనడాలో రోడ్డు ప్రమాదం
### హార్యానా విద్యార్థి మృతి, గుర్తించడంలో ఆలస్యం



**టొరొంటో, నవంబరు 27 :** కెనడాలో ఉన్నత విద్యాభ్యాసం కోసం వెళ్లిన ఓ భారతీయ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మరణించిన ఘటన కాస్త ఆలస్యంగా వెలుగు చూసింది. హర్యానాలోని కర్నాల్‌కు చెందిన కార్తీక్ సైనీ అనే 20 ఏళ్ల విద్యార్థి కెనడాలోని షెరిడియన్ కాలేజీలో చదువుతున్నాడు. టొరొంటో నగరంలో సైకిల్‌పై వెళ్తుండగా, రోడ్డు దాటే సమయంలో వేగంగా వస్తున్న ట్రక్కు ఢీకొట్టింది. సైకిల్‌సహా సైనీని ట్రక్కు రోడ్డుపై ఈడ్చుకుపోయింది. దాంతో, సైనీ అక్కడికక్కడే మృతి చెందాడు. గత బుధవారం సాయంత్రం4..30కి ఈ ఘటన జరిగిందని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే, స్థానిక పోలీసులు సైనీని గుర్తించడంలో ఆలస్యం జరగడంతో కుటుంబానికి వెంటనే సమాచారం ఇవ్వలేకపోయారు. సైనీ 2021 ఆగస్టులో కెనడాకు వెళ్లాడని కర్నాల్‌లోని అతని కజిన్ ప్రవీణ్‌సైనీ తెలిపారు. కార్తీక్ పార్థివ దేహాన్ని త్వరగా భారత్ పంపిస్తారని ఆశిస్తున్నామని ప్రవీణ్ అన్నారు.

## అన్నంలో చీమలు, భర్త ఆగ్రహం
## టవల్‌తో ఉరేసి చంపిన భార్య

**రూర్కెలా, నవంబరు 27 :** ఓ చిన్న కారణంతో భర్తను భార్య చంపేసిన ఉదంతం ఒడిషాలో జరిగింది. ఒడిషాలోని సుందర్‌గఢ్ జిల్లాలోని ఓ గ్రామంలో హేమంత్‌బాఘ్ అలియాస్ హేమంత్(35), సరిత(32) దంపతులు. వీరికి హేమలత(7), సౌమ్య(4) అనే ఇద్దరు కుమార్తెలున్నారు. హేమంత్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. రాత్రి ఇంటికి వచ్చిన భర్తకు సరిత భోజనం పెట్టింది. అందులో చీమలు కనిపించాయి. దాంతో, భర్త హేమంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇలాగేనా వండేది అంటూ మండిపడ్డాడు. దాంతో, కోపం పెంచుకున్న భార్య..ఎలాగైనా భర్తను చంపేయాలని నిర్ణయించుకుంది. అతడు భోజనం చేస్తుండగానే టవల్‌ను భర్త గొంతుకు గట్టిగా బిగించింది. దాంతో, అతడు ఊపిరి వదిలాడు. సరిత మామ శశిభూషణ్ ఫిర్యాదుతో పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. సరితను అరెస్ట్ చేశారు.

## భారీగా పెరిగిన ఆలు విత్తన ధర

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** బంగాళాదుంపలు (ఆలు) విత్తనాల ధర భారీగా 50 శాతం మేర పెరగడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో తెలంగాణలో ఆలు సాగు రైతులకు భారంగా పరిణమించింది. క్వింటాల్ విత్తనాలు గతంలో 2వేల రూపాయలు లోపు ఉండగా, ఈసారి 3 వేల రూపాయలకు పైగా పెరిగాయని, అయితే దళారులు మాత్రం క్వింటాలుకు 4,600 రూపాయల వరకూ వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. కాగా ఎకరం పొలం సాగుకు దాదాపు 80 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి వస్తోంది. ఎకరానికి ఏడు క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా వీటికే 25 వేల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక దుక్కి దున్నడం, ట్రాక్టర్లు, నాటడం, ఎరువులకోసం మరో 25 వేల రూపాయలు, కూలీలు, రవాణా ఖర్చులు, పురుగుమందులు, వాటి పిచికారీ వంటి వాటికి సుమారు 35 వేల రూపాయల వరకు ఖర్చుచేయాల్సి వస్తోందని చెబుతున్నారు. దీనికి తగినట్లుగా ఆలు విత్తనాల కోసం ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు వెళ్లి విత్తనాలు తీసుకురావడం ఆర్థిక భారమవుతోందని సన్న, చిన్నకారు రైతులు వాపోతున్నారు.

## పాల ధరను పెంచే ఆలోచన లేదు: అమూల్

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భవిష్యత్‌లో అమూల్ పాల ధరలను పెంచే ఆలోచన ఏదీ తమకు లేదని గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. ఈ మేరకు ఫెడరేషన్ ఎండి ఆర్ఎస్ సోఢీ ఆదివారం ఒక ప్రకటనలో తమ సంస్థ మార్కెటింగ్ చేసే అమూల్ పాలు, పాల ఉత్పత్తులు దేశ వ్యాప్తంగా విక్రయించడం జరుగుతోందని తెలిపారు. పాల సేకరణ, మేత తదితర ఇన్‌పుట్ ఖర్చులు పెరిగి ఇటీవల కాలంలో విజయ, మదర్ డెయిరీ తదితర సంస్థలు పాల ధరలను పెంచడంపై స్పందిస్తూ అమూల్ కంపెనీ మాత్రం సమీప భవిష్యత్‌లో పాల ధరల పెంపు ఉండదని స్పష్టం చేసింది. ఇంతకుముందే అమూల్ గోల్డ్ లీటర్ ధర 61 రూపాయల నుండి 63 రూపాయలకు పెంచింది. గేదె పాల ధరను 63 రూపాయల నుండి 65 రూపాయలు చేసింది, ఈ విధంగా ఈ ఏడాది అమూల్ ఆధ్వర్యంలోని గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ పాల ధరలను మూడు సార్లు పెంచగా, మదర్ డెయిరీ నాలుగు సార్లు పెంచింది.

## యాసంగిలో 40 శాతం సన్న రకం వరిసాగు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో మొత్తం వరి సాగు విస్తీర్ణంలో 40 శాతం సన్న రకాలు వేస్తే మంచిదని వ్యవసాయ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో దేశ వ్యాప్తంగా ధాన్యం ఉత్పత్త తగ్గిపోవడం, మార్కెట్‌లో బియ్యానికి డిమాండ్ ఉండటంతో తెలంగాణలో ఈ యాసంగి సీజనులో వరి సాగుకు ప్రాధాన్యం పెరిగింది. దొడ్డు రకాలతో పోలిస్తే సన్నాలకు మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగాఉంది. వానాకాలంలో పండించిన సన్నాలను క్వింటా 2వేల నుండి 2,200 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సన్నాలపై దృష్టిసారించాలని శాస్త్రవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ యాసంగిలో రాష్ట్రం మొత్తం మీద దాదా పు 50 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా వేస్తున్నారు. ఇందులో సన్న రకాలకు సంబంధించి 8 రకాల వంగడాలను సాగు చేయాలని రైతులకు సూచిస్తున్నారు. వీటిలోతెలంగాణసోనా, కూనారం-1638, వరంగల్-962, జగిత్యాల- 24423, కూనారం సన్నాలు, ఆర్ఎస్ఆర్-10754, కాటన్ దొర సన్నాలు, జగిత్యాల సాంబరకాలను ఈయాసంగి సీజనులో సాగుచేస్తే మేలని చెబుతున్నారు.

## సింగపూర్ వేదికగా 2023 ఏప్రిల్‌లో వరల్డ్ తెలంగాణ ఐటి కాన్ఫరెన్స్
### టి-హాబ్‌లో లోగో ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్27:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణ టెక్నాలజీ నిపుణులందరినీ ఒకతాటిపైకి తెచ్చేందుకు సింగపూర్ వేదికగా వరల్డ్ తెలంగాణ ఐటీ కాన్ఫరెన్స్ జరగనుంది. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్(టీటా) ఆధ్వర్యంలో 2023 ఏప్రిల్‌లో దీన్ని సంయుక్తంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు వరల్డ్ తెలంగాణ ఐటీ కాన్ఫరెన్స్ లోగోను మంత్రి కెటిఆర్ ఆదివారం టీ-హాబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. సింగపూర్ వేదికగా ప్రపంచంలోని తెలంగాణ టెక్కీలు ఒకే వేదికపై రానున్న ఈ విశిష్ట సదస్సులో టెక్నాలజీ ఎక్స్చేంజ్, ఇన్నోవేషన్స్‌పై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. టీటా దశాబ్ది వార్షికోత్సవాల్లో భాగంగా వరల్డ్ తెలంగాణ ఐటీ కాన్ఫరెన్స్ నిర్వహణకు ముందు వచ్చిన టీగా చొరవను ప్రశంసించిన మంత్రి కెటిఆర్ టీటా కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. వరల్డ్ తెలంగాణ ఐటీ కాన్ఫరెన్స్ నిర్వహణ విజయవంతం కావాలని ఆకాంక్షిం చారు. అంతర్జాతీయ స్థాయిలో టీటా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్న మంత్రి కెటిఆర్ వాటికి ప్రభుత్వ మద్దతు ఉంటుందని తెలిపారు. వరల్డ్ తెలంగాణ ఐటీ కాన్ఫరెన్స్ నిర్వహణ ద్వారా ఇన్వెస్ట్‌మెంట్ వచ్చే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు ప్రయోజనం కలిగించే ఈ కాన్ఫరెన్స్‌లో తెలుగు టెకీలు పాల్గొనాలని పేర్కొన్నారు.

## నూతన సచివాలయం నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి వేముల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్27:** నూతన సచివాలయం నిర్మాణ పనులను రాష్ట్రరోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. సిఎం కెసిఆర్ సూచనల మేరకు పనులన్నీ సమాంతరంగా, నాణ్యతగా జరగాలని చెప్పారు. వర్కర్లను పెంచి మూడు షిఫ్టుల్లో నిర్మాణ పనులువేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులను, వర్క్ ఏజెన్సీని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్దేశించిన గడువులోగా నిర్మాణం పూర్తి కావాలని మంత్రి వారికి స్పష్టం చేశారు.

## బండి సంజయ్ అరెస్ట్

≫ మధ్య కొద్దిసేపు వాదన జరిగింది. నేను గుడికి వెళుతున్నాని ఈ ప్రాంతంలో మీటింగ్ పెట్టడం లేదని నన్ను ఎందుకు అరెస్ట్ చేస్తారని బండి సంజయ్ పోలీసులపై తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తలు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి రోడ్డుపై ధర్నా చేయడంతో పోలీసులు వారిని అక్కడి నుండి పంపించి వేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నిర్మల్‌లో నాయకులను కార్యకర్తలు ఎస్పీని కలవడానికి వెళితే అరెస్ట్ చేసి వారి వారి షాపులను మూసివేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసిన కార్యకర్తలను నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం వరకూ వేచి చూస్తామని అప్పటి వరకు బీజేపీ నాయకులను కార్యకర్తలను విడుదల చేయకపోతే బాగుండదని పేర్కొన్నారు. పోలీసులు బండి సంజయ్ కుమార్‌ను ఉద్రిక్తపరిస్థితుల మధ్య జగిత్యాల మీదుగా కరీంనగర్‌కు తరలించారు. అదలా ఉండగా కోరుట్ల సమీపంలో వెంకటాపూర్ వద్ద బండి సంజయ్‌ను పోలీసులుఅడ్డుకోవడం, అరెస్ట్‌చేయడంతీవ్రఉద్రిక్తతలకు దారి తీసింది.

**సభకు వెళ్ళి తీరుతా..** సోమవారం భైంసాలో జరగనున్న సభకు వెళ్ళి తీరుతానని బండి సంజయ్ స్పష్టం చేశారు. న్యాయస్థానం తలుపు తట్టైనా ప్రజా సంగ్రామ సభలో పాల్గొంటామని అన్నారు. మహరాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్రపడ్నావిస్ ఈ సభకు వస్తుండగా చివరి నిమిషంలో అడ్డుకోవడం తగదని అన్నారు. భైంసాను కాపాడలేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని ఏం కాపాడతారని నిలదీశారు. భైంసా ఎమైనా నిషేధిత ప్రాంతమా అని ఆయన ప్రశ్నించారు.

## చైనాతో పోటీ పడాలంటే జనాభా నియంత్రణ బిల్లు తేవాల్సిందే: కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** చైనాతో పోటీ పడాలంటే జనాభా నియంత్రణ బిల్లు తేవాల్సిందేనని కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ ఉద్ఘాటించారు. దేశంలో వనరులు పరిమితంగా ఉన్నందున, జనాభా నియంత్రణ అనివార్యమని ఆయన అన్నారు. మతంతో సంబంధం లేకుండా అందరూ నిబంధనలు పాటించేలా బిల్లు తేవాల్సిఉన్నదన్నారు. నిబంధనలు ఉల్లంఘించినవారి ఓటింగ్ హక్కు రద్దు చేయాలన్నారు. చైనా ఒక కుటుంబానికి ఒక్కరే సంతానం అన్న విధానాన్ని అనుసరించడం ద్వారా అభివృద్ధి సాధించిందని సింగ్ గుర్తు చేశారు. చైనాలో నిమిషానికి 10మంది పిల్లలు పుడుతుండగా..భారత్‌లో నిమిషానికి 30మంది పుడుతున్నారని, అలాంటపుడు చైనాతో మనం ఎలా పోటీ పడగలమని ఆయన ప్రశ్నించారు. మహిళలపై హింసను మతం కోణంలో చూడొద్దని ఆయన సూచించారు. జెండర్ బేస్డ్ డిస్క్రిమినేషన్ అండ్ వయలెన్స్‌పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. తమపై జరుగుతున్న హింసపై మహిళలు గొంతు విప్పాలని, ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీపై...





గోవాలో తాజాగా 53వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భాగంగా దర్శకుడు బోయపాటి మాటలతో నందమూరి వారసుడు మోక్షజ్ఞ ఎంట్రీపై కొంత క్లారిటీ వచ్చినట్టు అయ్యింది. ఆ సమయంలో బాలకృష్ణ కూడ బోయపాటి పక్కనే ఉన్నారు.. మోక్షజ్ఞను మీరే లాంచ్ చేస్తారా? అని ప్రశ్నించగా, బోయపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ మోక్షజ్ఞను ఎపుడు ఎలా లాంచ్ చేయాలనేది ఆ ఫ్యామిలీకి ఓ ప్లాన్ ఉంటుందని, అతనికి ఏ దర్శకుడు సెట్ అవుతారు? అతని ఇమేజ్‌కు, బాడీ లాంగ్వేజ్‌కి ఎలాంటి కథ సెట్ అయితే అతనే లాంచ్ చేస్తారు. నేనే లాంచ్ చేస్తానని గట్టిగా చెప్పలేనని అన్నారు.. ఆ టైమ్ వచ్చినపుడు ఎంట్రీ అలా జరిగిపోతుంది.. అంతా దైవేచ్ఛ...ఆ దేవుడి అనుగ్రహం లేనిదే ఏం జరగదు.. ఆ సమయం రావాలి.. అప్పటి వరకు మనమంతా వెయిట్ చేయాలి..అంటూ మోక్షజ్ఞ ఎంట్రీపై ఒకింత క్లారిటీ ఇచ్చారు. ఈసందర్భంలో బాలయ్య పెదాలపై చిరునవ్వులు కన్పించాయి..

# మెగా పవర్‌స్టార్ ఫొటోలకు ఫ్యాన్స్ ఫిదా



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, క్రేజీ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రాబోతున్న పాన్‌ఇండియా కొత్త షెడ్యూల్ కోసం యూనిట్ న్యూజిలాండ్‌కు చేరిన సంగతి విదితమే.. రీసెంట్‌గా రామ్‌చరణ్ 'ఆర్‌సి 15' మూవీ నుంచి చరణ్, హీరోయిన్ కియారా అద్వానీ పిక్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తాజగా చరణ్ సూపర్‌స్టైలిష్ లుక్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.. బ్లాక్ కలర్ ఔట్‌ఫిట్, గోధమరంగు జాకెట్ వేసుకుని చరణ్ కెమెరా కు ఫోజిచ్చారు. చరణ్ పిక్స్‌కు మెగా అభిమా నులు ఫిదా అవుతున్నారు. న్యూజిలాండ్ షెడ్యూల్‌లో చరణ్, కియారా అద్వానీపై లవ్‌సీన్స్ షూట్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్ లోనే పాటల సన్నివేశాలు కూడ చిత్రీకరిస్తున్నారు. రామ్‌చరణ్ తన కెరీర్‌లోనే బెస్ట్‌లుక్‌లో కన్పించబోతున్నారు. ఈచిత్రంలో ఆయన ద్విపాత్రా భినయం చేయటం మరో విశేషం.. వీటిలో ఒక పాత్రలో గ్రామీణ యువకుడిగా, మరో పాత్రలో సూపర్‌స్టైలిష్‌గా కన్పించనున్నారని తెలిసింది. చరణ్ లుక్ కోసం బాలీవుడ్ హెయిర్ స్టైలిస్ట్ ఆలీమ్ హకీమ్ వర్క్‌చేస్తున్నారు.

# 'ఆరెంజ్' రీరిలీజ్ సన్నాహాలు...



అప్పట్లో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నటించిన హిట్ చిత్రాల్లో 'ఆరెంజ్' ఒకటి.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించారు. అనూహ్యంగా ఆడియెన్స్‌లో ఈచిత్రానికి క్రేజ్ పెరిగి మంచి క్లాసిక్‌గా నిలిచిం ది.. ఇప్పటికీ ఫ్రెష్‌గా ఉండే పాటలు, చరణ్ జెనీలియాల కెమిస్ట్రీ సిమిలో ప్రేమకథ వంటివి మంచి హైలైట్‌గా నిలి చాయి.. కాగా ఈచిత్రం రిలీజ్ అయి తాజాగా 12 సంవత్స రాలు పూర్తిచేసుకుంది.. దీంతో నిర్మాత నాగబాబు ఈసినిమాను ఇపుడు ఉన్న స్పందనతో ఆనందం వ్యక్తంచేస్తూ ఈసినిమాను కూడ రీరిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో రిలీజ్ చేస్తామని ఫ్యాన్స్‌కు శుభవార్త అందించారు.

# ఓటిటి కబుర్లు: 'లవ్ టుడే' రిలీజ్ డేట్



కోలీవుడ్, టాలీవుడ్‌లో వచ్చి సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే'. తమిళనాట ఆల్‌రెడీ భారీ వసూళ్లతో దూసుకుపోతోందీ చిత్రం.. తెలుగులో కూడ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. హీరోగా, ఈచిత్రానికి దర్శకుడిగా ఫిల్మ్‌మేకర్ ప్రదీప్ ఈచిత్రానికి పనిచేశారు. ఇవానా హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రం ప్రస్తుతం థియేటర్లలో మంచి రన్‌తో కొనసాగుతోంది..కాగా ఈచిత్రం స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న నెట్‌ఫ్లిక్స్ లో తమిళ, తెలుగు భాషల స్ట్రీమింగ్ తేదీలు ఫైనల్ అయినట్టు తెలుస్తోంది. తమిళ్‌లో ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్2 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రాబోతుండగా, తెలుగు భాషకు సంబంధించి డిసెంబర్ 25 నుంచి స్ట్రీమింగ్‌కు రానున్నట్టు సమాచారం..

# ప్రముఖుల సమక్షంలో 'శాసనసభ' ట్రైలర్

ఇంద్రసేన, ఐశ్వర్య రాజ్ జంటగా సీనియర్ నటుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృథ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో... తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో తెరకెక్కుతున్న పాన్‌ఇండియా చిత్రం 'శాసన సభ'.. వేణు మడికంటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, సాబ్రో ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు. డిసెంబర్ 16న గ్రాండ్‌గా ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా ఆదివారం యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేసింది.. ఈ వేడుకలో తెలుగు ట్రైలర్‌ను ఎపి మంత్రి ఆర్‌కె రోజా, కన్నడ ట్రైలర్‌ను తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాధరి కిశోర్‌కుమార్, మలయాళ ట్రైలర్‌ను దర్శకుడు, నటుడు చిన్నికృష్ణ, తమిళ ట్రైలర్‌ను 'నాంది' సతీష్ విడుదల



చేశారు.. టైటిల్ సాంగ్‌ను వైజాగ్ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ట్రైలర్ విడుదల అనంతరం ఎపి మంత్రి ఆర్ కె రోజా మాట్లాడారు.. శాసన సభ అనే టైటిల్ వినగానే చాలా ఇంట్రెస్టింగ్‌గా అన్పించిందన్నారు. సినిమాల్లో పొలిటికల్ సీన్స్ వచ్చినపుడు శాసన సభను చూపిస్తారని, కానీ ఈసినిమాకే శాసనసభ అని టైటిల్ పెట్టటం చాలా ఆసక్తికరంగా ఉందన్నారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో మంచి ఆర్టిస్టులు ఉన్నారని, మా అందరికీ లక్కీహీరో రాజేంద్రప్రసాద్ గారు అన్నారు.. ఆయన ఎంత మంచి నటుడో అందరికీ తెలిసిందే అన్నారు. డిసెంబర్ 16న వస్తున్న ఈసినిమా సూపర్‌డూపర్ హిట్ కావాలన్నారు. మంచి మంచి సినిమాలు తీయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెబుతూ యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత సురేష్ వర్మ, దర్శకుడు, నటుడు అనీష్ కురివిల్లా, రాఘవేంద్రరెడ్డి, చిత్ర దర్శకుడు వేణు మడికంటి, సంగీత దర్శకుడు రవి బస్రూర్, నిర్మాతల్లో ఒకరైన తులసీరామ్, మరో నిర్మాత షణ్ముఖం, హీరో ఇంద్రసేన, నాగార్జున యాదవ్, విరాట్ రాజ్, హీరోయిన్ ఐశ్వర్య రాజ్ మాట్లాడారు.

# నాన్నగారు మనమధ్యనే ఉంటారు: మహేష్‌బాబు

సూపర్‌స్టార్ కృష్ణ సంస్మరణ కార్యక్రమాన్ని ఆదివారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. పెద్దకర్మకు భారీఎత్తున అభిమా నులు హాజరయ్యారు. ఈసందర్భంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాట్లాడారు.. 'నాన్నగారు నాకు చాలా ఇచ్చారు.. నాన్నగారు ఇచ్చిన దాంటోల అన్నిటికంటే గొప్పది మీ అభిమానం.. ఆయనకి ఎపుడూ రుణపడి ఉంటాను.. నాన్నగారు ఎల్లపుడూ నా గుండెల్లో ఉంటారు. మీ గుండెల్లో ఉంటారు. మన మధ్యే ఉంటారు. మీరందరూ ఇక్కడకు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది.. మీ అభిమానం, ఆశీస్సులు నాపై ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను..' అని అన్నారు.






న్యూ ఫొటోలుక్ రకుల్ ప్రీత్‌సింగ్

# 'చెప్పాలని ఉంది' నుంచి 'నీకోసం..'



ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సూపర్‌గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొం దిన 94వ చిత్రం 'చెప్పాలని ఉంది'.. యష్ పూరి , స్టెఫీ పటేల్ ప్రధానపాత్రల్లో అరుణ్‌భారతి ఎల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రాన్ని వాకాడ అంజన్‌ఉమార్ , యోగేష్ కుమార్ నిర్మించారు.. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి నీ కోసం..అనే పాటను విడుదల చేశారు. అస్లాంకీ ఈ పాటను హార్ట్ టచింగ్ మెలొడీగా స్వరపరిచారు.. కాశ్మీర్‌మంచు కొండల్లో విజువల్ వండర్‌గా చిత్రీకరించిన ఈపాటను విన్న వెంటనే మనుసుని హత్తు కుంది.. పాటలో యష్ పూరి, స్టెఫీ పటేల్ కెమిస్ట్రీ ఆకట్టుకుంది.. ప్రేమికుల ఎడబాటుని కృష్ణచైతన్య అందించిన సాహిత్యం హృద్యంగా ఆవిష్కరించింది. గాయకుడు హరిచరణ్ తన వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. ఈచిత్రంలో సునీల్, సత్య, పృధ్వీ, మురళీశర్మ, తనికెళ్ల భరణి కీలకపాత్రల్లో నటించారు. డిసెంబర్ 9న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది.

# 'అధర్వ' అద్భుతంగా వచ్చింది: సుభాష్ నూతలపాటి




పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై యంగ్ హీరో కార్తీక్‌రాజు ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న కొత్త సినిమా అధర్వ... క్రైమ్ థ్రిల్లర్ మూవీగా డిఫరెంట్ కాన్సెప్ట్ టచ్ చేస్తూ రాబోతోంది. మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టారు.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో రాబోతున్న ఈచిత్రా నికి విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో ఎంతో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈసినిమా యూనిట్ తాజాగా మీడియా ముందుకు వచ్చింది. సినిమా షూటింగ్ పూర్తయిందని ప్రకటిస్తూ, చిత్రయూనిట్ ఎన్నో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది.. సుభాష్ నూతలపాటి మాట్లాడుతూ, అధర్వ నాకు ఓ ప్రత్యేకమైన అనుభూతి నిచ్చిందన్నారు. ఈచిత్రం ఎంతో అద్భుతంగా వచ్చిందని తెలిపారు.

# సూపర్‌స్టార్‌పై ఆసక్తికర పోస్ట్!



సీనియర్ సూపర్‌స్టార్ కృష్ణ మరణం ఆ కుటుంబానికి తీరని విషాదం మిగిల్చిన సంఘటన విదితమే..కొన్ని రోజుల క్రితమే మహేష్ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.. ఇపుడు మహేష్ భార్య నమ్రత ఓ ఆసక్తికరమైన పోస్ట్‌తో కృష్ణకు ఘననివాళులర్పించారు. సినీ ప్రస్థానంలో ఎన్నో ఫస్ట్‌లు పరిచయం చేసిన మాకు ఎన్నో గొప్ప విషయాలు తెలియజేశారన్నారు. మీ లెగసీని మేం ముందుకు తీసుకెళ్తా మని, ఎప్పటికీ మిమ్మల్ని ప్రేమిస్తూనే ఉంటాం మామయ్య గారూ..అంటూ ఎమోషనల్ పోస్ట్‌పెట్టారామె.. ఈ వీడియోలో సూపర్‌స్టార్ చేసిన ఎన్నో ఐకానిక్ పాత్రలు సినిమాలో ఆయన పరిచయం చేసిన టెక్నాలజీలను గొప్పగా చెబుతూ అద్భుతమైన నివాళలర్పించారు. ఈ పోస్ట్ వైరల్‌గా మారిందిపుడు.

# ప్రభాస్ స్టైలిష్ ఫొటో వైరల్!



పాన్‌ఇండియా స్టార్‌హీరో యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్‌ఇపుడు వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు. తాజాగా ఆయన తదుపరి పాన్‌ఇండియా మూవీ 'ఆదిపురుష్' వచ్చేఏడాది జూన్ 13న విడుదల కానుంది.. ఇందులో ఆయన్ని లార్డ్ రామ్‌గా చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఈచిత్రం తర్వాత ప్రభాస్ ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'లో కన్పించనున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 28న విడుదలకు లాక్ చేశారు. కాగా ఆదివారం నుంచి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో బిగ్గెస్ట్ హిట్ ఆయన 'బాహుబలి' చిత్రం నుంచి నిర్మాతలు ప్రభాస్ స్టైలిష్ ఫొటోను విడుదల చేశారు. ఈఫొటోలో ప్రభాస్ చాలా అందంగా కన్పిస్తున్నారు. ఈసినిమా నుంచి మరికొన్ని రిలీజ్ చేయని ఫొటోలను విడుదల చేయండి..అంటూ ఫ్యాన్స్ అభ్యర్థిస్తున్నారు.. ఇపుడు ఈ ఫొటో తెగ వైరల్ అవుతోంది.

# 'ధర్మచక్రం' ఫస్ట్‌లుక్ రిలీజ్



సంకేత్ తిరుమనీడి, మౌనిక చౌహాన్ జంటగా పద్మ నారాయణ ప్రొడక్షన్ బ్యానర్‌లో నాగ్ ముంతా దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సినిమా ధర్మచక్రం.. సందేశాత్మక కథతో ఈసినిమాను తెరకెక్కి స్తున్నారు.. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకున్న ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.. తాజాగా ఈచిత్రం ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. దీనికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.. ఆనంద్ మరుకుర్తి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రణయ్ రాజపూటి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు నాగ్ ముంతా మాట్లాడుతూ, ధర్మచక్రం మెసేజ్ ఓరియెంటెడ్‌గా తెరకెక్కుతోందన్నారు. సమాజంలో ఆడవాళ్లపై జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాల నేపథ్యంలోనే ఈచిత్రం కథ ఉంటుందన్నారు.. అమ్మాయిల స్వీయ రక్షణ ఎలా ఉండాలో ఈసినిమాలో చూపిస్తున్నామన్నారు.హీరోయిన్ మోనిక చౌహాన్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈసినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి త్వరలోనే ఈచిత్రం విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

# 'విజయానంద్' డిసెంబర్ 9న పాన్‌ఇండియా రేంజ్‌లో రిలీజ్

ఎంటైర్ ఇండియాలో అతిపెద్దదైన కమర్షియల్ వెహికల్స్ కంపెనీ విఆర్‌ఎల్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత విజయ్ శంకేశ్వర్ బయోపిక్ 'విజయానంద్'.. విఆర్‌ఎల్ ఫిల్మ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై డాక్టర్ ఆనంద్ శంకేశ్వర్ నిర్మిస్తున్నారు. విజయానంద్ చిత్రంలో టైటిల్ పాత్రను నిహాల్ రాజ్‌పుత్ పోషించారు. విజయ్ శంకేశ్వర్ తండ్రి పాత్ర బిజి శంకేశ్వర్‌గా ప్రముఖ నటుడు అనంతనాగ్ నటిస్తున్నారు.. రిషికా శర్మ దర్శకత్వం వహించారు. ఈసినిమాను పాన్‌ఇండియా మూవీగా డిసెంబర్ 9న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.. హీరో నిహాల్ మాట్లాడుతూ, కన్నడలో మొదటి బయోపిక్ సినిమా చేయాలని అనుకున్నానని, అపుడు నా మైండ్లఓకి విజయ్ శంకేశ్వర్ పేరు వచ్చిందన్నారు. ఓ ఆరెనెలలు పగలు రాత్రి అనే తేడా లేకుండా విజయ్ శంకేశ్వర్ గారి గురించి రీసెర్చ్ చేశామన్నారు. ఆ తర్వాత విజయ్ శంకేశ్వర్ గారిని అప్రోచ్ అయ్యామన్నారు. మీ మీద ఓ సినిమా తీయాలని అనకుంటున్నామని చెప్పానని, నేనేమీ సాధించలేదు.. నా మీద ఎందుకు అని ఆయన అన్నారన్నారు పదిహేను నిమిషాలు టైం అడిగితే.. ఏడెనిమిది గంటలపాటు మాతో మాట్లాడారని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులంతా కలిసి మాకు 150 గంటలపాటుగా ఎన్నో విషయాలు చెప్పారన్నారు. ఈసినిమాను 98 రోజులుపాటు షూటింగ్ చేశామని తెలిపారు. 75 రోజులు అవుట్ డోర్‌లో చేశామన్నారు. మాకు విజయానంద్ ఒక సినిమా కాదు..ఎమోషన్ అని అన్నారు. ఆనంద్ శంకేశ్వర్ మాట్లాడుతూ, మా నాన్న




విజయ్ శంకేశ్వర్ గారి జర్నీ 1950లో మొదలైందన్నారు. మా తాత గారికి పబ్లికేషన్ ప్రెస్ ఉందని, మా అంకుల్స్ ఇంకా దాన్ని నడిపిస్తున్నారని అన్నారు. అందరం ఇదే వ్యాపారం చేయటం ఎందుకు అనే ఆలోచన మా నాన్నకు వచ్చిందన్నారు. అందుకే ఈ ట్రాన్‌పోర్ట్ ఇండస్ట్రీలోకి వచ్చారన్నారు. 1976 లో ఒక ట్రక్కుతో ప్రయాణం మొదలైందని, ఇపుడు ఐదు వేలకు పైగా చేరిందన్నారు. ఇంకో పరహారు వందల ట్రక్కులను కూడ మేం ఆర్డర్ చేశామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మా బ్రాంచిలు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా పదిహేను వందల బ్రాంచ్‌లు ఉన్నాయన్నారు. ఆయనదొక ఇన్‌స్పిరేషన్ జర్నీ అన్నారు. రిషిక, నిహాల్ మా నాన్నను ఓ అరగంట టైె అడిగారని, కాన ఎనిమిది, తొమ్మిది గంటలపాటు ఆ మీటింగ్ సాగిందన్నారు. ఆతర్వాత మా నాన్న నాకు ఫోన్‌చేసి సినిమా గురించి అభిప్రాయం అడిగారన్నారు. సరే చేద్దామని అన్నారని, అలా మా వీఆర్‌ఎల్ ప్రొడక్షన్స్ ను ప్రారంభించటం జరిగిందన్నారు. ఇక ముందు కూడ చిత్రాలను నిర్మిస్తూనే ఉంటామన్నారు. రెండున్నర గంటల్లో ఈ కథను ఇంత అద్భుతంగా చూపించినందుకు రిషిక గారికి థాంక్స్ అన్నారు. నిహాల్‌గారు అద్భుతంగా నటించారన్నారు. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా డిసెంబ్ 9న రిలీజ్ కానుం దన్నారు. కార్యక్రమంలో అనీష్ కురివిల్లా, యూఎఫ్‌ఓ లక్ష్మణ్, భరత్, రిషికా శర్మ, హీరోయిన్ సిరి ప్రహ్లాదా తదితరులు మాట్లాడారు.



# ఎక్స్‌పైరీ డేట్ చూసి కొనండి..

ఇంట్లో సరకులు కొనేటప్పుడు ఎక్స్‌పైరీ డేట్ చూసి మరీ తీసుకుంటాం. మరి ఆ డేట్ లేకుండా మన ఇంట్లోనే ఎక్స్‌పైరీ అయిన వస్తువులను మాత్రం అలాగే వదిలేస్తాం. కానీ వాటి వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి అని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ అవేంటంటే..!

**తడి టవళ్లు..** తడిగా ఉన్న టవల్ మీద బ్యాక్టీరియా త్వరగా చేరుతుంది. కాబట్టి వీటిని వీలైనంత త్వరగా ఆరబెట్టాలి. అలాగే ఒక టవల్‌ను సంవత్సరం కన్నా ఎక్కువ వాడకూడదు.

**టూత్ బ్రష్‌లు :** మనం రోజూ వాడే టూత్ బ్రష్‌లు కూడా కనీం మూడు నెలలకోసారి మార్చుతుండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**దిండ్లు..** తలగడ లేకపోతే నిద్ర పట్టదు కొంతమందికి. అయితే వాటిని కూడా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మార్చాలి.

**మసాలా దినుసులు ..** కొన్ని రకాల లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వంటివి ఎక్కువ రోజులు నిల్వచేయరాదు. వీటిని అరునెలలకంటే ఎక్కువ రోజులు వాడొద్దు.

**దువ్వెనలు ..** దువ్వెనల్ని కూడా వారినికి లేదా కనీసం 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలి. అలాగే ఒక సంవత్సరం కంటే ఎక్కువ రోజులు దువ్వెనని వాడకూడదు.

**జాగింగ్ షూస్..** రోజూ వేసుకునే జాగింగ్ షూలను కూడాసంవత్స రం కంటే ఎక్కువ రోజులు వాడకూడదు. అలా వాడటం వల్ల కీళ్ల నొప్పులు వస్తాయి. ❑

# 19 యేళ్లుగా సేవాపథంలో..

అడుగడుగునా ఎన్నో ఇబ్బందులు.. అన్నీ ఆమె సంకల్ప బలాన్ని పరీక్షించినవే ! వాటికి సమాధానం చెబుతూనే 19 ఏళ్లుగా సేవాపథంలో నడుస్తున్న యల్లా శ్యామలకి ఎదురైన కఠిన పరీక్ష.. రొమ్ము క్యాన్సర్. 1200 మందికి విద్యాదానం చేసిన ఈ కండక్టరమ్మ స్ఫూర్తిగాథ చదవండి..



కష్టాలు ముంచెత్తినప్పుడు గట్టెక్కించే ఆధారం కోసం చూస్తాం. అదిదొరగ్గానే.. మళ్లీ వెనక్కి చూడాలనుకోం. కానీ శ్యామల అలా అనుకోలేదు. 'తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం తారుమంచివారి కండ్రిగ మా సొంతూరు. నేను ఐదుగురు ఆడపిల్లల్లో ఒక్కరిగా పుడితే.. ఆయన పద్నాలుగు మందిలో ఒక్కరు. చదువుకోవాలని ఉన్నా వీలు కాలేదు. మా వారు కృష్ణయ్యం మేకలు కాశారు. ధాన్యం లోడ్ ఎత్తేవారు. ఊరికి అధికారులు వస్తే మంచి దుస్తులు వేసుకున్న వారినే పలకరిస్తారు కదా. చదువుకొంటే మనకి ఆ గౌరవం దక్కుతుంది కదాని ఆలోచించారాయన. అందుకే మా పెళ్లయ్యాక నన్ను కాలేజీకి పంపి.. ఆయన ఓపెన్ స్కూల్లో చదివారు. మా వరకూ చూసుకుంటే సరిపోతుంది అనిపించింది. అడుక్కునే పిల్లలనీ, దుకాణాల్లో పనిచేసే వాళ్లూ. అనాథలూ, చెత్త ఏరుకొనే పిల్లల్ని చేరదీసి ఉన్నంతలో పెట్టి, చదువు చెప్పేవాళ్లం. లేదా బడిలో చేర్పించే వాళ్లం. అనాథలైతే మా అద్దె ఇంట్లోనే ఉంచుకొనే వాళ్లం. నాకు ఇంటర్ అయ్యాక కండక్టర్ ఉద్యోగం వచ్చింది. ఆయన డిగ్రీ పూర్తి చేశారు. నా జీతం ఉందన్న ధైర్యంతో మరో యాభై మందిని చేరదీసి బడి మొదలు పెట్టాం. రోజంతా ఉద్యోగం, సాయంత్రం పిల్లల బాగోగులు, చదువులు, వంటతో సరిపోయేది. ఇదంతా 2004 నుంచీ చేస్తున్నా.. 2007లో 'చేయూత' సంస్థను రిజిస్టర్ చేయించాం. పిల్లలు పెరగడంతో మరో భవనాన్ని అద్దెకు తీసుకున్నాం. నా జీతంలో సగం అద్దెకే ఖర్చయ్యేది. ఇక పిల్లలకు భోజనం కోసం.. చాలా మంది కంట్రోల్ బియ్యం ఇచ్చేవారు. కాయగూరల దుకాణాల వాళ్లు.. సాయంత్రం మిగిలినవి ఇచ్చే వాళ్లు. ఇలా సామాన్యుల సహకారంతో రోజరులు గడిచిపోయేవి. మా సంస్థ సీడబ్ల్యూసీ పర్యవేక్షణలో పనిచేస్తుంది. ఏటా 20 నుంచి 50 మంది చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పి వెలుగు, గురుకులాల్లో చేర్చేవాళ్లం ప్రస్తుతం స్థానిక పాఠశాలల్లో చేర్చి, బాగోగులు చూస్తున్నాం' అనే శ్యామల ఇంతవరకూ 1200 మందిని చదువు బాట పట్టించారు.

**క్యాన్సర్ వచ్చాక ...** రెండేళ్ల క్రితం ఓ శరాఘాతం.. శ్యామలకి రొమ్ము క్యాన్సర్ వచ్చింది. చికిత్స తీసుకుంటూనే ఉద్యోగం, సేవా కొనసాగిస్తున్నారు. 'కొవిడ్ సమయంలో చాలా ఇబ్బంది పడ్డాం. పిల్లల ఆకలి ఎలా తీర్చాలో అర్థం కాలేదు. కొంతమంది అయిన వాళ్ల దగ్గరకు వెళ్లినా, అనాథల్ని ఎక్కడికీ పంపలేం కదా. ఆ కష్టాల నుంచి ఎలానో దాటాం అనుకొనే సమయానికి నాకీ జబ్బు. ఆరు నెల్లకు పైగా ఆసుపత్రి పాలయ్యా. ఇంటినమ్మేసి ఆ డబ్బునీ వైద్యానికి ఖర్చుపెట్టాం. చాలామంది మీ సంపాదన దాచుకొని ఉంటే ఆ డబ్బులు మిగిలేవి.. ఇవన్నీ తలకెత్తుకోవడం ఎందుకు అన్నారు. నాకు మాత్రం సేవకు మించిన సంతృప్తి లేదనిపించింది. ఇప్పుడు మందులు వాడుతూ ఉద్యోగానికి వెళ్తున్నా' అనే శ్యామలకి ఇద్దరు పిల్లలు. ఒకరు డిగ్రీ పూర్తి చేస్తే.. మరొకరు ఎంబియే చదువుతున్నారు.



# మటన్ సూప్

**మాంసాహారం** శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీ తిని బోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రోటీన్లను అందించడంతో పాటు నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. అయితే మాంసాహారాల్లోనూ మటన్‌కు ప్రత్యేకమైన



స్థానముంది. అంతే కాకుండా విబిన్నరకాలైన వంటకాలనఉదీంతో చేసుకోవచ్చు. ఎప్పుడూ మటన్ కూర అయితే ఏం బాగుంటుంది. ఈ సారి విబిన్నంగా మటన్ సూప్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. మటన్ సూప్ ఆరోగ్య పరంగానూ ఎంతో మంచిది. దీన్ని మాంసారసమ్ అని అంటారు.

**మటన్ సూప్ తయారీకి**

**కావాల్సిన పదార్థాలు:**

మటన్ (మేక కాళ్ల మాత్రమే) - 200 గ్రాములు
నల్లమిరియాలు - 10 గ్రాములు
యావా, బార్లీ - 10 గ్రాములు
ఉలవలు - 10 గ్రాములు
అల్లంపొడి - 10 గ్రాముల మటన్ సూప్

తయారీ **విధానం :** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బాల్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రామాన్ని వడపోయాలి.

**ఆరోగ్య ప్రయోజనాలు :** ఈ మటన్ సూప్ జీర్ణక్రియను మెరుగుపరచడమే కాకుండా శరీర పోషణను పెంచేందుకు కూడా తోడ్పడుతుంది. ఇది ప్రోటీన్ సోర్స్, మినరల్ రిజర్వాయర్, గ్లూకోసమైనన్, హైఅలురోనిక్ ఆమ్లం, కొండ్రోయిటిన్ ఉండటం వల్ల కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. అంతేకాకుండా రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఇది సిస్టీన్, హిస్టిడిన్, గ్లైసిన్, సమ్మేళనం. అంతేకాకుండా ఇందులో అమైనో ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటుంది. **జాగ్రత్తలు:** మటన్ సూప్, ఉడకబెట్టిన పులుసు మొదలైనవి.. జీర్ణ సామర్థ్యాన్ని పరిగణించిన తర్వాత వాడాలి. ❑

# చలి నుంచి పిల్లల సంరక్షణకు..







క్రమంగా చలి పెరిగిపోతున్నది. ఈ సీజన్‌లో పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. ప్రత్యేకంగా చంటిపిల్లల్ని చలి నుంచి సంరక్షించాలంటే స్వెటర్లు, మంకీక్యాప్‌లు, ఉలన్‌తో చేసిన సాక్సులను వాడాల్సిందే. అప్పుడే వారు శీతాకాలంలో వచ్చే ఆరోగ్యసమస్యల బారినపడకుండా ఉండగలరు. మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లలకు వాడే స్వెటర్లు, మంకీక్యాంప్‌లు లేటెస్ట్ మోడల్స్‌లో మార్కెట్లోకి విడుదలవు తున్నాయి. ఇందులో కొన్ని మీకోసం..











## చెలీ చిట్కా



నిమ్మ పండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే. అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# మెరుగునిచ్చే పోషకాలు

విటమిన్-ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే బాదంలు ఆరోగ్యానికెంతో మేలు చేస్తాయి. ఈ పోషకాల గనులను అందానికి మెరుగులు దిద్దుకోవడానికి వాడొచ్చు.

**నునుపుగా మారాలంటే :** ఐదారు బాదం గింజల్ని రాత్రి నానబెట్టి మర్నాడు కాస్త బరకగా పేస్టు చేయాలి దీంట్లో రెండు చెంచాల తేనె, అర చెంచా పాలు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి స్క్రబ్ చేయాలి. అరగంట తర్వాత గోరుమెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. తరచూ ఇలా చేయడం వల్ల మృత కణాలు తొలగి చర్మం సులువుగా మారుతుంది.

**తేమగా ఉండాలంటే :** నాలుగు చెంచాల బాదం పేస్టులో



రెండు చెంచాల అరటి పండు గుజ్జు చెంచా గులాబీనీరు కలపాలి. దీన్ని ముఖానికి రాసుకుని ఇరవై నిమిషాల తర్వాత శుభ్రంగా కడిగేయాలి. వారినికోసారైనా ఇలా చేస్తే ముఖం తేమటా, తాజాగా కనిపిస్తుంది.

**మెరవాలంటే :** నానబెట్టి రుబ్బిన రెండు చెంచాల బాదం పేస్టులో చెంచా సెనగ పిండి, కొద్దిగా పెరుగు కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి పావుగంట అరనివ్వాలి. తర్వాత వేళ్లను తడిచేసు కుని సవ్య, అపసవ్య దిశల్లో మృదువుగా మర్దనా చేయాలి. తరచూ ఇలాచేస్తే తేడా మీకే తెలుస్తుంది. ❑

# ఓర్పు, సహనం మనకు అవసరం..

'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియలను కొనసాగింపనీయుడి' (యాకోబు 1:2,3). విశ్వాసజీవితమంటే కేవలం ఓర్పు, సహనంపై ఆధారపడి ఉంటుంది. ఈరెండు మనకు ఎప్పుడు వస్తాయి? దేవుడిపై పరిపూర్ణమైన విశ్వాసం కలిగినప్పుడు తప్పనిసరిగా ఓర్పు, సహనం అనేవి వస్తాయి. ఎందుకంటే ఏ కష్టాలు, బాధలు, కన్నీరు, ఆర్థిక ఇబ్బందుల వంటి సమస్యల వలయంలో మనం చిక్కుకున్నప్పుడు దేవుడిపై విశ్వాసం నిలిపినప్పుడు సహనం కూడా అలవడుతుంది. తద్వారా ఓర్పుతో దేవుడి కృపాసనయం వద్దకు చేరి, దీనమనసుతో ప్రార్థిస్తాం. ఆ సమస్యల నుంచి తప్పించుమని, ఆదుకోమని ప్రభువును వేడుకుంటాం.



కొన్నిసార్లు మనలో విశ్వాసాన్ని పెంచేందుకు దేవుడు మన ప్రార్థనలకు ఆలస్యంగానైనా జవాబు ఇస్తాడు. తన వాగ్దానాలను మనకు అనుగ్రహించి, మరింత విశ్వాసంతో వేడుకోవాలని మనల్ని పరీక్షిస్తాడు. కాబట్టి మనం ఓర్పు, సహనాన్ని అలవర్చుకోవాలి. సమస్యలు వచ్చినప్పుడు సహజంగానే మనం కాస్త భయపడతాం, కలత చెందుతాం. టెన్షన్ మనలో మొదలవుతుంది. కొన్నిసార్లు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని, దేవుడికి వ్యతిరేకంగా పాపం చేస్తాం. అయినా పర్వలేదు. క్షమాపణలు వేడుకుని, ప్రభువు వద్దకు సమీపించాలి. మరొకసారి అలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తపడాలి. సమస్యలొచ్చినప్పుడు భయాలు మనల్ని వెంటాడుతున్నా, దేవుడిపై విశ్వాసాన్ని ఉంచాలి. ఆయన సమస్తం బాగుగా చేసేదేవుడు. లోకాన్ని, సాతాన్ని జయించిన దేవుడు తనను ఆశ్రయించినవారికి తప్పకుండా విజయాన్ని ఇస్తాడు. నిరంతరం మన గురించి తండ్రితో విజ్ఞాపన్ని చేసే యేసుక్రీస్తు చెంతకు చేరి, ప్రార్థిస్తే చాలు. మన సమస్యలకు ఆయనే పరిష్కారకర్త.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# కాఫీ ప్రియులకు ప్రత్యేకం..


ఉదయం నిద్ర లేచిన వెంటనే పొగలుకక్కే కాఫీ తాగడాన్ని ఎంతో మంద ఇష్టపడతారు. అటువంటి కాఫీ ప్రియులకు ఇల్లంతా కప్పుల అలంకరణ కనిపిస్తే ఆ ఫీలింగ్ ఇంకా బాగుంటుంది కదా అంటున్నారు ఇంటీరియల్ నిపుణులు షాపింగ్‌కు వెళ్లినప్పుడల్లా అందమైన కప్పు చూస్తే మనసు పారేసుకుంటాం. అలా ఇంట్లో కాఫీ కప్పులు చేరిపోతుంటాయి. వాటిలో కొన్ని హ్యాండిల్ విరిగిపోవడం, డిజైన్ చెరగడం లేదా కలర్ పోవడంతో కప్పులు వృథాగా ఉంటాయి. వీటిని సైజులు, వర్ణాల బట్టి కప్పులను విడదీయాలి. పెద్ద కప్పులకు ముందుగా జిగురు రాసి వాటికి పురికొసను బిగుతుగా చుడుతూ చిన్న పువ్వు వచ్చేలా పూర్తిచేసి అంటించాలి. సాసర్‌కూ చుట్టి దానిపై కప్పును ఓవైపు జారినట్లుగా అతికించాలి. ఆ తర్వాత




కొన్ని కాఫీ గింజలను కప్పు నుంచి సాసర్‌లోకి జారుతున్నట్లుగా అమర్చితే చాలు. కళాకృతిలా మారుపోతుంది. దీన్ని భోజనబల్ల లేదా టీపాయ్ మీద ఉంచితే గదికి కొత్త అందాన్ని తెస్తుంది.

బొమ్మగా...రీడింగ్ రూం లేదా కాఫీ తాగే బల్ల పక్కగా గోడపై పెద్ద కాఫీ జార్ దానికి కొంచెం కిందగా ఒక కప్పు బొమ్మలు గీయాలి. గోడ వర్ణానికి తగినట్లుగా ముదురు, లేత వర్ణాల కప్పులను ఎంచుకొని వాటిని జార్ బొమ్మ నుంచి కింది కప్పు బొమ్మ వరకు జారుతున్నట్లు సర్ది చిన్నచిన్న మేకులకు వేలాడదీస్తే చాలు.

ఫ్రేమ్‌లో.. పాత ఫొటో ఫ్రేం ఉంటే అందులోనూ పాత కప్పు, సాసర్‌ను జిగురుతో అంటించాలి. వీటికి కొంచెం పైగా చిన్న చెంచాను ఫ్రేంలోనే వచ్చేలా అంటించి కాఫీ గింజలను చెంచా నుంచి కప్పు, సాసర్‌లో పడేలా అతికిస్తే చాలు. అందమైన ఫ్రేం, అందులో కాఫీ గింజలతో కప్పు, సాసర్ అలంకరణ అద్భుతంగా కనిపిస్తుంది. ఇంకెందుకాలస్యం.. మీరూ చేసి చూడండి.



# వర్షంతో రెండో వన్డే రద్దు



## కివీస్ వర్సస్ భారత్ జట్టుకు నిరాశే

**ఆక్లాండ్:** భారత్ న్యూజిలాండ్‌జట్లమధ్య జరగాల్సిన రెండో వన్డే వర్షం కారణంగా రద్దయింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడం, వర్షం మరింతపెరుగుతుండటంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. వర్షం ప్రభావంతో మ్యాచ్‌ను కొనసాగించే అవకాశం లేకపోవడంతో ఇరుజట్ల కెప్టెన్లతో అంపైర్లు చర్చలుజరిపిన తర్వాత మ్యాచ్‌ను రద్దుచేయాలనేనిర్ణయానికి వచ్చారు. రెండో వన్డేలో వర్షం కారణంగా టాస్ కొంత ఆలశ్యం అయింది. ఆ తర్వాత న్యూజిలాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోగా భారత్ బ్యాటింగ్‌కు దిగింది. 4.5 ఓవర్ల వద్ద 22/0 పరుగులతో భారత కొనసాగుతున్న సమయంలో వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. ఆ తర్వాత రెండు గంటల నిరీక్షణ తర్వాత వర్షం తగ్గడంతో మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించి తిరిగి ప్రారంభించారు. మ్యాచ్ తిరిగి ప్రారంభమైన వెంటనే కెప్టెన్ శిఖర్‌ధావన్ మ్యాట్ హెన్రీ బౌలింగ్‌లో లాకీ ఫెర్గుసన్‌కు క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. దీనితో సూర్యకుమార్‌యాదవ్ మూడోస్థానంలో బ్యాటింగ్‌కువచ్చాడు. ఓపెనర్‌శుభమన్‌గిల్‌తోకలిసి సూర్యకుమార్ మంచి భాగస్వామ్యం ఇస్తున్న క్రమంలో 12.5 ఓవర్లమధ్య మళ్లీ వర్షం మొదలయింది. ఆ తర్వాత ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేసారు. 12.5 ఓవర్లలో టీమిండియా 89/1 పరుగులుచేయగా శుభ్‌మన్‌గిల్ 45(42) పూర్యకుమార్ 34(25) బ్యాటింగ్‌లోరాణించారు. వర్షం తగ్గుతుందడేమోనని గంటలకొద్ది ఆటగాళ్లు, అంపైర్లు, ఫ్యాన్స్ వెయిట్‌చేసారు. వర్షం తగ్గిమ్యాచ్‌జరుగుతుందని భావిస్తే మ్యాచ్ రద్దుకావడంతో ఫ్యాన్స్ ఎంతో నిరాశచెందారు. రెండో వన్డే రద్దుకావడంతో టీమిండియా వన్డే సిరీస్ గెలిచే అవకాశాలు లేనే లేకుండాపోయాయి. తొలి వన్డేలో న్యూజిలాండ్ గెలిచి 1:0 ఆధిక్యంలో కొనసాగుతుండటంతో భారత్‌మూడో వన్డేలో గెలిచినా సిరీస్ గెలుచుకునే అవకాశం లేకుండాపోయింది. మూడో వన్డే ఈనెల 30వ తేదీన హాగ్లే ఓవల్ స్టేడియంలోజరగనుంది. మూడో వన్డేలోనైనా టీమిండియా గెలిచి సిరీస్‌ను సమంచేయాలనిభారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే మూడో వన్డేలో గెలిచి సిరీస్‌ను తమ సొంతంచేసుకోవాలనే ప్రయత్నాల్లో న్యూజిలాండ జట్టు ఉంది. దీనితోమూడో వన్డే ఇరుజట్లకు కీలకంగామారింది. కాగా ఆక్లాండ్ వేదికగా జరిగిన తొలివన్డేలో ఏడు వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించినసంగతి తెలిసిందే.



## డెన్మార్క్‌పై గెలిచి నాకౌట్ చేరిన ఫ్రాన్స్

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్స్‌లో అందరికంటే ముందు ఫ్రాన్స్ ప్రవేశించింది. డెన్మార్క్‌పై 2:1 తేడాతో విజయంసాధించిన డిఫెండింగ్ ఛాంపియన్ ఈ వరల్డ్‌కప్‌లో నాకౌట్స్ చేరిన తొలిజట్టుగా రికార్డు నమోదుచేసింది. గతమ్యాచ్‌లో ఆస్ట్రేలియాను 4:1తో చిత్తుచేసిన ఫ్రాన్స్ డెన్మార్క్‌తో మ్యాచ్‌లోకూడా అదేజోరు కొనసాగించింది. అయితే డెన్మార్క్ కూడా గట్టిపోటీ ఇచ్చింది. కానీ ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె చెలరేగి చివరిలో రెండుగోల్స్ సాధించడంతో డెన్మార్క్‌కు ఓటమి తప్పలేదు. ఈ మ్యాచ్ ఫస్టాఫ్‌లో రెండుజట్లు బంతి పొసెషన్ పంచుకున్నాయి. అయితే ఫ్రాన్స్ 13 సార్లుగోల్‌చేసేందుకు యత్నించింది. అదేసమయంలోడెన్మార్క్‌కు కేవలం రెండుసార్లుమాత్రమే గోల్‌చేసే ఛాన్స్ దక్కింది. కానీ రెండుజట్లు గోల్‌చేయలేదు. దీనితో ఫస్టాఫ్ స్కోరుబోర్డు కదల్లేదు. సెకండాఫ్‌లో ఫ్రాన్స్‌జట్టు ప్రత్యర్థిపై ఒత్తిడిపెంచే ప్రయత్నంచేసింది. చక్కని పాస్‌లతో డెన్మార్క్ గోల్‌పోస్ట్‌వరకూ చేరుకున్న ఫ్రాన్స్ ఆటగాళ్లు పలుమార్లు స్కోరుచేసేందుకు ట్రైచేసారు. చివరకు 61వ నిమిషంలో వారికి గోల్‌లభించింది. ఎంబాపే చేసిన గోల్‌తో ఫ్రాన్స్ ఆధిక్యంలోకి వచ్చింది కానీ డెన్మార్క్ వెంటనే తేరుకుంది. ఏడునిమిషాల వ్యవధిలోనే డెన్మార్క్ కూడా గోల్‌చేసి స్కోర్లు సమంచేసింది. అయితే మ్యాచ్‌మరికాసేపట్లో ముగుస్తుందనడా 86వ నిమిషంలో మరోగోల్‌చేసిన ఎంబాపే తన జట్టును గెలిపించుకున్నాడు. దీనితో ఈగ్రూప్‌నుంచి ఫ్రాన్స్‌జట్టు నేరుగా నాకౌట్‌చేరింది. డెన్మార్క్‌జట్టు తర్వాత మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై నెగ్గితే నాకౌట్స్‌చేరే ఛాన్స్ ఉంటుంది.

## అలా అయితే భారత్ వెళ్లం

### పాక్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఆసియాకప్ జరుగుతోంది. ఈ టోర్నీలో టీమిండియా పాల్గొనేందుకు తమ దేశానికి రాకపోతే అదే ఏడాది భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్‌లో తాము ఆడబోమని పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఛైర్మన్ రమీజ్‌రాజా తేల్చి చెప్పేసాడు. అంతేకాదు పాకిస్థాన్ ఆడకపోతే ఆటోర్నీ ఇక ఎవరుచూస్తారని వ్యాఖ్యలుచేసాడు. బిలియన్ డాలర్ల ఎకానమీ కలిగిన బోర్డు ఉన్న జట్టును పాక్ నెలలవ్యవధిలోనే రెండుసార్లు ఓడించిందని రమీజ్ రజా అన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023టోర్నీకి ముందే ఆసియాకప్ జరగనుంది. పాకిస్థాన్‌లో ఆసియాకప్ ఆడబోమంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా కొన్నిరోజుల కిందట అన్నారు.

జైషా వ్యాఖ్యలుపాక్‌లో ప్రకంపనలు సృష్టించాయి. ఈనేపథ్యంలో భారత్‌పై కొంతకాలంగా విమర్శలుచేస్తున్న రమీజ్ తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలుచేసాడు. గత కొంతకాలంగా పాక్‌జట్టు క్వాలిటీక్రికెట్ ఆడుతోంది. భారత్‌ను రెండుసార్లు ఓడించామని, మానిర్ణయం చాలా కచ్చితంగా ఉంది. వాళ్లు పాక్‌కు వస్తే మేం ప్రపంచకప్ ఆడేందుకు భారత్‌కువెళతాం. వాళ్లు రాకపోతే మేంకూడా వెళ్లబోమని, పాక్ ఆడకపోతే ఆటోర్నీని ఎవరుచూస్తారని రమీజ్‌రజా అన్నాడు. రజా వ్యాఖ్యలకు భారత్ ఫ్యాన్స్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. మేం ఆటలో దూకుడు విధానంతో ఉన్నాం మాజట్టు మంచి ప్రదర్శ ఇస్తోంది. జట్టు బాగా ఆడితేనే పాకిస్థాన్‌క్రికెట్ ఆర్థికపరిస్థితి ఇమెరుగుపడుతుంది. గతంలో నేను ఇదే విషయం చెప్పానని రమీజ్‌రజా అన్నాడు.

## బర్త్‌డేపార్టీలో ధోనీ పాండ్యాల డాన్స్!





**దుబాయ్:** టీమిండియా మాజికెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఓ బర్త్‌డేపార్టీలో సందడిచేసాడు. దుబాయ్‌లో తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకకు హాజరైన ధోనీ భారత ఆటగాళ్లు హార్థిక్ పాండ్యా, ఇషాన్‌కిషన్‌తోకలిసి డ్యాన్స్‌చేసాడు. ర్యాపర్ బాద్‌షా పాటపాడుతుంటే హార్థిక్ పాండ్యా, కిషన్‌తోకలిసి ధోనీ స్టెప్పులు వేసాడు. ఇద్దరూ మంచి స్టైలిష్ లుక్‌లోకనిపించారు. ఈ విడియోను ధోనీ భార్య సాక్షిసింగ్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది. దీనితో ఈవ ఇడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. న్యూజిలాండ్‌తో టి20 సిరీస్‌కి కెప్టెన్‌గా వ్యవహరించిన హార్థిక్ పాండ్యాకు వన్డేసిరీస్‌కు విశ్రాంతి ఇచ్చారు. అదేవిధంగా టి20 సిరీస్‌లో భాగంగా ఉన్న కిషన్‌కు వన్డేజట్టులోకి చోటుదక్కలేదు. ఈ క్రమంలో6 నేరుగా హార్థిక్ కిషన్‌లు నేరుగా న్యూజిలాండ్‌నుంచి దుబాయ్‌కి చేరుకున్నారు.

## బ్రెజిల్ స్టార్ నెయ్‌మార్ టోర్నీకి దూరం



**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో ఫేవరేట్‌జట్టుగా బ్రెజిల్‌పేరు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వరుసవిజయాలతో మంచి జోరుమీదున్న ఈజట్టుకు ఖతార్‌వేదికగా జరిగే టోర్నీలోకూడా భోణీ కొట్టింది. జట్టు ఐకానిక్‌ప్లేయర్ నెయ్‌మార్ ఈ టోర్నీనుంచి తప్పుకోవాల్సి వచ్చింది. తొలిమ్యాచ్‌లో గాయం కారణంగా ఆతడు ఈ టోర్నీలో ఇప్పుడే ఆడలేడని తెలుస్తోంది. టోర్నీలో తమ తొలిమ్యాచ్‌లో సెర్బియాను ఎదుర్కొంటున్న బ్రెజిల్ 2:0తేడాతో నెగ్గింది. ఈ మ్యాచ్‌లో నెయ్‌మార్ రికార్డుస్థాయిలో తొమ్మిది ఫౌల్స్‌చేసాడు. తర్వాత నెయ్‌మార్‌ను ప్రత్యర్థి ఆటగాడు బలంగా ట్యాకిల్‌చేసాడు. దీనితో మ్యాచ్80వ నిమిషంలో గాయంతో విలవిల్లాడుతున్న ఆతనిస్థానంలో ఆంటోనీ మైదానంలోకి వచ్చాడు. ఆటముగిసేవరకూ డగౌట్‌లో కూర్చుని ఐస్‌ప్యాక్‌తో చికిత్సచేయించుకున్న నెయ్‌మార్ తమ జట్టుగెలిచిన తర్వాత లోపలికి వెళ్లిపోయాడు. టెస్టుల తర్వాత ఫిజియో విభాగం హోటల్‌లోనే మరికొంత చికిత్స అందించింది. ఆమ్యాచ్‌లో రెండుగోల్స్‌చేసి నెయ్‌మార్ నొప్పినిభరిస్తూ జట్టుకోసం ఆడాడు. రెండోగోల్ సమయానికి ఆతనికాలు విపరీతంగా నొప్పిపెట్టింద.ఇ అయినా మైదానంలోనే ఉండి జట్టుకు విజయాన్ని తెచ్చాడని బ్రెజిల్‌కోచ్ టైట్ వెల్లడించాడు. జట్టుకు దూరం అయినా నాకౌట్‌మ్యాచ్‌ల సమయానికి మళ్లీ తన జట్టుతోకలిసే అవకాశం ఉంది. స్విట్జర్లాండ్, కామెరూన్‌దేశాలతో జరిగేమ్యాచ్‌లకు నెయ్‌మార్ అందుబాటులో ఉండడు. ఆ తర్వాత నాకౌట్ దశలో మళ్లీ జట్టుతోకలుస్తాడని టీమ్‌మేనేజ్‌మెంట్ చెపుతోంది.

# ఈ ఆరు స్టార్టప్‌లతో ఇన్వెస్టర్లకు నష్టాలే !

**ముంబై, నవంబరు 27:** స్టార్టప్‌లు ఇన్వెస్టర్లకు నష్టాలే మిగులుస్తున్నాయి. ఒకటో అరో అంటే తట్టుకోవచ్చు. కానీ సగానికిపైగా సంపదను కరిగించేస్తున్నాయి. యేడాదిగా మార్కెట్లోకి వచ్చిన కొత్త ఐపిఒల ఓవర్ హైప్ లిస్టింగ్ పెట్టుబడిదారులను నిలువునా ముంచేశాయి. ఓ



కంపెనీ పెట్టాలి. వినియోగదారులను ఆకట్టుకునేలా ఆఫర్లు ఉంచాలి. ప్రజల్లోకి ఆ కంపెనీ పేరు తీసుకెళ్లి, ఇక్కడ చాలా తక్కువ ధరల్లోనే దొరుకుతాయన్న నమ్మకాన్ని కలుగచేయాలి. అప్పటికే కంపెనీ చాలా కష్టాల్లో ఉంటుంది. కానీ కంపెనీ బ్రాండ్ విలువ మాత్రం భారీగా ఉంటుంది. ఇలాంటి సమయంలో తమ కంపెనీని మార్కెట్లో లిస్టింగ్ చేయాలి. వేల నుంచి లక్షల కోట్ల బ్రాండింగ్ చూపించి ఇన్వెస్టర్లను ఊరించి, కంపెనీ విలువను అమాంతం పెంచేసి మార్కెట్లోకి దించాలి. ఇదే సమయంలో చిన్న తరహా ఇన్వెస్టర్లు దీనికి ఆకర్షితులై తమ సంపాదన, సేవింగ్స్, అవసరమైతే అప్పు తీసుకుని అయినా, అందులో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈ ఆరు కంపెనీలు ఒక్క యేడాదిలోనే రెండు లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్టర్ల సొమ్మును ఆవిరి చేశాయి. నైకా, డెల్హివరీ, పేటిఎం, పాలసీ బజార్, జొమాటో, కార్‌ట్రేడ్ టెక్ కంపెనీల ఇన్వెస్టర్లు ఇప్పుడు తలలు పట్టుకుంటున్నారు. 30 నుంచి 70శాతం వరకు నష్టాల బాటపట్టాయి. ఈ ఆరు సంస్థలు చిన్న కంపెనీలేం కాదు, ముఖ్యంగా పేటిఎం గురించి వినని వారుండరు. ఆ యాప్‌ని వాడేవారు కోట్లలోనే ఉన్నారు. అయినాగానీ సంస్థకి అత్యంత దారుణంగా నష్టాలొచ్చాయి. పేటిఎం మాతృ సంస్థ వన్-97 కమ్యూనికేషన్స్ పబ్లిక్ ఇష్యూ 2021 నవంబరు 8-10 తేదీల్లో జరిగింది. అదే నెల 18న స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదైంది. 2,150 రూపాయల బంపర్ ధరకు మార్కెట్లో లాంచ్ చేశారు. సరిగ్గా యేడాది తిరిగే సరికి పేటిఎం విలువ కేవలం 450 రూపాయలు. షేర్ ధర 75శాతం పడిపోయి అక్షరాలా 66వేల కోట్ల రూపాయలు ఆవిరయ్యాయి. పేటిఎంలో పెట్టుబడి పెట్టిన జపాన్‌కు చెందిన సాఫ్ట్ బ్యాంకు గ్రూప్ ఈ నెల మొదట్లో తన షేర్లలో కొంతభాగాన్ని అమ్మేసింది. దీంతో పేటిఎం విలువ పడుతూ వచ్చింది. ఈనెలలోనే 30శాతం క్షీణించింది. బిలియన్ డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్ కేటగిరీలో పేటిఎం భారత దేశ చరిత్రలోనే అత్యంత దారుణంగా పతనమైన స్టాక్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా రెండో స్థానంలో నిలిచింది. స్పెయిన్‌కు చెందిన బ్యాంకియా యేడాదిలోనే 82 శాతం క్షీణిస్తే, పేటిఎం 75శాతంతో రెండోస్థానంలో ఉంది. ఇదే బాటలో నైకా కూడా నిలిచింది. ఇ-కామర్స్ సంస్థగా ఉన్న నైకా, కేవలం మహిళల సౌందర్య ఉత్పత్తుల మీద ఆధారపడి మార్కెట్లోకి అడుగు పెట్టింది. యేడాదిలోనే 50శాతం పడిపోయి 50వేల కోట్ల రూపాయలు నష్టపోయింది. ఇక కొరియర్ డెలివరీ సంస్థ డెల్హివరి పరిస్థితి కూడా అంతే అయింది. ఆరు నెలల్లోనే 30శాతం పడిపోయి 12వేల కోట్ల నష్టాల్లోకి వెళ్లింది. పాలసీ బజార్ 70 శాతం క్షీణించింది. ఇక జొమాటో పరిస్థితి కూడా అలాగే ఉంది. 40-50శాతం పడడంతో ఇన్వెస్టర్లు 40వేల కోట్లు నష్టపోయి లబోదిబోమంటున్నారు. అటు కార్‌ట్రేడ్ టెక్ కూడా 66శాతం పడి 4500 కోట్లు ఆవిరయ్యాయి. ఆరు కంపెనీలు 2,12,568 కోట్ల నష్టాన్ని ఇన్వెస్టర్లకు మిగిల్చాయి. అటు షేర్ మార్కెట్ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరుతున్నా, ఈ సంస్థలు మాత్రం నష్టాల్లోనే కొనసాగుతున్నాయి.

## మహీంద్రా నుంచి కొత్త స్మాల్‌కాప్ ఫండ్




**ముంబై, నవంబరు 27:** మహీంద్రా మ్యానులైఫ్ మ్యూచువల్ ఫండ్ మహీంద్రా మాన్యులైఫ్ స్మాల్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించింది. ఈ ఫండ్ ప్రధానంగా స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్. స్మాల్‌క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సాధనాల్లో కనీసం 65శాతం పెట్టుబడి పెడుతుంది. ఈ ఫండ్‌ను మేనేజర్లుగా అభినవ్ ఖండేల్వాల్, మనీష్ లోధా ఉన్నారు. స్మాల్ క్యాప్ కంపెనీల ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీలలో ప్రధానంగా దీర్ఘకాల పెట్టుబడిని పెట్టాలనుకునే వారికి ఈ ఫండ్ అనుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు స్మాల్‌క్యాప్ ఫండ్‌లు అనువైన ఎంపికగా ఉంటాయని చెప్పారు. తమ డైవర్సిఫైడ్ ఫండ్ శ్రేణిలో ఈ కంపెనీలను చూడడంలో మా గత ట్రాక్ రికార్డ్‌ను బట్టి, ఈ ఉత్పత్తిని మార్కెట్లోకి తీసుకురావ డానికి ఇదే సరైన సమయం అని మేము భావిస్తున్నామని మహీంద్రా మాన్యులైఫ్ మ్యూచువల్ ఫండ్ ఎండి అండ్ సిఇఒ అన్నారు. భారత దేశం పరిమాణం పరంగా 7వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని, 3వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థకు ఎగబాకుతున్నందున భారతీయ ఆర్థిక వ్యవస్థలో పాల్గొనడానికి ఇదే సరైన అవకాశమని తెలిపారు. ఈ ఆర్థిక వ్యవస్థ అనేక చిన్న క్యాప్ కంపెనీలు భవిష్యత్తులో మిడ్ క్యాప్ కంపెనీలుగా ఎదగడానికి అవకాశాలను అందిస్తుందన్నారు. సెగ్మెంట్‌గా స్మాల్‌క్యాప్స్ కూడా సెక్టార్ కేటాయింపులో విస్తృత ఎంపికను అనుమతిస్తుందని చెప్పారు. ఈ ఎన్ఎఫ్ఒ ఈ నెల 21న ప్రారంభమైంది. డిసెంబర్ 5న ముగుస్తుంది. డిసెంబర్ 14 నుంచి సాధారణ పెట్టుబడి పెట్టొచ్చు. ఎన్ఎఫ్ఒ కాలంలో ఫండ్ ఎన్ఎవి యూనిట్‌కు రూ.10 ఉంటుంది. ఈ ఫండ్‌లో కనీస మొత్తం వెయ్యి రూపాయలు పెట్టుబడి పెట్టొచ్చు.

## వాణిజ్యం

## కనుమరుగవుతున్న రూపాయి, అర్థ రూపాయి నాణేలు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** మీ దగ్గర పాత రూపాయి, అర్థ రూపాయి నాణేలు ఉంటే, అవి కాపర్ నికెల్ కాయిన్లు అయితే, ఇక మీదట వ్యవస్థలో కనిపించవు. కొన్ని రకాల కాయిన్లను తిరిగి ఇష్యూ చేయడం లేదంటూ ఐసిఐసిఐ బ్యాంకు ఢిల్లీ శాఖ ఒకటి నోటీసు బోర్డులో పెట్టింది. అంటే ఈ కాయిన్లను కస్టమర్లు డిపాజిట్ చేయొచ్చు. కానీ వాటిని బ్యాంకు తిరిగి మరొకరికి ఇవ్వదు. బ్యాంకు శాఖల నుంచి ఈ కాయిన్లను ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటోంది. అలా అని ఈ కాయిన్లు చెల్లవేమోనన్న భయం అక్కర్లేదు. వీటికున్న చట్టబద్ధతను ఆర్‌బిఐ రద్దు చేయలేదు. 1990, 2000 సంవత్సరాల కాలంలో వ్యవస్థలోకి విడుదల చేసిన కాయిన్లను ఇప్పుడు క్రమంగా ఆర్‌బిఐ వెనక్కి తీసుకుంటోంది. కాప్ నికెల్‌తో చేసిన రూపాయి, 50 పైసలు, 25 పైసలు, స్టెయిన్ లెస్ స్టీల్‌తో చేసిన 10 పైసలకాయిన్లు బ్యాంకులకు చేరగానే, వాటిని ఆర్‌బిఐకి డిపాజిట్ చేస్తున్నాయి. అలాగే అల్యూమినియం కంచుతో తయారు చేసిన 10 పైసలు, అల్యూమినియం 20 పైసలు, అల్యూమినియం 10 పైసలు, అల్యూమినియం 5 పైసల కాయిన్లను కూడా వెనక్కి తీసుకుంటున్నారు. 25 పైసలు, అంతకు లోపు విలువతో కూడిన అన్ని రకాల కాయిన్లను వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం లోగడే నిర్ణయించింది.



ఒక్కసారి ఈ కాయిన్లు మొత్తం వెనక్కి వచ్చిన తర్వాత వాటి చట్టబద్ధతను రద్దు చేయనుంది.

## సౌత్ కొరియాలో సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు..

**సియోల్, నవంబరు 27:** ఆటో మొబైల్ రంగంలో అద్భుతం ఆవిష్కృతం అయ్యింది. డ్రైవర్ లేని బస్సును దక్షిణ కొరియా ఆవిష్కరించింది. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమేనని రుజువు చేస్తోంది దక్షిణ కొరియాకి చెందిన ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు. నిర్ధారిత రూట్‌లో ఈ బస్సుని రెండు రోజుల క్రితమే ఆవిష్కరించారు. బొమ్మ బస్సులా కనిపించే ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు సాధారణ బస్సుల కన్నా ప్రత్యేకంగా ఉంటుంది. డ్రైవర్‌తో పనిలేకుండా తన గమ్యస్థానానికి సేఫ్‌గా చేరుకుంటుంది. ఈ బస్సు కొనలు రౌండ్‌గా ఉండి, పెద్ద పెద్ద విండోస్‌తో ప్రత్యేకంగా ఉంటుంది. ఆటోమొబైల్ దిగ్గజ సంస్థ హుండై



కంపెనీ తయారు చేసిన ఈ సెల్ఫ్ డ్రైవింగ్ బస్సు భవిష్యత్తు రవాణా అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. టెక్నాలజీని అత్యంత తక్కువ ధరకు అట్టడుగు వర్గాలకు చేరువ చేయడమే ఈ బస్సు లక్ష్యమని అంటోంది తయారీ కంపెనీ. ప్రస్తుతానికి 3.4 కిలోమీటర్ల దూరం ఈ డ్రైవర్‌లేని బస్సులో ప్రయాణించొచ్చు. దక్షిణ కొరియాలోని సియోల్ డౌన్ టౌన్‌కి 3.4 కిలోమీటర్ల దూరం ప్రయాణించేందుకు 20 నిమిషాల సమయం పడుతుంది. భవిష్యత్తులో ట్రక్‌లు, ఇతర వాహనాలను కూడా డ్రైవర్ రహితంగా తయారు చేయాలని భావిస్తోంది ఈ కంపెనీ.

## పోస్టాఫీసుల్లో గ్రామీణ జీవిత బీమా

**ముంబై, నవంబరు 27:** రిస్క్ లేకుండా పొదుపు చేసేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అలాంటి వారి కోసం ఇప్పుడు తపాలా శాఖ గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది. కరోనా తర్వాత ఇన్సూరెన్స్ చాలా మంది ప్రారంభిస్తున్నారు. అయితే తక్కువ ఖర్చులో గ్రామీణులకు అందుబాటులో ఉన్న పోస్టల్ స్కీమ్ సమాచారాన్ని చూద్దాం. ఇందులో రోజుకు కేవలం రూ.95 చెల్లింపుతో ఏకంగా రూ.14 లక్షలను పొందవచ్చు. ఇదొక మనీ బ్యాక్ ప్లాన్ కావడం విశేషం. అందుకే గ్రామీణ ప్రజల్లో ఇది మంచి ఆదరణ పొందుతోంది. ఈ స్కీమ్ ద్వారా మహిళలు ఆర్థిక సహాయం పొందవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మాత్రమే ఈ పథకంలో పెట్టుబడి పెట్టేందుకు అర్హులు. ఎలాంటి ఇన్సూరెన్స్ స్కీమ్స్ కింద కవరేజ్ పొందని వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. పైగా ప్రజల సొమ్ముకు ప్రభుత్వ హామీ ఉన్నందున్న ఈ పథకంలో పెట్టుబడులు పెట్టడం పూర్తిగా




సురక్షితమైనది. స్కీమ్‌లోని అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే పాలసీదారులు మెచ్యూరిటీకి ముందుగా మరణిస్తే నామినీకి హామీ మొత్తం చెల్లించబడుతుంది. ఈ స్కీమ్ కింద పెట్టుబడి పెట్టడానికి 19 నుంచి 40యేళ్ల మధ్య వయస్కులు అర్హులు. ఎవరైనా పాలసీదారు 15యేళ్ల టర్మ్‌తో పాలసీ తీసుకున్నట్లయితే, వారు 6, 9, 12యేళ్ల పాలసీ టర్మ్‌లో 20శాతం చొప్పున డబ్బు తిరిగి పొందుతారు. మిగిలిన 40శాతం డబ్బులు మెచ్యూరిటీ సమయంలో పాలసీదారులు అందుకుంటారు. అదే 20యేళ్ల కాల పరిమితితో పాలసీ తీసుకుంటే, 8, 12, 16యేళ్లలో పాలసీ డబ్బులు 20శాతం, మిగతా 40శాతం డబ్బులు మెచ్యూరిటీ సమయంలో అందుకుంటారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.